నల్లగొండ వార్త
నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి
బుధవారం 11, ఫిబ్రవరి 2026 16 పేజీలు



- నల్లగొండ జిల్లాలో 475 పోలింగ్ కేంద్రాలు
- సూర్యాపేట జిల్లాలో 372 పోలింగ్ కేంద్రాలు
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో పోటీలో 1,617 మంది అభ్యర్థులు
- సూర్యాపేట జిల్లాలో 2500 మందితో పోలీసు బందోబస్తు
- నల్లగొండ జిల్లాలో 1,097 మందితో పోలీస్ బందోబస్తు
- డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను సందర్శించిన కలెక్టర్లు, ఎస్పీలు
- పోలింగ్ కేంద్రాల వద్ద ఆంక్షలు
- పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో 163 సెక్షన్ అమలు
- పకడ్బందీగా పోలింగ్ నిర్వహణకు చర్యలు

# పుర పోరుకు.. సర్వం సిద్ధం

## సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల్లో వెబ్ కాస్టింగ్



ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట) : ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 17 మున్సిపాలిటీలు, నల్లగొండ కార్పొరేషన్ ఎన్నికల పోలింగ్ కు అధికార యంత్రాంగం సర్వం సిద్ధం చేసింది. మంగళ వారం ఆయా డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో పోలిం గ్ మెటీరియల్ స్వీకరించి సిబ్బంది పోలింగ్ కేంద్రాలకు తరలి వెళ్లారు. సాయంత్రానికి పోలింగ్ కేంద్రాలకు ఎస్కార్ట్ వాహనాల సహాయంతో చేరుకున్నారు. గట్టి పోలీసు బందోబస్తు నడుమ పోలింగ్ సామాగ్రిని కేంద్రాలకు అధికారులు తరలించారు.



డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, ఎన్నికల అధికారులు తగిన జాగ్రత్తలు తీసుకున్నారు. ప్రతి మున్సిపాలిటీ పరిధిలో ఒక డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని ఏర్పాటు చేసి ఎన్నికల సిబ్బందికి పలు సూచనలు సలహాలు ఇచ్చి పోలింగ్ మెటీరియల్ అందజేశారు. నల్లగొండ జిల్లాలో 162 వార్డులు ఉండగా 475 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సూర్యాపేట జిల్లాలో 141 వార్డులు ఉండగా 372 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను కూడా గుర్తించి వెబ్ కాస్టింగ్ అమలు



2 లో..

# తారాస్థాయిలో.. ప్రలోభాలు

- ఒకరికి మించి మరొకరు డబ్బుల పంపిణీ
- పోలింగ్ కేంద్రాల చేరిన ఎన్నికల సిబ్బంది
- కాంగ్రెస్ ఆధిక్యంలో కొనసాగేనా ?
- గులాబీ పార్టీ మార్పు చూపేనా ?
- బిజెపి ప్రభావం చూపేనా?
- ఎన్నికల నిర్వహణకు ఏర్పాట్లు పూర్తి
- అభ్యర్థుల గెలుపుకు కీలకంగా మారిన వలస ఓటర్లు
- ఈనెల 13న తేలనున్న అభ్యర్థుల భవితవ్యం
- తారస్థాయిలో ప్రలోభాలు..
- డబ్బుల వరవలస ఓటర్లే విజేతను నిర్ణయించనున్నారా?




యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త: మున్సిపల్ ఎన్నికల పోలింగ్‌కు గంటల వ్యవధి మాత్రమే మిగిలి ఉండగా యాదాద్రి భువనగిరి జిల్లాలో రాజకీయ వాతావరణం వేడెక్కింది. అభ్యర్థుల గెలుపు కోసం ప్రధాన పార్టీలు తారస్థాయిలో ప్రయత్నాలు చేస్తున్నాయి. ఒకరిని మించి మరొకరు

2 లో..



2వ పేజీలో..

## మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు

- ఎన్నికల నిబంధనలు ఉల్లంఘిస్తే కఠిన చర్యలు తప్పవు
- శాంతియుత ఎన్నికల నిర్వహణకు ప్రజలందరూ సహకరించాలి
- జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ ప్రతినిధి, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10 నల్లగొండ జిల్లాలో జరుగనున్న మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

# పడమటి సోమారం జాతరకు వేళాయే..

నేటి నుండి 13 వరకు శ్రీ లింగ బసవేశ్వర స్వామి జాతర

బీబీనగర్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:





2వ పేజీలో..

# పుర పోలింగ్‌కు సర్వం సిద్ధం

మొదటి పేజీ తరువాయి..

చేస్తున్నారు. సమస్యాత్మక కేంద్రాల వద్ద అదనపు పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా నల్లగొండ కార్పొరేషన్, 17 మున్సిపాలిటీల పరిధిలో 48 డివిజన్లు ఉన్నాయి. ఏకగ్రీవమైన వార్డులు పోను మిగిలిన వార్డులలో 1617 మంది అభ్యర్థులు పోటీలో నిలిచారు. మున్సిపాలిటీ ఎన్నికలను ప్రశాంత వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని చర్యలు తీసుకున్నట్లు నల్లగొండ జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ తెలిపారు. మంగళవారం నల్లగొండ జిల్లా కేంద్రంలో స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాంలో ఏర్పాటుచేసిన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పర్యవేక్షించారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ ప్రక్రియ నిర్వహించాలని, పోలింగ్ మెటీరియల్ జాగ్రత్తగా చూసుకోవాలని ఎన్నికల సిబ్బందికి సూచించారు. బ్యాలెట్ పేపర్, సీరియల్ నెంబర్, బ్యాలెట్ పేపర్ ఎకౌంటు, పి ఓ డైరీ జాగ్రత్తగా రాయాలని ఆదేశించారు. పోలింగ్ రోజు ఉదయం 6:45 గంటలకు ఏజెంట్ల ఎదురుగా బ్యాలెట్ బాక్స్ లను తెరవాలన్నారు. హాలియా మున్సిపాలిటీలో పదో వార్డు ఎన్నిక ఏకగ్రీవం అయింది. నల్లగొండ జిల్లాలో మున్సిపల్ ఎన్నికల్లో 3,09,097 మంది ఓటర్లు ఓటు హక్కును వినియోగించుకున్నారని, పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు ఇబ్బందులు కలగకుండా సౌకర్యాలు కల్పించామని ఓటర్లకు స్లిప్స్ పంపిణీ చేశారు. నల్లగొండ జిల్లాలో మున్సిపల్ ఎన్నికలకు 2,855 మంది సిబ్బంది సేవలను వినియోగించుకుంటున్నారు. వీరందరికీ శిక్షణ ఇచ్చారు. పోలింగ్ శాతం పెంచేందుకు ఓటర్లకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఓటర్లు 18 రకాల గుర్తింపు కార్డులలో ఏదో ఒకటి చూపించి ఓటు వేసేలా అవగాహన కల్పించారు. ఎన్నికలకు సంబంధించి ఫిర్యాదులు జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ కు తెలియజేసే విధంగా టోల్ ఫ్రీ నెంబర్ అందుబాటులో ఉంచారు. నల్లగొండ జిల్లాలో 60 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను గుర్తించారు. సమస్యలు ఉంటే 100 నెంబర్ కు డయల్ చేయాలని కలెక్టర్ చంద్రశేఖర్ తెలిపారు. జిల్లాలో ప్రశాంతంగా ఎన్నికలు నిర్వహించేందుకు పకడ్బందీ భద్రతా చర్యలు తీసుకున్నట్లు నల్లగొండ ఎస్పీ శరత్చంద్ర పవర్




తెలిపారు. నల్లగొండ కార్పొరేషన్ తో పాటు ఆరు మున్సిపాలిటీలలో ఎన్నికల నిర్వహణ గాను ఒక అడిషనల్ ఎస్పీ, ఆరుగురు డిఎస్పీలు, 29 మంది సీఐలు, 84 మంది ఎస్ఐలు, పోలీస్ సిబ్బందితో కలిపి మొత్తం1097 మంది తో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఆయా పోలింగ్ స్టేషన్లో పరిధిలో అదనపు బలగాలు, ఏడు స్ట్రైకింగ్ ఫోర్స్, 14 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 47 రూటు మొబైల్ పార్టీలు, 8 ఎస్ ఎస్ టి టీములు, ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. గత ఎన్నికల్లో గొడవలకు పాల్పడిన కేసుల్లో ఉన్న రౌడీ షీటర్ లను, వ్యక్తులను జిల్లావ్యాప్తంగా 333 మందిని గుర్తించి బైండవర్ చేయడంతో పాటు వారి కదలికలపై నిరంతరం నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. పోలింగ్ కేంద్రాల్లోకి ఎలక్ట్రానిక్ వస్తువులు అనుమతించరు. పోలింగ్ కేంద్రాల పరిసల ప్రాంతాల్లో 163 సెక్షన్ అమల్లో ఉంటుంది. నలుగురు కంటే ఎక్కువగా ఉండరాదు. పోలింగ్ కేంద్రాల సమీపంలో ఓటర్లను ప్రలోభ పెట్టే చర్యలపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేశారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర పవర్ నల్లగొండ పట్టణంలో బస్టాండ్, రైల్వే స్టేషన్, లాడ్జిలు, హోటల్స్, రద్దీ ప్రాంతాలు, ప్రధాన వీధులను సందర్శించి భద్రత ఏర్పాట్లను సమీక్షి ంచారు. చెక్పోస్టులు, నాకాబంది, వాహన తనిఖీలు బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి విధుల్లో ఉన్న సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. తనిఖీలలో అక్రమంగా తరలిస్తున్న 4.9 కేజీల వెండి, 24 బీర్ బాటిల్స్ మద్యం, 64 చీరలు ఇతర నిషేధిత వస్తువులను స్వాధీనం చేసుకుని సంబంధించిన వారిపై కేసులు నమోదు చేసినట్లు ఎస్పీ తెలిపారు. సూర్యాపేట జిల్లాలోని ఐదు మున్సిపాలిటీల పరిధిలో పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు 1250 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు ఎస్పీ నర్సింహా తెలిపారు. పోలింగ్ కేంద్రాల వద్ద ఒంపులుగా ఉండవద్దని 100 మీటర్ల పరిధిలో ఓటు వేయమని అభ్యర్థించవద్దని 200 మీటర్ల పరిధి లో టెంట్లు వేయవద్దని ఎస్పీ సూచించారు. సోషల్ మీడియాపై జిల్లా పోలీస్ శాఖ నిశిత పరిశీలన చేస్తుందన్నారు. విజయోత్సవ ర్యాలీలకు బాణాసంచాకు డీజేలకు అనుమతి లేదన్నారు. పోలింగ్ కేంద్రాలు, పోలింగ్ లోకేషన్ వద్ద 100 మీటర్ల పరిధి 200 మీటర్ల పరిధిలో స్ట్రైకింగ్ ఫోర్స్, స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్ ఫ్లైయింగ్ స్క్వాడ్ టీమ్స్ ఎన్నికల నియమావళి అమలు బృందాలు రూట్ మొబైల్ సిబ్బంది విధులు నిర్వహిస్తారు. రహస్య పద్ధతిలో ఓటు వేయాలని ఓటర్లకు సూచించారు. దొంగ ఓట్లకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకునేందుకు వెనకాడేది లేదని ఎస్పీ హెచ్చరించారు. సూర్యాపేట జిల్లాలో ఐదు మున్సిపాలిటీల పరిధిలో నేడు పోలింగ్ నిర్వహణకు కట్టుదిట్టమైన ఏర్పాట్లు చేశామని జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ తెలిపారు. ఉదయం ఏడు గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ జరుగుతుందని పేర్కొన్నారు. జిల్లాలోని 141 వార్డులలో పోలింగ్ నిర్వహణకు 446 పోలింగ్ అధికారులు, 446 ఏపీఓ, 1340 ఓపిఓ లను నియమించారు. 51 మంది జోనల్ అధికారులు 46 మంది రూట్ అధికారులను నియమించారు. పది ఎస్ ఎస్ టి, 15 ఎఫ్ ఎస్ టి, ఏడు వివిటి, ఏటి ఏడు బృందాలను నియమించారు. 55 మంది మైక్రో అబ్జర్వర్లను నియమించారు. 46 బస్సుల ద్వారా పోలింగ్ సామాగ్రిని పోలింగ్ కేంద్రాలకు తరలించారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్, ఎస్పీ సందర్శించారు. సూర్యాపేట జిల్లాలో 1,08,739 మంది పురుష ఓటర్లు, 1,17,812 మంది మహిళా ఓటర్లు 35 మంది ట్రాన్స్ జెండర్లు ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 64,926 మంది పురుష ఓటర్లు 67,767 మంది మహిళా ఓటర్లు 18 మంది ట్రాన్స్ జెండర్లు తమ ఓటు హక్కు వినియోగించుకోనున్నారు. నేడు పురపాలక పోలింగ్ పకడ్బందీ నిర్వహణకు అధికార యంత్రాంగం ఏర్పాట్లు అన్ని సిద్ధం చేసింది.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు

మొదటి పేజీ తరువాయి..

తెలిపారు.జిల్లా పరిధిలోని నల్లగొండ కార్పొరేషన్ తో పాటు ఆరు మున్సిపాలిటీలలో జరిగే ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా ఎస్పీ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఒక అడిషనల్ ఎస్పీ, ఆరుగురు డీఎస్పీలు, 29 మంది సీఐలు, 84 మంది ఎస్ఐలు, ఇతర పోలీస్ సిబ్బందితో కలిపి మొత్తం 1097 మంది 5 ప్లాటున్ల టిజిఎస్పీ పోలీస్ సిబ్బందిని నియమించి పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు వెల్లడించారు.ముఖ్యంగా ఈ నెల 11వ తేదీన ఒక కార్పొరేషన్ తో పాటు 06 మున్సిపాలిటీలలో 164 వార్డులో 473 పోలింగ్ స్టేషన్లలో జరగనున్న ఎన్నికల్లో 66 సమస్యాత్మక పోలింగ్ స్టేషనులను గుర్తించి, ఆయా పోలింగ్ స్టేషన్ పరిధిలో అదనపు బలగాలు, 07 స్ట్రైకింగ్ ఫోర్స్,14 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 47 రూట్ మొబైల్ పార్టీలు, 08 ఎస్ఎస్టి టీంలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా చిన్నపాటి సమస్య తలెత్తినా అక్కడికక్కడే పరిష్కరించే విధంగా ముందస్తు చర్యలు తీసుకున్నామని అన్నారు.ఎన్నికల సమయంలో చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడే అవకాశం ఉన్న పాత నేరస్తులు, రౌడీ షీటర్ల కదలికలను కట్టడి చేసేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందించామని జిల్లా ఎస్పీ తెలిపారు. గత ఎన్నికల్లో గొడవలు, కేసుల్లో ఉన్న నేర చరిత్ర కలిగిన వ్యక్తులు మరియు రౌడీ షీటర్లను గుర్తించి జిల్లా వ్యాప్తంగా 333 మందిని బైండోవర్ చేయడంతో పాటు, వారి కదలికలపై నిరంతర నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. బైండోవర్ నిబంధనలు ఉల్లంఘించి ఎవరైనా గొడవలకు గానీ, ఇతర అసాంఘిక కార్యకలాపాలకు గానీ పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు.ఎన్నికల నిబంధనలు అమలులో ఉన్నందున, ఓటర్లు పోలింగ్ కేంద్రాల్లోకి మొబైల్ ఫోన్లు, ఇతర ఎలక్ట్రానిక్ వస్తువులు, మంటను ప్రేరేపించే వస్తువులు తీసుకురావడానికి అనుమతి లేదని తెలిపారు. పోలింగ్ కేంద్రాల పరిసర ప్రాంతాల్లో 163 (బి.ఎన్.ఎస్.ఎస్) సెక్షన్ అమలులో ఉంటుందని, కావున నలుగురు కంటే ఎక్కువ మంది గుంపులుగా ఉండరాదని స్పష్టం చేశారు. పోలింగ్ కేంద్రాల నుండి 100 మీటర్ల పరిధిలో ఎవరూ ఉండకూడదని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.పోలింగ్ కేంద్రాలలో గానీ, పరిసర ప్రాంతాలలో గానీ ఓటర్లను ప్రలోభ పెట్టే చర్యలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా ఓటర్లను ప్రలోభ పెట్టే ఉద్దేశంతో నగదు, మద్యం లేదా ఇతర వస్తువులు పంపిణీ చేస్తున్నట్లు తెలిసిన వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.ఎన్నికల నియమావళి ప్రకారం పోలీసులు చేపట్టే చట్టబద్ధమైన చర్యలను అతిక్రమిస్తే అట్టి వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షించబోమని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ పోలీసు యంత్రాంగానికి సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

# పడమటి సోమారం జాతరకు వేళాయే..

యాదాద్రి భువనగిరి జిల్లా బీబీనగర్ మండల పరిధిలోని పడమటి సోమారంలోని భక్తుల ఇలవేల్పుగా విరాజిల్లుతున్న శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు నేటి నుండి జాతర ప్రారంభం కానున్నది. ఈ బ్రహ్మోత్సవాలు 13వ తేదీ వరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో జరిగే ప్రభుత్వం వరకు ఏర్పాట్లు పూర్తి చేశారు. పడమటి సోమారం గ్రామంలో జరిగే జాతరకు తెలంగాణ రాష్ట్రం నుండి కాకుండా ఇతర రాష్ట్రాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై స్వామివారిని దర్శించుకుంటారు.ఆలయ ప్రశస్థి...హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారి పై గల బీబీనగర్ నుండి ఐదు కిలోమీటర్ల దూరంలో గల పడమటి సోమారం గ్రామంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయం అతి పురాతనమైనది. ఈ ఆల నిర్మాణమునకు భూదాన్ పోచంపల్లి మండలం జూలూరు గ్రామానికి చెందిన దీర్ఘకాల చర్మ వ్యాధిగ్రస్తుడైన బొమ్మిడి రామచంద్రారెడ్డి భగవంతుని కృపతో వ్యాధి నుండి విముక్తి పొంది ఆలయ నిర్మాణం కోసం పూనుకొని ఆలయ నిర్మాణం గావించి ఆలయ అభివృద్ధి కోసం కృషి చేశారు. నుండి ముఖ్యంగా గిరిజన భక్తుల మన్నలను పొందుతూ, భక్తులు కోరిన కోరికలను తీరుస్తూ అన్ని మతాల భక్తులకు ఆరాధ్య దైవంగా శ్రీ లింగ బసవేశ్వర స్వామి నిలిచారు.జాతర ఏర్పాట్లు పూర్తి...నేటి నుండి మూడు రోజులపాటు జరిగే జాతరకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ సందిగారి బస్వయ్య తెలిపారు. 11వ తేదీ రాత్రి శ్రీ లింగ బసవేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం, 12వ తేదీ రాత్రి అశేష భక్తుల నడుమ ఉత్సవాల్లో కీలక ఘట్టమైన స్వామివారి అగ్ని గుండాలు అంగరంగ వైభవంగా నిర్వహించనున్నారు. 13వ తేదీ తెల్లవారుజామున స్వామివారిని ప్రత్యేక విమాన రథంలో ఊరేగించనున్నారు. జాతర సందర్భంగా ప్రత్యేక సాంస్కృతిక కార్యక్రమాలతో పాటు క్రీడా పోటీలను కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు.

# తారస్థాయిలో ప్రలోభాలు

మొదటి పేజీ తరువాయి..

డబ్బుల పంపిణీకి దిగారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.పోలింగ్‌కు ముందు రాత్రి వరకు గల్లీ గల్లీ రాజకీయ చర్చలతో మార్మోగుతోంది. ప్రలోభాల పంపిణీపై నిఘా ఉంచేందుకు ఎన్నికల అధికారులు ప్రత్యేక బృందాలను రంగంలోకి దింపారు. ఇప్పటికే పోలింగ్ కేంద్రాలకు ఎన్నికల సిబ్బంది చేరుకున్నారు. పోలింగ్ సామగ్రి పంపిణీ పూర్తి కాగా, భద్రతా బలగాలు కూడా అప్రమత్తంగా ఉన్నాయి.ఈ ఎన్నికల్లో కాంగ్రెస్ ఆధిక్యం కొనసాగుతుందా?లేదా గత ఎన్నికల అనుభవంతో గులాబీ పార్టీ (బీఆర్ఎస్) అనూహ్య మార్పు చూపుతుందా?లేదా పట్టణ ప్రాంతాల్లో బీజేపీ ప్రభావం చూపుతుందా? అన్నది రాజకీయ వర్గాల్లో ప్రధాన చర్చగా మారింది.ముఖ్యంగా ఈసారి వలస వెళ్లి తిరిగి వచ్చిన ఓటర్లు కీలకంగా మారారు. ఉద్యోగాలు, ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వెళ్లిన వారు ఎన్నికల కోసం స్వగ్రామాలు, పట్టణాలకు చేరుకోవడంతో ఫలితాలపై ప్రభావం చూపే అవకాశముందని విశ్లేషకులు భావిస్తున్నారు. కొద్ది ఓట్ల తేడాతో ఫలితం తేలే వార్డుల్లో ఈ వర్గమే కింగ్‌మేకర్‌గా మారనుంది.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలింగ్ నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు. పోలింగ్ అనంతరం కౌంటింగ్ ప్రక్రియకు కూడా ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు.మొత్తానికి జిల్లా రాజకీయ భవిష్యత్తును నిర్దేశించే ఈ ఎన్నికల్లో అభ్యర్థుల భవితవ్యం ఈనెల 13న తేలనుంది. అప్పటివరకు ఉత్కంఠ తప్పదని రాజకీయ వర్గాలు అంటున్నాయి.

### కాంగ్రెస్ ఆధిక్యం కొనసాగుతుందా?...

ఇప్పటికే కొన్ని మున్సిపాలిటీల్లో ఆధిక్యంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ అదే ఊపు కొనసాగిస్తుందా అన్నది ప్రధాన చర్చగా మారింది. అధికార పార్టీగా ఉన్న కాంగ్రెస్ సంక్షేమ పథకాలు, స్థానిక అభివృద్ధిని ప్రచారంలో ప్రధాన అస్త్రాలుగా వినియోగించింది.

### గులాబీ పార్టీ మార్పు చూపేనా?..

బీఆర్ఎస్ (గులాబీ పార్టీ) ఈ ఎన్నికలను ప్రతిష్టాత్మకంగా తీసుకుని చివరి నిమిషం వరకు వ్యూహాత్మకంగా కదులుతోంది. అసంతృప్తులు, స్థానిక సమీకరణలే తమకు అనుకూలంగా మారతాయన్న ఆశతో గులాబీ నేతలు ఉన్నారు.బీజేపీ ప్రభావం ఎం?...మరోవైపు బీజేపీ కొన్ని పట్టణాల్లో గట్టిగా పోటీ ఇస్తుండటంతో త్రిభుజ పోరు నెలకొంది. యువ ఓటర్లు, పట్టణ మధ్యతరగతి ఓటర్లే బీజేపీకి కీలకంగా మారతారని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

### వలస ఓటర్లే కింగ్‌మేకర్లా?...

ఈ ఎన్నికల్లో అభ్యర్థుల గెలుపు, ఓటమిని నిర్ణయించేది వలస ఓటర్లేనన్న అభిప్రాయం బలంగా వినిపిస్తోంది. హైదరాబాద్, ఇతర పట్టణాలకు వలస వెళ్లిన ఓటర్లు స్వగ్రామాలకు చేరుకోవడంతో చివరి క్షణంలో సమీకరణలు మారే అవకాశముందని విశ్లేషకులు అంటున్నారు.

### ఈనెల 13న తేలనున్న భవితవ్యం...

ఉత్కంఠభరిత వాతావరణంలో సాగుతున్న ఈ ఎన్నికల ఫలితాలు ఈనెల 13న వెలువడనున్నాయి. ఏ పార్టీ ఆధిపత్యం సాధిస్తుందో, ఎవరి వ్యూహం ఫలిస్తుందో అన్నది అప్పటివరకు వేచి చూడాల్సిందే.

# రాంరెడ్డిపల్లి శివారులో ఘోర రోడ్డు ప్రమాదం





**మర్రిగూడ 10 ప్రభాతవా**

మర్రిగూడ మండలం రాంరెడ్డిపల్లి గ్రామ శివారులోని మర్రిగూడ-మాల్ ప్రధాన రహదారిపై సోమవారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. చండూరు నుంచి హైదరాబాద్ (రాణిగంజ్) వైపు వెళ్తున్న బొలెరో వాహనం అతివేగంతో ఎదురుగా వస్తున్న రెండు ద్విచక్ర వాహనాలను బలంగా ఢీకొట్టింది. ఈ ఘటనలో నలుగురికి గాయాలు కాగా, ఇద్దరికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికుల కథనం ప్రకారం.. అక్క తమ్ముడు సూరు రేణుక, మోర శివ,తమ ద్విచక్ర వాహనంపై మాల్ నుంచి కనగల్ మండలం బుడమర్లపల్లి గ్రామానికి వెళ్తుండగా, రాంరెడ్డిపల్లి గ్రామ శివారుకు రాగానే ఎదురుగా వచ్చిన బొలెరో వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో రేణుక, శివలకు తీవ్ర గాయాలయ్యాయి. అదే సమయంలో మరో ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తున్న సరంపేట గ్రామానికి చెందిన ఈద స్వామి, స్వప్నలకు స్వల్ప గాయాలయ్యాయి. ప్రమాదాన్ని గమనించిన స్థానికులు వెంటనే స్పందించి 108 అంబులెన్స్ ద్వారా తీవ్రంగా గాయపడిన రేణుక, శివలను నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. స్వల్ప గాయాలైన స్వామి, స్వప్నలు మర్రిగూడ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ప్రమాద సమయంలో ద్విచక్ర వాహనాలపై ఉన్న ఇద్దరు చిన్నారులు తృటిలో ప్రాణాపాయం నుంచి తప్పించుకున్నారు. ప్రమాదానికి గురైన రెండు ద్విచక్ర వాహనాలు పూర్తిగా నుజ్జు నుజ్జయ్యాయి. సమాచారం అందుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని కేసు నమోదు చేసి, బొలెరో డ్రైవర్ నిర్లక్ష్యంపై విచారణ చేపట్టారు.

## ఆలయానికి సీసీ కెమెరాలు విరాళం



**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 10**

కోరిన కోరికలు తీరుస్తూ కొండపై కొలువున్న పరమశివునికి భక్తులు తమ మొక్కులు తీరిన సందర్భంగా విరాళాలు అందజేస్తూ ఆలయ అభివృద్ధికి తోడ్పడుతున్నారు. మండలంలోని చిన్న నారాయణపురం గ్రామ సమీపంలో స్వయంభుగా మూడు గుండ్ల మధ్యలో వెలసి భక్తులకు కోరిన కోరికలు తీరుస్తూ కొలువుదీరిన శ్రీ శంబులింగేశ్వర స్వామివారికి మంగళవారం నార్కెట్పల్లి కి చెందిన నడింపల్లి రమేష్ యాదవ్ పద్మ దంపతులు సీసీ కెమెరాలు విరాళంగా అందజేసి తమ మొక్కులు చెల్లించుకునన్నారు.సి సి కెమెరాలు అందజేసి ఆలయ అభివృద్ధి కి సహకరించిన దాతలను ఆలయ అర్చకులు, కమిటీ సభ్యులు అభినంధించి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఫుల్ స్టాక్ డెవలప్మెంట్ పై ముగిసిన కార్యశాల.

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 10**

బీటెక్ 8వ సెమిస్టర్ , ఎంసీఏ నాల్గవ సెమిస్టర్ విద్యార్థులకు ఫుల్ స్టాప్ డెవలప్మెంట్ పై నిర్వహించిన రెండు రోజుల కార్యశాల మంగళవారం ముగిసింది. వెబ్ అప్లికేషన్ డెవలప్మెంట్, యూజర్ ఇంటర్ టర్ ఫేస్ టూల్స్, సైడ్ డెవలప్మెంట్ టూల్స్ పై విద్యార్థులకు అవగాహన కల్పిం చారు.విద్యార్థులుస్వయంగాపరీక్షించి,ప్రత్యక్షఅనుభవాన్నిపొందడం సాధ్యమవుతుందని సిఎస్సి విభాగ అధిపతి డా ఎం జయంతి తెలిపారు. కార్యక్రమానికి శిక్షకుడిగా సి వి ఎస్ ఆర్ ఇంజనీరింగ్ అసోసియేట్ ప్రొఫెసర్ డా ఎం సాగర్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జ్యోతి రాణి వ్యవహరించారు.

## ఆలయ అభివృద్ధికి 50 వేల విరాళం

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 10**

శ్రీ శ్రీ వరిజాల వేణుగోపాలస్వామి దేవాలయ అభివృద్ధికి తన వంతు సహకారంగా, ఆలయ అభివృద్ధి కమిటీ ఇటీవల ప్రవేశపెట్టినటువంటి శాశ్వత నిధి పథకం కింద 50వేల రూపాయలు పట్టణానికి చెందిన జమాల్ పురం అనిల్ కుమార్ రమ్యశ్రీ దంపతులు అందజేశారు.తోడ్పాటు అందించిన భక్తులకు ఆలయ చైర్మన్ దోసపాటి ప్రసాద్, కమిటీ సభ్యులుసత్కరించి ధన్యవాదాలు తెలిపారు.కార్యక్రమంలో ఆలయకమిటీసభ్యులు దాతలు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనుల పరిశీలన

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**

ఏపూర్ గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద జరుగుతున్న పనులను సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్ మంగళవారం పరిశీలించారు. కూలీలతో నేరుగా మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. కూలీలకు తాగునీరు, విశ్రాంతి వంటి సౌకర్యాలు కల్పించాలని, వేతనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. గ్రామాభివృద్ధికి ఉపాధి హామీ పథకం ఎంతో కీలకమని తెలిపారు.పనులు నాణ్యతతో, పారదర్శకంగా చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ అసిస్టెంట్, ఉపాధి కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## సుగుణమ్మ మృతదేహానికి నివాళి

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**

పెద్దకాపర్తి గ్రామానికి చెందిన గంట్ల సుగుణమ్మ అనారోగ్యంతో మంగళవారం మృతి చెందారు.సర్పంచ్ కాటం వెంకటేశంమృతురాలి నివాసానికి వెళ్లిమృతదేహాన్నిసందర్శించిపూలమాలవేసినివాళుల ర్పించారు. మృతురాలి కుటుంబ సభ్యులను ఓదార్చి, ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలిపారు. ఆయన వెంట ఓర్సు సైదులు, గంట్ల రవీందర్ రెడ్డి, గంట్ల పుల్లా రెడ్డి, సాగర్ల నాగరాజు, ఆనగంటి నరేష్, కురు యాదయ్య తదితరులున్నారు.

## వాడపల్లి నవీన్‌కు సెమిస్టర్ పరీక్షల నిషేధం..

**.. నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 10**

మహాత్మా గాంధీ యూనివర్సిటీలో జరుగుతున్న పీజీ మొదటి సెమిస్టర్ పరీక్షల నేపథ్యంలో, పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన చేపట్టిన బీ ఆర్ ఎస్ వి విద్యార్థి నాయకుడు వాడపల్లి నవీన్‌ను సెమిస్టర్ పరీక్షలకు దూరం చేసినట్లు ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి. విద్యార్థుల సమస్యలను ప్రస్తావిస్తూ, పూర్తి కాలేని సిలబస్, దూర ప్రాంతాల నుంచి వచ్చే విద్యార్థుల ఇబ్బందులు వంటి అంశాలను దృష్టిలో పెట్టుకుని పరీక్షలను వాయిదా వేయాలని మాత్రమే కోరినట్లు తెలిపారు.ఈ క్రమంలో యూనివర్సిటీ వైస్ చాన్సలర్ ఆదేశాలతో పరీక్షలు రాయకూడదని యాజమాన్యానికి సూచనలు ఇచ్చినట్లు పేర్కొన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన వ్యక్తం చేసినందుకు ఈ విధమైన చర్యలు తీసుకోవడం విద్యార్థి హక్కుల ఉల్లంఘన అని వాడపల్లి నవీన్ అన్నారు.పరీక్ష ఫీజు చెల్లించిన సమయంలో ఎలాంటి నిబంధనలు లేవని, ఇప్పుడు అకస్మాత్తుగా అడ్డంకులు సృష్టించడం అన్యాయమని ఆరోపించారు."నన్ను సస్పెండ్ చేసినా, పరీక్షలు రాయకుండా అడ్డుకున్నా చివరి వరకు విద్యార్థుల పక్షాన నిలుస్తాను.విద్యార్థి సమస్యల కోసం పోరాటం ఆపను. ఇలాంటి సస్పెన్షన్లు నాకు కొత్త కాదు" అని స్పష్టం చేశారు .రాజకీయ ఒత్తిడులకు లోనై ఈ నిర్ణయం తీసుకున్నారని ఆయన ఆరోపించారు. వెంటనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకుని, తనకు సెమిస్టర్ పరీక్షలు రాసే అవకాశం కల్పించాలని యూనివర్సిటీ అధికారులను డిమాండ్ చేశారు.

## ఇందిరమ్మ ఇళ్ల పనులను త్వరగా పూర్తి చేయాలి

**చిట్యాల రూరల్, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

:ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణ పనులను వేగవంతం చేసి, నిర్ణీత గడువులో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ కార్యదర్శి వి.పి.గౌతమ్ అధికారులను ఆదేశించారు. పెద్దకా పర్తి గ్రామంలో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్లను కలెక్టర్ చంద్రశేఖర్ తో కలిసి మంగళవారం ఆకస్మికం గా తనిఖీ చేశారు. లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి గృహాల నిర్మాణ పురోగతిని పరిశీలిస్తూ లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. నిర్మాణంలో ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకొని, వాటినివెంటనే పరిష్కరించేలా సంబంధిత అధికారులను ఆదే శిం చారు. అలాగే ఎస్సీ కాలనీలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైనా ఇప్పటివరకు నిర్మాణం ప్రారంభించని లబ్ధిదారులతో మాట్లాడి పనులు ప్రారంభించకపోవడానికి గల కారణాలను తెలుసుకున్నారు. అవసరమైన సహాయం అందించి వెంటనే ఇళ్ల నిర్మాణం ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్చి చివరి నాటికి రాష్ట్రవ్యాప్తంగా లక్ష ఇందిరమ్మ ఇళ్లకు గృహప్రవేశాలు చేయాలనే లక్ష్యంతో ప్రభుత్వం ముందుకు సాగుతోందని వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఁ పీడీ రాజ్ కుమార్,హౌసింగ్ ఏఈప్రీతి,ఎంపీడీవో ఎస్.పి. జయలక్ష్మి, పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ఉత్సవాల కరపత్రం ఆవిష్కరణ

**నార్కెట్ పల్లి ఫిబ్రవరి 10**



పరమశివుడికి అత్యంత ప్రీతికరమైనటువంటి మహాశివరాత్రి ఉత్సవాలను నార్కట్పల్లి బస్టాండ్ వెనుక గల శ్రీ శ్రీ పార్వతీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో ఈనెల 15న అంగరంగ వైభవంగా ఘనంగా నిర్వహించనున్నట్లు ఆలయ చైర్మన్ పుల్లెంల శ్రీనివాస్ అర్చకులు నీడిగొండ భగవాన్ శర్మ తెలిపారు. మంగళవారం నకిరేకల్ శాసనసభ్యులు వేముల వీరేశం ఉత్సవాలకు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు. భక్తిశ్రద్ధలతో ఉత్సవాలలో పాల్గొని పరమశివుని కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ అర్చకులు మరియు కమిటీ సభ్యులు ఎమ్మెల్యేను ఉత్సవాలకు ఆహ్వానించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ జేరిపోతుల భరత్ కుమార్, మాజీ సర్పంచ్ పుల్లెంల అచ్చాలు, కాంగ్రెస్ నాయకులు సట్టు సత్తయ్య, వేముల నరసింహ, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఫేస్ రికగ్నిషన్ ప్రాజెక్టు రాష్ట్రస్థాయి లో ఎంపిక

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త ఫిబ్రవరి 10**




హైదరాబాద్ వేదికగా జరుగుతున్న అన్వేషణ 2026 లో, రాష్ట్ర నలుమూలల నుండి ఇంజనీరింగ్ విద్యార్థుల ప్రాజెక్టుల ప్రదర్శనలో ఎం జి యు ఇంజనీరింగ్ సి ఎస్ ఈ మూడవ సంవత్సరం విద్యార్థులు రాహుల్ మరియు సౌమ్యాన్ రూపొందించిన స్మార్ట్ ఫేస్ రికగ్నిషన్ సిస్టం ప్రాజెక్టుకు రాష్ట్ర స్థాయి గుర్తింపు లభించినట్లు సి ఎస్ ఈ విభాగ అధిపతి డా ఎం జయంతి తెలిపారు. తమ ఇంజనీరింగ్ విద్యార్థుల ప్రతిభ పాటవాలను ఉపకులపతి ఆచార్య ఖాజా అల్తాఫ్ హుస్సేన్ అభినందించారు.

## గుండెపోటుతో డ్రైవర్ అంతటి వెంకన్నగౌడ్ మృతి పలువురి నేతల ఘన నివాళులు

**కట్టంగూర్ ఫిబ్రవరి 10, ప్రభాతవార్త,**



కట్టంగూర్ మండల కేంద్రానికి చెందిన అంతటి వెంకన్న గౌడ్ డ్రైవర్ గుండెపోటుతో మృతి చెందారు. ప్రైవేటు వాహనాన్ని నడుపుతున్న డ్రైవర్ వెంకన్న గౌడ్ మృతితో ఆ కుటుంబంలో విషాదఛాయలు అలవుకొన్నాయి. ఈసందర్భంగా వివిధ పార్టీల నాయకులు, ప్రజా ప్రతినిధులు వెంకన్నగౌడ్ మృతికి తమ ప్రగాఢ సానుభూతిని, సంతాపాన్ని వ్యక్తం చేశారు. నివాళులు అర్పించిన వారిలో కట్టంగూర్ సర్పంచ్ ముక్కా ముల శ్యామల శేఖర్, నకిరేకల్ మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ పోగుల నరసింహగౌడ్, పెద్ది ఫౌండేషన్ వ్యవస్థాపకులు, టిఆర్ఎస్ మండల పార్టీ నాయకులు పెద్ది బాల నరసింహ గౌడ్, మాజీ ఉప సర్పంచ్ అంతటి శ్రీనివాస్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చెరుకు యాదగిరి, వార్డు సభ్యులు ఏనుగు సైదులు, ఏకుల సుజాత సైదులు, పులకరం శ్రీను, కల్లెం నాగేశ్వరావు,కాంగ్రెస్ పార్టీ నాయకులు చెరుకు రామన్న, మేడి విజయ్, మనోజ్, రాచకొండ యాదయ్య, కృష్ణ, మల్లెబోయిన రాజశేఖర్, ఉట్కూరి నగేష్, సాయి, ఎరుకల సత్తయ్య, అంజయ్య, లక్ష్మీనారాయణ,పోగుల సాయి తదితరులు ఉన్నారు.

## డాక్టరేట్ సాధించిన బేతవోలు వాసి సౌమ్య



**చిలుకూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవా**

మ్తండలంలోని బేతవోలు గ్రామానికి చెందిన పోరండ్ల ఉపేందర్ సంధ్యల కుమార్తె పోరండ్ల సౌమ్య ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ అగ్రికల్చర్ యూనివర్సిటీ నుండి డాక్టరే ట్ పట్టా పొందినారు. పల్లెటూరులో వ్యవసాయ కుటుంబంలో జన్మించినటువంటి సౌమ్య అగ్రికల్చర్ యూనివర్సిటీ హైదరాబాదు నుండి సాయిల్ సైన్స్ సబ్జెక్టు డాక్టర్ శారద సీనియర్ అధ్యాపకురాలు పర్యవేక్షణలో డాక్టరేట్ పొందినారు. సౌమ్య కాలేజీలో డిగ్రీ, పీజీ మరియు పీహెచ్డీ పూర్తి చేసి కాలేజీలో సోమవారం జరిగినటువంటి శతకోస్తవంలో అల్తాస్ జానయ్య చేతుల మీదుగా డాక్టరేట్ పట్టా అందుకున్నారు, సౌమ్య హుజూర్నగర్ లో మంజూరైనటువంటి అగ్రికల్చర్ కళాశాల యందు కాంట్రాక్టు అధ్యాపకురాలుగా పనిచేస్తున్నారు.

## బ్యాంకు సేవలు సద్వినియోగం చేసుకోవాలి

**నడిగూడెం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**



ఖాతాదారులు తెలంగాణ గ్రామీణ బ్యాంకు సేవలను సద్వినియోగం చేసుకోవాలని నడిగూడెం గ్రామీణ వికాస బ్యాంక్ మేనేజర్ ముత్తినేని అనూష కోరారు. మండలంలోని చాకిరాల గ్రామంలో మంగళవారం నిర్వహించిన ఆర్థిక సాంకేతిక, అక్షరాస్యత సదస్సులో మాట్లాడారు. కళాజాత బృందం మ్యాజిక్ షో నిర్వహించారు. బ్యాంకు సేవలను వివరించారు. ప్రధానమంత్రి సురక్ష బీమా, జీవనజ్యోతి పథకాలకు అర్హులైన ఖాతాదారులు దరఖాస్తులు చేసుకోవాలని కోరారు. మహిళా సంఘాలకు పావులా వడ్డీ రాయితీ, రైతులకు రుణాలు, అపరిచిత వ్యక్తులకు ఆధార్ ఓటిపి చెప్పవద్దన్నారు. కళాజాత బృందం ఆటపాటలతో అలరింపజేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ రమ్య, జనార్ధన్, రాంబాబు, శ్రీనివాస్, ఏడుకొండలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా శ్రీ రేణుక ఎల్లమ్మ కళ్యాణం

**తుర్కపల్లి, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

ములకలపల్లి గ్రామంలో కొలువైన శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి జాతర



శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణ మహోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఒగ్గు పూజారి అమ్మవారి కళ్యాణాన్ని కమనీయంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ఒడిబియ్యాన్ని సమర్పించి మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం బోనాల కార్యక్రమాన్ని ఆర్కెస్ట్రా కార్యక్రమాన్ని నిర్వహించారు .ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ గుండెబోయిన సాయి యాదవ్, సర్పంచ్ బానోతు బుల్లి వీరన్న నాయక్, మాజీ సర్పంచ్ ఇమ్మడి మల్లప్ప, ఉపసర్పంచ్ హేమలత సాయి మల్లేష్, పూజారి శిగమూగే మల్లయ్య ,గుడి పంతులు బ్రహ్మయ్య, మల్లికార్జున స్వామి దేవస్థాన కమిటీ సభ్యులు బాలు యాదవ్, శ్రీనివాస్, గుండెబోయిన మల్లేశం ,ఐలేష్, శివలింగం ,గుండెబోయిన భరత్, రాజు, డాక్టర్ బాలయ్య, కసిర బోయిన చంద్రయ్య, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

**స్వామివారిని దర్శించుకున్న తీన్మార్ మల్లన్న**

తుర్కపల్లి మండలం మలకపల్లి గ్రామంలోని శ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా ఆలయ నిర్వహకులు ఆయన ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాజ్యాధికార పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మిరిశెట్టి నరసింహులు, నాయకులు కృష్ణమూర్తి, తలారి రాజేష్ , ు పాల్గొన్నారు

## కార్మిక బంద్ విజయవంతం చేయాలి.....

**కోదాడ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**



ఈ నెల 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు జాతీయ కార్మిక సంఘాల పిలుపుమేరకు తెలంగాణ రాష్ట్రంలోని అన్ని పరిశ్రమలు రవాణా రంగాలలో పనిచేయుచున్న కార్మికులు సమ్మెలో పాల్గొనాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి మేకల శ్రీనివాసరావు పిలుపునిచ్చారు మున్సిపల్ పరిధిలోని బాలాజీ నగర్ లోని ఎస్ డబ్ల్యూసి గోదాములలో పని చేస్తున్న హమాలీలతో కలిసి గోదాం మేనేజర్ సంపత్ కుమార్ కు సమ్మె నోటీస్ అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత దేశాన్ని తిరోగమన దిశగా తీసుకు వెళుతుందని, సాధించుకున్న హక్కులను తీసివేస్తూ పెట్టుబడుదారులకు కొమ్ముకాస్తున్న మోదీని ఇంటికి సాగనంపాలని ఆయన పిలుపునిచ్చారు. దేశంలో 60 కోట్ల పైగా కార్మికులు ఈ సమ్మెలో పాల్గొంటున్నారని, ప్రధానంగా ప్రభుత్వ రంగ సంస్థలలో పని చేస్తున్న కార్మికులు, ప్రైవేటు రంగాలలో పనిచేస్తున్న కార్మికులు విధిగా సమ్మెలో పాల్గొనాలని, ఆటో, ఆర్టీసీ, బ్యాంకింగ్, ఎల్ఐసి, ఇండస్ట్రియల్,ఆశ, అంగన్వాడి,ఏఎన్ఎంలు గ్రామీణ కార్మికులు, రైతులు అధిక సంఖ్యలో పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో హమాలి యూనియన్ నాయకులు కంపాటి నాగయ్య, సైదా, శ్రీను, పాలిక మహేష్,జగ్గాని వెంకన్న, సైదులు, ఉప్పల రమేష్,ఈదుల వెంకన్న, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలి



**నడిగూడెం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**

ఈనెల 12న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను విజయవంతం చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ, మండల సిఐటియు కన్వీనర్ మల్లెల వెంకన్న కోరారు. కార్మికులకు కనీస వేతనం ఇవ్వాలని, ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రభుత్వరంగ సంస్థల్లో పనిచేసే కార్మికులకు పర్మినెంట్ విధానం అమలు చేయాలని కోరారు. సమ్మె విజయవంతానికై గ్రామాల్లో ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మల్సూర్ నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో కార్మికులు నాగరాజు, మధుసూదన్, షేక్ సుభాని, తిరపయ్య, పద్మ, సీతారాం రెడ్డి, ఉపేందర్, స్వరూప, అంబేద్కర్, వీరాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ భూములు సర్వే చేయించాలి

**మునగాల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**

మునగాల మండల పరిధిలో ని నర్సింహాపురం గ్రామ పంచాయతీ పరిధిలోని ప్రభుత్వ భూములు సర్వే చేయించి హద్దు రాళ్లను ఏర్పాటు చేయాలని తహశీల్దార్ సరిత కు గ్రామ సర్పంచ్ డాక్టర్ వేమూరి సత్యనారాయణ వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ కంఠం. అసైన్డ్, ఇందిరమ్మ ఇళ్ల స్థలాలకు ఇచ్చిన భూమిని సర్వే చేయించి హద్దు రాళ్లను ఏర్పాటు చేయాలని కోరారు . ఎవ్వరికి కేటాయించని మిగిలిన ఇళ్ల స్థలాలను గుర్తించాలని కబరస్థాన్ స్థలాన్ని సర్వే చేయించి హద్దు రాళ్లను ఏర్పాటు చేయాలన్నారు .భవిష్యత్తులో గ్రామం లో ప్రభుత్వం నిర్మించే భవనాలకు అవసరమైన స్థలాలను కాపాడే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. సానుకూలంగా స్పందించి త్వరలో సర్వే చేయిస్తామని హామీ ఇచ్చినట్లు ఆయన తెలిపారు.

## శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో అన్నదానం

**చిలుకూరు, ఫిబ్రవరి 10, ప్రభాతవా**

మ్తండల కేంద్రంలోని కాలువ ఒడ్డున ఉన్న శ్రీ అభయాంజనేయ స్వామి దేవాలయంలో మంగళవారం దాతలు కోదాడ వాస్తవ్యులు కర్నాటి అశోక్ కుమార్ ప్రసన్న దంపతులు, బర్మా వత్తు లచ్చి రామ్ నాయక్ మంగమ్మ దంపతులు మరియు కొంతమంది బియ్యం సహకారంతో అన్నదానం కార్యక్రమం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించారు, ఆలయ అర్చకులు శ్రీ శ్రీకాంత్ ఆచార్య ఆశీస్సులతో పూజలు నిర్వహించారు, ఈ కార్యక్రమంలో కమిటీ చైర్మన్ కొడారు వెంకటేశ్వర్లు, సభ్యులు మాదారపు లక్ష్మయ్య, చంద్రయ్య, వీరభద్రం, వెంకట్, చలమయ్య, రోజా భవాని, మంగమ్మ, పద్మ, లావణ్య, తదితరులు పాల్గొన్నారు.




## మున్సిపల్ పోలింగ్‌కు సర్వం సిద్ధం.



**కోదాడ, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**

పట్టణంలోని సీసీఆర్ విద్యా నిలయం పంపిణీ కేంద్రం నుంచి ఎన్నికల అధికారులు మంగళవారం పోలింగ్ సామాగ్రిని ఆయా కేంద్రాలకు తరలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సూర్యనారాయణ మాట్లాడుతూ ఎన్నికల నిర్వహణ కోసం మొత్తం 491 మంది సిబ్బంది పీఓ, ఏపీఓ, ఓపీఓ విధుల్లో పాల్గొంటున్నారని తెలిపారు. బ్యాలెట్ బాక్సులు, ఇతర సామగ్రితో సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నట్లు తెలిపారు . పోలింగ్ ప్రశాంతంగా జరిగేలా సుమారు 200 మంది పోలీసులతో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశామన్నారు. నిబంధనలు ఉల్లంఘించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని, పట్టణమంతా పోలీసుల పహారాలో ఉందన్నారు. ఓటర్లు నిర్భయంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

## డాక్టరేట్ అవార్డు సాధించిన మండల వాసి

**నడిగూడెం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**



మండలంలోని కాగిత రామచంద్రాపురం గ్రామానికి చెందిన డా. మల్సూర్ తిరుమల జువాలజీ విభాగంలో డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ పట్టాను పొందారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం పరిధిలోని యూనివర్సిటీ కాలేజ్ ఆఫ్ సైన్స్, జువాలజి విభాగంలో "కామారెడ్డి జిల్లా కాచపూర్ సరస్సులోని చేపల వివిధ కణజాలాల్లో నీటి నాణ్యత లోహాల అంచనా" అనే అంశంపై ఆయన పరిశోధనను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ పరిశోధన జల కాలుష్యం, చేపల ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ మానవ ఆహార భద్రతకు ఎంతో ఉపయోగకరంగా ఉండడం విశేషం. ఈ పరిశోధనను ప్రొఫెసర్ ఎస్. జితేంద్ర కుమార్ నాయక్, సీనియర్ ప్రొఫెసర్ (టాక్సికాలజీ ల్యాబ్), జువాలజీ విభాగం, ఉస్మానియా విశ్వవిద్యాలయం వారి సమర్థవంతమైన మార్గదర్శకత్వంలో పూర్తి చేశారు. డా. మల్సూర్ తిరుమల ప్రస్తుతం ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ అటానమస్ డిగ్రీ కళాశాల కామారెడ్డిలో జువాలజీ ఫిషరీస్ విభాగంలో అధ్యాపకుడిగా సేవలందిస్తున్నారు. ఈ డాక్టరేట్ సాధనలో తనకు సహకరించిన కుటుంబ సభ్యులకు, విద్యార్థులకు ఆయన హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. డా. మల్సూర్ తిరుమల డాక్టరేట్ పొందడంతో గ్రామస్థులు, కళాశాల అధ్యాపకులు, స్నేహితులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. మరిన్ని అవార్డులు సాధించాలని ఆకాంక్షించారు.

## మహారాజ్ ధర్మ ప్రచార రథయాత్ర

**నడిగూడెం, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**

మండలంలోని ఏ క్లాస్ ఖాన్ పేట తండాలో మంగళవారం శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ధర్మ ప్రచార రథయాత్ర భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. హిందూ సమాజాన్ని ముఖ్యంగా బంజారా సమాజాన్ని ఏకం చేయడం ఆధ్యాత్మిక చైతన్యం పెంపొందించడం లక్ష్యంగా ధర్మజాగరణ సమితి ఆధ్వర్యంలో ఈ రథయాత్ర దేశవ్యాప్తంగా కొనసాగుతుందని తెలిపారు. గ్రామ సర్పంచ్ ధారావత్ వరలక్ష్మి వెంకటరమణ, గ్రామ పెద్దలు కొబ్బరి కాయలు కొట్టి పూలమాలలు వేసి మేళ తాళాలు సాంప్రదాయ నృత్యాలు భక్తి గీతాలతో ఘనస్వాగతం పలికారు. శ్రీ సంత్ సేవాలాల్ మహారాజ్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు సమైక్యంగా కృషి చేయాలని సర్పంచ్ దారావత్ వరలక్ష్మి వెంకటరమణ కోరారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బానోతు ప్రమీల, మాజీ సర్పంచ్ ధారావత్ రాజు, వార్డు సభ్యులు నరసయ్య గ్రామస్తులు పాల్గొన్నారు.

# తెలంగాణలో అడుగుడిన దమ్మ పాదయాత్ర

**.ఘనంగా స్వాగతం పలికిన బుద్ధవనం అధికారులు..**

**నాగార్జునసాగర్, ప్రభాతవా ఫిబ్రవరి, 10:**

ఫిబ్రవరి ఒకటవ తేదీన కర్ణాటక రాష్ట్రంలో కలబురగి లో ప్రారంభమైన దమ్మ పాదయాత్ర సోమవారం సాయంత్రం తెలంగాణ రాష్ట్రంలో మడిగి ప్రాంతంలో అడుగు పెట్టి మంగళవారం బుచ్చి నెల్లికి చేరుకుంది. దమ్మ పాదయాత్ర తెలంగాణ రాష్ట్రంలో అడుగుపెట్టిన సందర్భంగా బుద్ధ వనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య ఆధ్వర్యంలో పాదయాత్ర బృందానికి బుద్ధవనం కండువాలతో ఘనంగా స్వాతం పలికారు. అనంతరం వారికి ఈరోజు ఉదయం మాడిగిలో స్థానికప్రజలు పెద్దసంఖ్యలో స్వాగతం తెలిపారు, బౌద్ధభిక్షువుల బోధనలు, బుద్ధదాతువుల సందర్శన తరువాత అత్యంత వైభవముగా మొదలైన దమ్మయాత్ర బుచినేల్లివరకు జరిగిన యాత్ర లో సంఘా ప్రాజెక్ట్ డైరెక్టర్ ప్రా సొంగషాక్ కోవిడో, థాయిలాండ్, బౌద్ధభిక్షువులు, గగన్ మాలిక్ ఫౌండేషన్ అధ్యక్షులు గగన్ మాలిక్, బుద్ధవనం ప్రత్యేక అధికారి మల్లేపల్లి లక్ష్మయ్య, కే కే రాజా,మూర్తి, సిద్ధోజి, వీరితోపాటు బుద్ధ వనం ఆర్ట్స్ మరియు ప్రమోషన్స్ మేనేజర్ శ్యాంసుందర్రావు, కిశోర్, తదితరులు ఉన్నారు. పాల్గొన్నారు. ఈనెల 18వ



తేదీన హుస్సేన్ సాగర్ బుద్ధవిగ్రహం సందర్శన అనంతరం మహా బోధి బుద్ధ విహార కు చేరుకొని 19వ తేదీన అక్కడ పలు కార్యక్రమంలో పాల్గొంటారు. మార్చి ఒకటో తేదీన నాగార్జునసాగర్ చేరుకొని రెండవ తేదీన నాగార్జున కొండ మ్యూజియాన్ని సందర్శిస్తారు. మార్చి మూడవ తేదీన బుద్ధ వనములో ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొంటారని మల్లేపల్లి లక్ష్మయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు.

## నందికొండ మున్సిపాలిటీలో ఎన్నికల సన్నాహాల పరిశీలన

**– డీఆర్సీ కేంద్రాన్ని సందర్శించిన రాష్ట్ర పరిశీలకులు రమేష్**

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త ఫిబ్రవరి 10**

మున్సిపాలిటీలో నేడు జరగబోయే ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల ఏర్పాట్లను సమీక్షి ంచేందుకు రాష్ట్ర పరిశీలకులు రమేష్ డీఆర్సీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా అక్కడ జరుగుతున్న ఏర్పాట్లు, ఎన్నికల సామగ్రి భద్రత, సిబ్బంది విధుల నిర్వహణ తదితర అంశాలను వారు పరిశీలించారు.ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచనలు జారీ చేశారు. పోలింగ్ సిబ్బంది సమన్వయం, స్ట్రాంగ్ రూమ్



భద్రత, లాజిస్టిక్ సదుపాయాలపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు. ఆ తర్వాత ఆయన భోజన ఏర్పాట్లను పరిశీలించి స్వయంగా ఏర్పాటను పరిశీలించి మధ్యాహ్నం భోజనాన్ని చేశారుఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు. ఎన్నికలు సజావుగా జరిగేలా పూర్తి స్థాయి సన్నద్ధతతో పని చేస్తున్నట్లు అధికారులు తెలిపారు

## క్షతగాత్రుల రూ. 1.50 లక్షల నగదు అప్పగింత

**మానవత్వాన్ని చాటుకున్న గుర్రంపోడు 108 సిబ్బంది**

**గుర్రంపోడు, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త:**

ఆపదలో ఉన్నవారిని ఆదుకోవడమే కాకుండా, వారి సొత్తును భద్రంగా అప్పగించి గుర్రంపోడు 108 సిబ్బంది తమ నిజాయితీని చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే.. హైదరాబాద్ ఉప్పల్‌లో నివాసముంటున్న ఓర్సు రాంబాబు, నాగమణి దంపతులు పని నిమిత్తం అంగడిపేట నుంచి కురం పెల్లికి కారులో బయలుదేరారు. జూనూతుల స్టేజి సమీపంలో వారు ప్రయాణిస్తున్న వాహనం అదుపుతప్పి రోడ్డు పక్కన ఉన్న వేప చెట్టును బలంగా ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో దంపతులిద్దరికీ తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న గుర్రంపోడు అత్యవసర వాహన వైద్య సహాయకుడు వెలుగు సత్యనారాయణ, చాలకుడు మారేపల్లి వెంకటేశ్వర్లు తక్షణమే ఘటనాస్థలికి చేరుకున్నారు. గాయపడిన వారికి ప్రాథమిక చికిత్స అందిస్తూనే, మెరుగైన వైద్యం కోసం దేవరకొండ ప్రాంతీయ వైద్యశాలకు తరలించారు.అయితే, ప్రమాద సమయంలో వాహనంలో ఉన్న రూ.1,50,000 నగదును గమనించిన సిబ్బంది, ఆ మొత్తాన్ని



భద్రపరిచారు. వైద్యశాలకు చేరుకున్నాక బాధితుల బంధువైన అంజికి ఆ నగదును అందజేసి తమ మానవత్వాన్ని చాటుకున్నారు. ఆపద సమయంలో ప్రాణాలు కాపాడటంతో పాటు, పెద్ద మొత్తంలో ఉన్న నగదును తిరిగి అప్పగించిన సిబ్బందిని బాధితుల కుటుంబ సభ్యులు మరియు స్థానికులు ప్రత్యేకంగా అభినందించారు.

## హాలియా మున్సిపాలిటీ ఎన్నికలకు ఏర్పాట్లు

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10:**

హాలియా మున్సిపాలిటీకి బుధవారం జరగనున్న రెండవ సాధారణ పట్టణ, స్థానిక సంస్థలు ఎన్నికలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని అసిస్టెంట్ ఎన్నికల అధికారి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మంగళవారం హాలియా ఐటిఐ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ హాలియా మున్సిపాలిటీలో 11 వార్డులకు గాను 22 పోలింగ్ స్టేషన్లో ఏర్పాటు చేశామని ఈ పోలింగ్ స్టేషన్లో 140 మంది పోలింగ్ సిబ్బంది ఎన్నికల విధులు నిర్వహించనున్నారని అదేవిధంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 100 మంది పోలీసులతో బందోబస్తు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. ఆయా పోలింగ్ స్టేషన్లో పరిశుభ్రత, శానిటేషన్, తాగునీటి సదుపాయం, అవసరమైన ఫర్నిచర్, విద్యుత్ సౌకర్యం, వెబ్ కాస్టింగ్ సదుపాయం, దివ్యాంగులకు వీల్ చైర్ల ఏర్పాటు, ఓటర్లు వేచి ఉండేందుకు టెంట్లు, హెల్ప్ డెస్క్, దిశా సూచిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఎన్నికల పర్యవేక్షణ కోసం మూడు రూట్ అధికారులు, మూడు జోన్ అధికారులను నియమించామని పోలింగ్ సిబ్బందిని డి ఆర్ సి నుంచి ఆయా పోలింగ్ కేంద్రాలకు తరలించేందుకు ఆరు బస్సులు, ఐదు కార్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మున్సిపాలిటీలో 12 వార్డులకు గాను 10వ వార్డు ఏకగ్రీవం కాగా 11 వార్డులకు ఎన్నిక నిర్వహిస్తున్నామని ఈ ఎన్నికల్లో 11,696 మంది తమ ఓటు హక్కును వినియోగించుకోనున్నారు. ఓటర్లందరూ తమ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయాలని కోరారు. వారి వెంట తహసిల్దార్ రఘు, ఎంపీడీవో సుజాత, ఎంఈఓ శ్రీరయ్య, శ్రీనివాస్, సిబ్బంది ప్రసాద్, మధు, గుండా కృష్ణమూర్తి, వెంకన్న, ప్రశాంత్ తదితరులు ఉన్నారు.



# నాగార్జున సాగర్ వార్త

## వైద్య సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలి

**పెద్దవూర ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



వైద్య సిబ్బంది ప్రజలకు నిత్యం అందుబాటులో ఉండాలని డిఎంహెచ్ ఓ పుట్ల శ్రీనివాస్ అన్నారు. సోమవారం ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ పీహెచ్ సీ ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. అనంతరం పలు రికార్డులను పరిశీలించారు. పి హెచ్ ఎస్ సి లో రోగులతో మాట్లాడి అందుతున్న వైద్య సేవలపై ఆరా తీశారు. పిహెచ్ సీ పనితీరు చూసి సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట డాక్టర్ కృష్ణకుమారి డిప్యూటీ డిఎంహెచ్వో దీప, డిస్టిక్ మలేరియా అధికారి నగేష్, మె డికల్ ఆఫీసర్ శ్రీహరి, ఆదిత్య, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

## నేడు విద్యుత్ సరఫరా లో స్వల్ప అంత రాయం

**త్రిపురారం, ఫిబ్రవరి 10. ప్రభాతవార్త:.**

మండలంలోని కామారెడ్డి కూడా విద్యుత్ ఉపకేంద్రం లో 11 కే. వి బే ఎక్స్టెన్షన్ పనులు జరుగుతున్నందున ఈనెల 11న విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో గ్రామాలకు ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4:00 గంటల వరకు విద్యుత్ సరఫరా లో స్వల్ప అంతరాయం ఏర్పడనున్నట్లు విద్యుత్ ఏఈ అడావత్ బాలు తెలిపారు. మంగళవారం ఆయన ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేస్తూ ఆ ఉపకేంద్రం పరిధిలోని 33/11 కేవీ పరిధిలో గల 11 కెవి కామారెడ్డి గూడెం, జి అన్నారం ఫీడర్ల పరిధిలోని అన్ని గ్రామాలకు విద్యుత్ సరఫరా ఆ సమయంలో నిలిపివేయబడును న్న ట్లు ఆయన తెలిపారు. ఆ పరిధిలోని అన్ని రకాల వినియోగదారులకు నాణ్యమైన మెరుగైన విద్యుత్ సేవలు అందించేందుకు విద్యుత్ సిబ్బంది, అధికారులు, ఉద్యోగులు పనిచేస్తున్నందున వారికి సహకరించాలన్నారు.

## ఎన్నికల విధుల పట్ల పోలింగ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10:**

ఎన్నికల విధుల పట్ల పోలింగ్ సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని ఎన్నికల పరిశీలకులు రమేష్, అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ సూచించారు. మంగళవారం హాలియా మున్సిపాలిటీ ఎన్నికకు గాను ఐటిఐ లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ రిసెప్షన్ సెంటర్ ను పరిశీలించారు. ఈ సందర్భంగా అక్కడ పోలింగ్ సిబ్బందికి, అసిస్టెంట్ ఎన్నికల అధికారికి తదితరులకు ఎన్నికల విధుల పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. తొందరగా పోలింగ్ కేంద్రాలకు ఎలాంటి అవాంఛనీయ సంఘటన జరగకుండా పోలీస్ సిబ్బంది సహకారంతో రూట్ల వారుగా తీసుకెళ్లాలని, పోలింగ్ సిబ్బంది అన్ని పేపర్లను ఒకటికి రెండుసార్లు సరిచూసుకోవాలన్నారు. ఎన్నికల అనంతరం బ్యాలెట్ బాక్స్ లు స్ట్రాంగ్ రూములు చేరేవరకు బాధ్యతగా విధులు నిర్వహించాలని కోరారు.

## శాంతి భద్రతలకు విగాథం కలిగిస్తే కఠిన చర్యలు

**హాలియా, ప్రభాతవార్త, ఫిబ్రవరి 10:**

హాలియా మున్సిపాలిటీకి బుధవారం జరగనున్న ఎన్నికకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా 100 మంది పోలీస్ సిబ్బందితో పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు చేశామని శాంతి భద్రతలకు విగాథం కలిగిస్తే కఠిన చర్యలు తీసుకోనున్నట్లు హాలియా సీఐ సతీష్ రెడ్డి హెచ్చరించారు. మంగళవారం హాలియాలో డిఆర్సి వద్ద విలేకరులతో మాట్లాడుతూ బి ఎం ఎస్ 163 సెక్షన్ అమల్లో ఉంటుందని, సమస్యాత్మక పోలింగ్ కేంద్రాల వద్ద భద్రతను కట్టుదిట్టం చేస్తున్నామని ప్రశాంతమైన వాతావరణంలో ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. అన్ని పార్టీల నాయకులు ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు జరగడానికి పోలీస్ వారికి సహకరించాలని కోరారు. వారి వెంట హాలియా ఎస్ఐ సాయి ప్రశాంత్ ఉన్నారు.

# పొలం బాట కాదు.. బడి బాటే పట్టాలి

**మర్రిగూడ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:**

మర్రిగూడ మండలంలోని దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో వారం రోజులుగా క్రమం తప్పకుండా బడికి హాజరుకాని విద్యార్థులను గుర్తించి, వారి తల్లిదండ్రులతో సంప్రదిస్తూ అవగాహన కల్పిస్తున్నామని ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరామ్ తెలిపారు. తల్లిదండ్రులు సరైన స్పందన ఇవ్వని సందర్భాల్లో ఉపాధ్యాయులు స్వయంగా విద్యార్థుల ఇళ్లకు వెళ్లి, పిల్లలు నిత్యం పాఠశాలకు హాజరుకావాల్సిన అవసరాన్ని వివరించి కౌన్సిలింగ్ ఇస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. ఈ క్రమంలో పాఠశాలలో ఒక విద్యార్థిని వారం రోజులుగా బడికి హాజరుకాకపోవడం గమనించిన ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరామ్, తరగతి ఉపాధ్యాయులు ఎస్. వెంకట్ కుమార్‌తో కలిసి మంగళవారం ఉదయం ఆ విద్యార్థిని ఇంటికి వెళ్లారు. అయితే విద్యార్థిని ఇంట్లో లేకుండా పొలంలో పనిచేస్తున్నట్లు తెలిసింది. వెంటనే ఉపాధ్యాయులు పొలానికి వెళ్లి విద్యార్థినిని పాఠశాలకు తీసుకువచ్చారు. ఈ సందర్భంగా విద్యార్థి తల్లిదండ్రులకు కౌన్సిలింగ్ ఇస్తూ, "విద్యార్థులు పొలం బాట కాదు.. బడి బాటే పట్టాలి" అని సూచించారు. విద్యే పిల్లల



భవిష్యత్తుకు బాట వేస్తుందని, పిల్లలను క్రమం తప్పకుండా పాఠశాలకు పంపాల్సిన బాధ్యత తల్లిదండ్రులదేనని వివరించారు. విద్యార్థుల భవిష్యత్తు కోసం అంకితభావంతో పనిచేస్తున్న ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయుల సేవలను గ్రామస్తులు హర్షిస్తూ అభినందించారు.

## మునుగోడు వార్త

## మిషన్ భగీరథ సంపుపై నిర్లక్ష్యం

**మర్రిగూడ, గట్టుప్పల్ ఫిబ్రవరి 10 :**



ప్రభాత వార్త అంతంపేట గ్రామంలో మిషన్ భగీరథ పథకం కింద లింగోటం నుంచి చౌటుప్పల్‌కు వెళ్లే ప్రధాన నీటి సరఫరా సంపు తీవ్ర నిర్లక్ష్యానికి గురవుతోందని అంతంపేట గ్రామ మాజీ ఉపసర్పంచ్ వీరమళ్ళ రాజు గౌడ్ ఆందోళన వ్యక్తం చేశారు. అంతంపేట గుట్టపైన ఉన్న ఈ మిషన్ భగీరథ మెయిన్ వాటర్ సంపు సామర్థ్యం సుమారు 60 వేల లీటర్లు కాగా, ఇది ఒక్క గ్రామానికి మాత్రమే చెందిన సంపు కాదని ఆయన తెలిపారు. అంతంపేట గ్రామం నుంచి ప్రారంభమై చౌటుప్పల్ వరకు ఈటాకి దారిలోని పలు గ్రామాలకు ఇదే సంపు ద్వారా మిషన్ భగీరథ నీరు సరఫరా అవుతోందన్నారు. అయితే ఈ ముఖ్యమైన సంపు నిర్వహణ విషయంలో సంబంధిత లైన్మెన్ గానీ, మిషన్ భగీరథ ఏఈ గానీ పట్టించుకోవడం లేదని ఆరోపించారు. సరైన పర్యవేక్షణ లేకపోవడం వల్ల నీటి సరఫరాకు అంతరాయం ఏర్పడే ప్రమాదం ఉందన్నారు. ఈ పరిస్థితిపై ఉన్నతాధికారులు స్పందించి, బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తున్న లైన్మెన్‌తో పాటు ఏఈపై తక్షణమే చర్యలు తీసుకోవాలని వీరమళ్ళ రాజు గౌడ్ డిమాండ్ చేశారు.

## పదవ తరగతి విద్యార్థులకు పెన్నులు ప్యాడులు అందజేత.

**రాజాపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవా**



రాజాపేట మండలం నమిల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదివిన పూర్వ విద్యార్థులచే ప్రస్తుత పదవ తరగతి విద్యార్థులకు మంగళవారం ప్యాడ్స్ పెన్నులు బహుకరించారు. 2005 2006 బ్యాచ్ సంబంధించిన విద్యార్థులు కోటగిరి ఉమామహేశ్వరి, వరిమడ్ల పుష్ప లు విద్యార్థుల అభివృద్ధిని కాంక్షిస్తూ పెన్నులు ప్యాడ్స్ పెన్సిల్స్ బహుకరణ చేసారు . ఈ సందర్భంగా తొమ్మిదో తరగతి విద్యార్థులకు కూడా మెటీరియల్సు అందజేసారు. పాఠశాల ఉపాధ్యాయులు శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, మైపాల్ రెడ్డి, సరోజలు వారికి కృతజ్ఞతలు చెప్పారు

## రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి

**మర్రిగూడ ఫిబ్రవరి 10 ప్రభాతవా**



మర్రిగూడ-మాల్ ప్రధాన రహదారిపై ఘోర ప్రమాదం మర్రిగూడ-మాల్ ప్రధాన రహదారిపై మంగళవారం మధ్యాహ్నం జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందాడు. బైక్‌పై వెళ్తుండగా ప్రమాదం కనగల్ మండలం బుడమర్లపల్లి గ్రామానికి చెందిన మోర శివ (20) తన సోదరితో కలిసి ద్విచక్ర వాహనంపై ప్రయాణిస్తుండగా ప్రమాదం చోటుచేసుకుంది. తీవ్ర గాయాలతో ఆసుపత్రిలో మృతి ప్రమాదంలో శివకు తీవ్ర గాయాలు కాగా, నార్కట్పల్లి కామినేని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి



**కొండమల్లేపల్లి, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:**

ఈ నెల 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు నూనె రామస్వామి పిలుపునిచ్చారు. మంగళవారం కొండమల్లేపల్లి వ్యవసాయ మార్కెట్ యార్డ్ హమాలి కార్మిక సంఘం ఆధ్వర్యంలో సమ్మె వాల్ పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్లను రద్దు చేయాలని, విద్యుత్ సవరణ చట్టం, విబిజిరామ్‌జి చట్టం విత్తన సవరణ బిల్లు, ఎల్ఐసిలో 100 విదేశీ పెట్టుబడును అనుమతించడం ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కార్మిక ప్రజా రైతు వ్యతిరేక విధానాలను వెనక్కి తీసుకోవాలని, కేంద్ర కార్మిక సంఘాల్లో రైతు సంఘాలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వరంగ సంస్థల ఉద్యోగులు బ్యాంకు ఇన్సూరెన్స్ పబ్లిక్ సెక్టార్‌లో పనిచేసే వారికి వ్యతిరేక విధానాలు రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో తెలంగాణ రాష్ట్ర కార్మిక వర్గ మొత్తం పాల్గొని జయప్రదం చేయాలని కేంద్ర రాష్ట్ర ఉద్యోగ కార్మిక సంఘాల తెలంగాణ రాష్ట్ర కమిటీలు నిర్ణయించాయని, రాష్ట్రంలో కార్మికులు, ఉద్యోగులు ప్రజలు ప్రజాతంత్ర వాదులు, ప్రజా సంఘాలు సమ్మెకు సంపూర్ణ మద్దతు ఇచ్చి ప్రత్యక్షంగా పాల్గొనాలని ఏఐటియుసి కోరుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యులు అలమున మల్లయ్య ఏఐటియు సి మండల కార్యదర్శి వెంకటయ్య, హమాలి కార్మికులు రామావత్ బాలు, రామస్వామి రామవత్ సోమల, నాను, శంకర్ శీను, లచ్చయ్య, తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల బతుకులు నిర్వీర్యం చేస్తున్న కేంద్రం

**నాంపల్లి, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:**

నిర్మాణరంగ కార్మికుల బతుకులు కేంద్ర ప్రభుత్వం నిర్వీర్యం చేస్తుందని ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షుడు నాంపల్లి చంద్రమోళి, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు రేవళి యాదయ్య అన్నారు. మంగళవారం నాంపల్లి మండలం ఉప్పరిగుడం గ్రామంలో భవన నిర్మాణ కార్మికుల్ని కలిసి ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయాలని కరపత్రాలు పంచుతూ ప్రచారం నిర్వహించారు. ఈ ఈ సందర్భంగా మాట్లాడుతూ భవన నిర్మాణ రంగంలో 100 విదేశీ పెట్టుబడులను ఆహ్వానించి విచ్చలవిడిగా యంత్రాలు వాడటానికి అనుమతి ఇచ్చిన బిజెపి మోడీ సర్కార్ చూస్తుందని అన్నారు. మరోపక్క నిర్మాణంలో వాడే సరుకుల ధరలు పెంచి సామాన్యుల ఇండ్ల నిర్మాణాలు తగ్గిపోయాయని, ఫలితంగా కార్మికులు చేతినిండా పని దొరకక అడ్డాల వద్ద పనులు కోసం ఎదురుచూపులు చూస్తున్న స్థితి ఉంది అని వారు ఆందోళన వ్యక్తం చేశారు. బోర్డులో నిధులు పుష్కలంగా ఉన్న కేంద్ర చట్టం ప్రకారం పెన్షన్ స్కాలర్షిప్ అడ్డాల సదుపాయాలు, సొంత ఇంటి నిర్మాణానికి ఆర్థిక సాయం లాంటి పథకాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని అన్నారు కార్మికులకు వ్యతిరేకంగా తీసుకొచ్చిన నాలుగు లేబర్ కోట్లను ఉపాధి హామీ కూలీలకు పొట్టను కొట్టే విబిజి రాంజీ చట్టాన్ని, రైతు వ్యతిరేక విత్తన చట్టం, విద్యుత్ సంస్కరణ చట్టం రద్దు చేయాలని జరిగే సమ్మెని సబండ వర్గాలు పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నేర్లకంటి వెంకటయ్య, డుత లింగయ్య, కొల్లూరు శ్రీను, వెంకటేష్, గిరి, లింగయ్య, కృష్ణ, శీను, లింగయ్య, తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**మర్రిగూడ, ఫిబ్రవరి 10: ప్రభాతవా**

ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని పిలుపునిస్తూ మర్రిగూడ మండల కేంద్రంలో సీఐటీయూ మండల కమిటీ ఆధ్వర్యంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎర్పుల యాదయ్య మాట్లాడుతూ.. దేశంలో మూడోసారి అధికారంలోకి వచ్చిన నరేంద్ర మోడీ ప్రభుత్వం కార్మికులపై తీవ్ర అన్యాయం చేస్తోందని ఆరోపించారు. కార్మికుల హక్కులను కాపాడే 29 కార్మిక చట్టాలను రద్దు చేసి, నాలుగు లేబర్ కోడ్స్ తీసుకురావడం తీవ్ర అన్యాయం అని విమర్శించారు. అలాగే విద్యుత్ సవరణ చట్టం, విత్తన బిల్లు వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ఈ ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న దేశ నలుమూలల నుంచి కార్మికులు, రైతులు, మహిళలు, మేధావులు, యువత, విద్యార్థులు ఏకమై సమ్మె సైరన్ మోగించేందుకు సిద్ధమవుతున్నారని తెలిపారు. ఈ బైక్ ర్యాలీ కార్యక్రమంలో నక్క నరసింహ, రామావత్ రాజు నాయక్, ఉరిపక్క లింగయ్య, పగిళ్ల రామచంద్రం, పోలేపల్లి రాములు, సిలువేరు మహేష్, మైలారం నరసింహ, సిల్వర్ వెంకటయ్య, బడే లక్ష్మీకాంత్, ఆవుల ముత్తయ్య, ఎడ్ల జంగయ్య, ఉరిపక్క అరవిందు, బొల్లెపల్లి మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఖాతా వివరాలు గోప్యంగా ఉంచాలి

**మర్రిగూడ, ఫిబ్రవరి 10 ప్రభాతవా**



బ్యాంకు ఖాతా వివరాలను రహస్యంగా ఉంచాలని, ఏటీఎం పిన్, మొబైల్‌కు వచ్చే ఓటీపీ వంటి వ్యక్తిగత సమాచారాన్ని ఎవరికీ చెప్పకూడదని యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మేనేజర్ విజయసింహారెడ్డి అన్నారు. మర్రిగూడ మండలం కొట్టాల గ్రామపంచాయతీలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మంగళవారం బ్యాంకింగ్ అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, సామాన్య ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకుని మోసగాళ్లు బ్యాంకు ఖాతాల్లోని సొమ్మును కాజేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఖాతాదారులు తమ బ్యాంకు ఖాతా నంబర్, ఏటీఎం పిన్, ఓటీపీ వివరాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఇతరులకు వెల్లడించరాదన్నారు. బ్యాంకు అధికారులమని చెప్పినా, ఫోన్ ద్వారా వ్యక్తిగత వివరాలు అడిగితే అవి మోసపూరిత కాల్స్‌గా గుర్తించి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రైతులు ఆర్థికంగా బలోపేతం కావడానికి ప్రభుత్వం అందిస్తున్న పంట రుణాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. అలాగే ప్రధానమంత్రి జీవన్ జ్యోతి బీమా, ప్రధానమంత్రి సురక్ష బీమా పథకాలు సామాన్యులకు ఆర్థిక భరోసాను కల్పిస్తాయని వివరించారు. ఈ కార్యక్రమంలో ఫీల్డ్ ఆఫీసర్ రిషికేష్, అసిస్టెంట్ మేనేజర్ రిషిత, కొట్టాల గ్రామ సర్పంచ్ కల్లెట్ల లింగయ్యతో పాటు గ్రామస్తులు, ఖాతాదారులు పాల్గొన్నారు.



# రేపు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అందరు పాల్గొనండి

**నకిరేకల్. ప్రభాతవార్త. ఫిబ్రవరి. 10**

నకిరేకల్ లో కా,, యానాల మల్లారెడ్డి స్మారక భవనంలో కామ్రేడ్ గజ్జరవి అధ్యక్షతన పార్టీ ప్రజాసంఘాల ముఖ్యుల సమావేశం జరిగిందిఈ సమావేశంలో దిశ। (లీ లి) న్యూ డెమోక్రసీ నకిరేకల్ డివిజన్ కార్యదర్శి అంబటి చిరంజీవి పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలపై 12వ తేదీన జరిగే సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి అని పిలుపునిచ్చారు తదాంతరం. మోడీ ప్రభుత్వం రాజ్యాంగంలో పొందుపరిచిన సమానత్వం, న్యాయం, గౌరవం అనే మానవ హక్కులను కాలరాస్తూ కార్మిక చట్టాలలో సవరణలు చేస్తూ కార్పొరేట్ ప్రయోజనాలకు అనుకూలంగా మారుస్తున్నారని విత్తన చట్టం, విద్యుత్ సవరణ చట్టం, గ్రామీణ ఉపాధి హామీ చట్టం, లేబర్ కోర్స్ పై అమెరికా తో ఇండియా చేసుకున్న స్వచ్ఛంద వాణిజ్య ఒప్పందాలను రద్దు చేయాలని ఫిబ్రవరి 12న దేశవ్యాప్తంగా కార్మిక సంఘాలు సమ్మెకు పిలుపునిచ్చాయి 29 కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కార్మిక హక్కులను కాల రాస్తున్నారు . ట్రేడ్



యూనియన్లను కార్మికులకు దూరం చేయడమే లక్ష్యంగా ఈ సవరణకు అనుకున్నారని ఇది కార్మిక వర్గానికి ఉరి తాళ్లుగా మారనున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు లేబర్ కోడ్స్ లో కార్మిక వర్గ ప్రయోజనాల కంటే యజమాన్యాల ప్రయోజనాలకి అధిక ప్రాధాన్యతను ఇచ్చారని ఇది కార్పొరేట్ కోడ్ లుగా చూడాలన్నారు. తక్షణమే లేబర్ కోడ్స్ ను రద్దు చేయాలి. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని క్రమక్రమంగా ఎత్తివేయడానికి మోడీ ప్రభుత్వం చేసే కుట్రలను ఉపాధి హామీ కూలీలు ఎదుర్కోవాలని పిలుపునిచ్చారు. కేంద్ర బడ్జెట్ లో నిధులను తగ్గించి ఉపాధి హామీ కూలీలకు 100 నుండి 120 రోజులు కు పెంచి రాష్ట్రాలు 40 శాతం ఖర్చులు భరించాలనడం అంటే మోసం చేయడమేనని అన్నారు. మార్కెట్లో ప్రజలు కొనుగోలు శక్తిని పెంచడానికి ఉపాధి హామీ కూలి దోహదపడుతుందని దీని నెత్తి వేస్తే కొనుగోలు శక్తి దిగజారి సంక్షోభం ఏర్పడుతుందని అన్నారు. దేశంలో ప్రతి పౌరుడికి ఉపాధి కల్పించవలసిన బాధ్యత ఈ ప్రభుత్వాలపై ఉండాలని అన్నారు. ఉపాదామి చట్టాన్ని నిర్వీర్యం చేసే విధానాలను మానుకోకపోతే పెద్ద ఎత్తున ఉద్యమిస్తామని హెచ్చరించారు. మరియు ఫిబ్రవరి 12న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో రైతు కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఐ ఎఫ్ టి యు జిల్లా ఉపాధ్యక్షుడు గద్దపాడి శంకర్ పి వై ఎల్ జిల్లా కార్యదర్శి మామిడోజు వెంకటేశ్వర్లు, బిసిపి జిల్లా నాయకుడు బొల్లికొండ లింగయ్య ఏఐకేఎంఎస్ జిల్లా నాయకులు బూరుగు సత్తయ్య, బి రెడ్డి సత్తిరెడ్డి, వేముల శంకర్, పుట్ట సత్తయ్య, ఏనుగు సత్తిరెడ్డి, పి వై ఎల్ జిల్లా నాయకులు పిట్టల అనిల్, చింతల ప్రభాకర్, అంబటి మహేష్, బిక్షం, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు

# ఉత్తీర్ణతా శాతాన్ని పెంపుతో కళాశాలకు మంచిపేరు

**నకిరేకల్. ప్రభాతవార్త. ఫిబ్రవరి .10**

మంగళవారం రోజు నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ అమలులో భాగంగా ఫలితాల మెరుగుదల మీద ఆక్యు ఏసీ నిర్వహించిన కార్యక్రమానికి అధ్యక్షత వహించి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధాన చార్యులు డా. బెల్లి. యాదయ్య .మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఏవిషయాన్నైనా అపరిమితంగా నేర్చుకునే సామర్థం ఉంటుందని, అభ్యసనం మీద శ్రద్ధ కనబరుస్తూ నిబద్ధతతో ప్రణాళికాబద్ధంగా విద్యార్థులందరూ చదివితే మంచి మార్కులు సాధించడంతోపాటు కళాశాలను ఫలితాల్లో టాపర్ గా నిలుపవచ్చు. తమ జీవితంలో విలువైన మూడు సంవత్సరాల కాలాన్ని డిగ్రీ కోసం వెచ్చిస్తున్న విద్యార్థులు విద్యా క్రమశిక్షణను కూడా పాటిస్తే అద్భుతమైన ఫలితాలను సాధింవచ్చునని, విద్యార్థులు సాధించే మెరుగైన ఫలితాలు విద్యార్థులకే కాకుండా కళాశాలకు నకిరేకల్ ప్రాంతానికి గుర్తింపు తెస్తాయని ప్రధానాచార్యులు అన్నారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ ఖఫలితాల మెరగుదలఖకమిటీ కన్వీనర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ తరగగతులకు హాజరవుతూ పెంపొందించుకునే నాలెడ్జ్ స్టోరేజితో పాటు సెమిస్టర్ పరీక్షల్లో మంచి సంసిద్ధతతో సక్రమంగా జవాబులు రాయడం



కూడా అంతే ముఖ్యం అన్నారు. కార్యక్రమానికి ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా. ఎం. శ్రీనివాసాచారి సంధానకర్తగా వ్యవహరించగా వైస్ ప్రిన్సిపాల్ నాగు, అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి, హరిత, మధుసూదన్ రెడ్డి, డా. శంకర్, నర్సింహాచారి, శివశంకర్, రవీందర్, ఉపేందర్ , సుభాషిణి, కార్యాలయ సిబ్బంది వెంకన్న , సుదర్శన్, కార్తీక్ విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు. ఉత్తీర్ణతా శాతాన్ని పెంపుతో కళాశాలకు మంచిపేరు "

డా. బెల్లి యాదయ్య .ప్రధాన ఆచార్యులు నకిరేకల్. ప్రభాతవార్త. ఫిబ్రవరి .10 మంగళవారం రోజు నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల లో స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ అమలులో భాగంగా ఫలితాల మెరుగుదల మీద ఆక్యు ఏసీ నిర్వహించిన కార్యక్రమానికి అధ్యక్షత వహించి ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధాన చార్యులు డా. బెల్లి. యాదయ్య .మాట్లాడుతూ ప్రతి విద్యార్థికి ఏవిషయాన్నైనా అపరిమితంగా నేర్చుకునే సామర్థం ఉంటుందని, అభ్యసనం మీద శ్రద్ధ కనబరుస్తూ నిబద్ధతతో ప్రణాళికాబద్ధంగా విద్యార్థులందరూ చదివితే మంచి మార్కులు సాధించడంతోపాటు కళాశాలను ఫలితాల్లో టాపర్ గా నిలుపవచ్చు. తమ జీవితంలో విలువైన మూడు సంవత్సరాల కాలాన్ని డిగ్రీ కోసం వెచ్చిస్తున్న విద్యార్థులు విద్యా క్రమశిక్షణను కూడా పాటిస్తే అద్భుతమైన ఫలితాలను సాధింవచ్చునని, విద్యార్థులు సాధించే మెరుగైన ఫలితాలు విద్యార్థులకే కాకుండా కళాశాలకు నకిరేకల్ ప్రాంతానికి గుర్తింపు తెస్తాయని ప్రధానాచార్యులు అన్నారు. స్టాండర్డ్ ఆపరేటింగ్ ప్రొసీజర్స్ ఖఫలితాల మెరగుదలఖకమిటీ కన్వీనర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ జి. శ్రీనివాస్ మాట్లాడుతూ తరగగతులకు హాజరవుతూ పెంపొందించుకునే నాలెడ్జ్ స్టోరేజితో పాటు సెమిస్టర్ పరీక్షల్లో మంచి సంసిద్ధతతో సక్రమంగా జవాబులు రాయడం కూడా అంతే ముఖ్యం అన్నారు. కార్యక్రమానికి ఐక్యూఏసి కోఆర్డినేటర్ డా. ఎం. శ్రీనివాసాచారి సంధానకర్తగా వ్యవహరించగా వైస్ ప్రిన్సిపాల్ నాగు, అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి, హరిత, మధుసూదన్ రెడ్డి, డా. శంకర్, నర్సింహాచారి, శివశంకర్, రవీందర్, ఉపేందర్ , సుభాషిణి, కార్యాలయ సిబ్బంది వెంకన్న , సుదర్శన్, కార్తీక్ విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

# చిట్యాల మున్సిపల్ పోలింగ్‌కు ఏర్పాట్లు

**చిట్యాల, ఫిబ్రవరి 10, ప్రభాతవార్త**

చిట్యాల మున్సిపాలిటీలో బుధవారం నిర్వహించనున్న మున్సిపల్ పాలకవర్గ ఎన్నికలకు అధికారులు పకడ్బందీ ఏర్పాట్లు పూర్తి చేశారు. ఇప్పటికే ఎన్నికల నిర్వహణపై పీఓలు, ఏపీఓలకు శిక్షణ పూర్తిచేయగా, మంగళవారం నాటికి ఎన్నికల విధుల్లో పాల్గొనే సిబ్బంది ఆయా పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. ఎన్నికల సిబ్బంది కేటాయింపు చిట్యాలలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన డీఆర్సీ సెంటర్‌లో ఎన్నికల సిబ్బందికి అవసరమైన ఎన్నికల సామగ్రి, బ్యాలెట్ బాక్సులను అధికారులు పంపిణీ చేశారు. చిట్యాల




మున్సిపాలిటీలో మొత్తం 24 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా, వీటికి 24 మంది ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 20 మంది అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్లు, 72 మంది పోలింగ్ అధికారులు, 12 మంది ఇతర ఎన్నికల అధికారులు, 30 మంది అత్యవసర సేవల అధికారులను నియమించారు. ఎన్నికల బందోబస్తు కోసం డీఎస్పీ, ఇద్దరు సీఐలు, ఎనిమిది మంది ఎస్సైలు సహా సుమారు వంద మంది పోలీసు సిబ్బందిని నియమించారు. మున్సిపాలిటీలో 13 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను అధికారులు గుర్తించారు. పోలింగ్ కేంద్రాల్లో మౌలిక వసతు లను కల్పించారు. చిట్యాల ఎంపీడీఓ కార్యాలయంలోని డీఆర్సీ సెంటర్‌తో పాటు పలు పోలింగ్ కేంద్రాలను జిల్లా ఎన్నికల పరిశీలకుడు రమేష్ పరిశీలించారు. ఏర్పాట్లపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, మున్సిపల్ ఎన్నికలను ఎలాంటి తప్పిదాలకు తావులేకుండా పారదర్శకంగా నిర్వహించాలని ఎన్నికల సిబ్బందికి సూచించారు. ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ డి. శ్రీను, మాస్టర్ ట్రైనర్ సుధాకర్ రెడ్డి తదితర ఎన్నికల అధికారులు ఉన్నారు.




## మున్సిపల్ ఎన్నికలకు అంతా సిద్ధం

**చిట్యాల, ఫిబ్రవరి 10, ప్రభాతవా**



నేడు జరగనున్న మున్సిపల్ ఎన్నికలకు అంతా సిద్ధం చేసినట్టు ఎన్నికల పర్యవేక్షకుడు రమేష్ తెలిపారు . స్థానిక ఎంపీడీవో కార్యాలయం లో డిస్ట్రిబ్యూషన్ సెంటర్, పోలింగ్ స్టేషన్ ను తనిఖీ చేసి ఏర్పాట్లపై సంతృప్తిని వ్యక్తం చేశారు. పోలింగ్ స్టేషన్లో ఉన్న పోలింగ్ సిబ్బందిని అన్ని సౌకర్యాలు ఉన్నావా అని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ దండు శ్రీను, ట్రైనర్ సుధాకర్ రెడ్డి, మున్సిపల్ సిబ్బంది పోలింగ్ సిబ్బంది ఉన్నారు.

## ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన

**నార్కెట్ పల్లి ప్రభాత వార్త ఫిబ్రవరి 10**



నార్కెట్పల్లి మండలంలోని ఇందిరమ్మ ఇల్లు డబల్ బెడ్ రూమ్ ఇండ్లను అధికారులు పరిశీలించారు. మండలంలోని జువ్విగూడెం లోని ఇందిరమ్మ ఇళ్లను, దాసరిగూడెం, ఎల్లారెడ్డిగూడెం గ్రామపంచాయితీ పరిధి లోని డబుల్ బెదురూమ్ ఇండ్లను మంగళవారం హౌసింగ్ ఎండి వి. పి. గౌతమ్, పి డి రాజకుమార్ తో కలిసి పరిశీలించారు. పనులను త్వరితగతిన పూర్తి చేయాలని సంబంధిత అధికారులకు సూచించారు. వీరి వెంట ఎంపీడీవో ఉమేష్, ఎంపిఓ సుధాకర్, స్థానిక సర్పంచ్ చింత అనిల్ కుమార్, ఆయా గ్రామాల సర్పంచులు, నాయకులు హౌసింగ్ ఏఈ ఇందు, పంచాయతీ కార్యదర్శి తదితరులు ఉన్నారు.

## విద్యార్థులకు ఉచిత వైద్య శిబిరం



**నార్కెట్ పల్లి ప్రభాత వార్త ఫిబ్రవరి 10**

నార్కెట్పల్లి లోని కామినేని వైద్య కళాశాల ఆధ్వర్యంలో తెలంగాణ సోషల్ వెల్ఫేర్ మహిళా డిగ్రీ కాలేజ్ చెర్లపల్లి నందు డిగ్రీ విద్యార్థులందరికీ ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో జనరల్ మెడిసిన్, గైనకాలజీ, ఈఎన్టీ, డెంటల్, ఆప్తమాలజీ, శాఖలకు సంబంధించిన వైద్యులు విద్యార్థులను పరీక్షించారు. ఆరోగ్యం పట్ల తగు జాగ్రత్తలు తీసుకోవాలని సలహాలు, సూచనలు, అవసరమైన వారికి మందులు అందజేశారు. కార్యక్రమంలో సంబంధించిన వైద్య అధికారులు, వైద్యులు, కళాశాల అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# విజిలెన్స్ దాడులు.... చిల్లేపల్లి రేషన్ డీలర్ పై 6 ఏ కేసు నమోదు

**నేరేడుచర్ల ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

నేరేడుచర్ల మండలంలోని పలు రేషన్ దుకాణాలలో మంగళవారంవిజిలెన్స్, ఎన్‌ఫోర్స్ మెంట్ పౌరసరఫరాశాఖల అధికారులు సంయుక్త దాడులు నిర్వహించి చిల్లెపల్లి రేషన్ డీలర్‌పై 6ఏకేసు నమోదు



చేశారు,విజిలెన్స్ ఎన్‌ఫోర్స్ మెంట్ నల్లగొండ విభాగం సీఐ శ్రీ దశరథ , పౌరసరఫరాల శాఖ రివెన్యూ ఇన్‌స్పెక్టర్ ప్రమోద్ కలిసి తనిఖీలు నిర్వహించగా చిల్లె పెల్లి రేషన్ డీలర్ రవి గుప్తా రేషన్ షాప్ లో ఉన్న నిల్వలను పరిశీలించగాపుస్తకాల ప్రకారం 46.96 క్వింటాళ్ల బియ్యం ఉండాల్సి ఉండగా, 36.67 క్వింటాళ్ల బియ్యం మాత్రమే నిల్వ ఉన్నాయని, 10.29 క్వింటాళ్ల బియ్యం తక్కువగా ఉండడంతోఈసీ యాక్ట్ ప్రకారం సెక్షన్ 6ఏ కింద కేసు నమోదు చేసినట్లు, ఈ రేషన్ షాపు ను నేరేడుచర్లలోని పోతుగంటి కరుణకు ఇన్ చార్జి బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు,సోమారం బొడలదిన్న గ్రామాల్లోని రేషన్ దుకాణాలను కూడా సంయుక్తంగా తనిఖీ లు చేపట్టగా రికార్డులు సక్రమంగా ఉన్నట్లు వెల్లడించారు

# ఈనెల 12న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

**నేరేడుచర్ల ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

కార్మికుల హక్కుల రక్షణకై ఈనెల 12న నిర్వహించే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిఐటియు మండల కన్వీనర్ నీల రామ్మూర్తి కోరారు, పోరాడి సాధించుకున్న 27 చట్టాలను రద్దుచేసి కార్పొరేట్లకు అనుకూలమైన నాలుగు లేబర్ కోడు లు తెచ్చిందని దానివల్ల నా కార్మికునికి పని భారం పెరుగుతుందని కార్మికులకు అన్యాయం జరిగిన ప్రశ్నించే హక్కు లేదని సంఘం పెట్టుకునే హక్కు లేదని కార్మికులను శ్రమ దోపిడీ చేసి బానిసత్వంలోకి నెట్టే నాలుగు లేబర్ కోడలు రద్దు చేయాలని దేశవ్యాప్తంగా ఆల్ ట్రేడ్ యూనియన్ ఫిబ్రవరి 12న సమ్మెకు



పిలుపునిచ్చాయని తెలిపారు, నేరేడుచర్ల మండలంలో అన్ని కార్మిక సంఘాలు ఆశాలు అంగన్వాడీలు మధ్యాహ్న భోజన కార్మికులు గ్రామపంచాయతీ కార్మికులు మున్సిపల్ కార్మికులు ఆటో యూనియన్ కార్మికులు భవన నిర్మాణ కార్మిక సంఘం అన్ని కార్మిక సంఘాలు సార్వత్రిక సమ్మెలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు

# ఘనంగా హనుమాన్ చాలిసా పారాయణములు

**మేళ్ళచెరువు ఫిబ్రవరి 10ప్రభాతవార్త**

స్థానిక శ్రీపంచముఖ ఆంజనేయస్వామి ఆలయంలో, శ్రీగోదాభూనీలసమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయములో, శ్రీనగర్ కాలనీలో గల శ్రీదేవిభూదేవి సమేత శ్రీకళ్యాణవెంకటేశ్వరస్వామి ఆలయంలో మంగళవారం సందర్భముగా హనుమాన్ చాలిసా పారాయణములు, తమలపాకులతో అర్చనలు, అభిషేకములు, కుంకుమార్చనలు, హారతులు, దైవనామస్మరన భజనలు, గుడిసేవలు, విశేష అర్చనలు, ఆరాధనలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమాలలో శెట్టి రాజకుమార్, సుధర్శనం ప్రసాదాచార్యులు, మోహనకృష్ణ మాచార్యులు, నల్లాన్ చక్రవర్తుల వెంకటప్రసాదా చార్యులు, చెట్లూరి వాసుదేవాచార్యులు, భట్టర్ శేషు, అధికసంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.



# పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు అందరూ సహకరించాలి ఆర్డిఓ వీ శ్రీనివాసులు

**హుజూర్ నగర్ టౌన్, ఫిబ్రవరి 10, ప్రభాత వార్త :**

హుజూర్ నగర్ మున్సిపాలిటీలో మున్సి పాలిటీకి 2 వ సాధారణ మున్సిపల్ ఎన్నికలు ప్రశాంతంగా, పారదర్శ కంగా నిర్వహించేందుకు పోలింగ్ అధికారులు, సిబ్బంది, రాజకీయ పార్టీలు ఓటర్లు సహకరించాలని ఆర్డిఓ వీ శ్రీనివాసులు అన్నారు. మంగళవారం మార్కెట్ యార్డులో మున్సిపల్ ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేసిన కార్యక్రమంలో భాగంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల కోసం అన్ని రకాల ఏర్పాట్లు




పూర్తి చేయటం జరిగిందని , అధికారులు వారికి కేటాయించిన బాధ్యతలను సక్రమంగా నిర్వర్తించి మున్సిపల్ ఎన్నిక పూర్తి చేయాలన్నా రు. మున్సిపాలిటీలో 28 వార్డులలో మూడవ వార్డు ఏకగ్రీవం కాగా, మిగిలిన 27 వార్డులలో 111 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నట్లు తెలిపారు. 27 వార్డుల ఎన్నికల కోసం 17 చోట్ల 54 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. అడిషనల్ ఎస్పీ రవీందర్ రెడ్డి మాట్లాడు తూ ఓటర్లు ప్రశాంతంగా వారికి కేటాయించిన పోలింగ్ కేంద్రాల్లో ఓటు వేయాలని సూచించా రు. ఎన్నికల్లో ఓటు వేసే ఓటర్లు ఎలాంటి ప్రలోభాలకు లోను కావద్దని తెలిపారు ఎన్నికల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటన లు జరగకుండా పటిష్ట వంతమైన ఐదు అంచెల బందోబస్తు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ప్రతి పోలింగ్ స్టేషన్ వద్ద పటిష్టమైన వందోబస్తు ఉంటుందని ఎన్నికల అధికారులకు ఏదైనా ఇబ్బందులు తలెత్తితే వారి దృష్టికి తీసుకురావా లన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ ఎన్నికల అధికారి, మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, సిఐ జి చరమందరాజు, తహసిల్దార్ బండ కవిత, ఎంపీడీవో లావ ణ్య, ఎన్నికల పరిశీలకులు, ఇతర ఎన్నికల అధికారులు పాల్గొన్నారు

# గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలి

**చింతలపాలెం ( ప్రభాతవార్త) ఫిబ్రవరి 10:**

గ్రామీణ ప్రాంతాల ప్రజలు ఉచిత వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ వైద్యులు అన్నారు. మంగళవారం మండలంలోని వజినే పల్లి గ్రామంలో మేళ్లచెరువు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో



ఉచిత ఛాతి ఎక్రే శిబిరంను నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 66 మందికి చాతీ ఎక్స్ రే తీశారు. గ్రామీణ ప్రాంతాల్లో పేద ప్రజలకు మెరుగైన వైద్యం అందించడమే లక్ష్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొండపల్లి సుందర్రావు, ఉప సర్పంచ్ హరీష్, డిఆర్టిబి కోఆర్డినేటర్ బడుగు ప్రసాద్ రావు, డీఈవో మాధవరెడ్డి, సీనియర్ ట్రీట్మెంట్ సూపర్వైజర్ బందెల రాములు, రాజ్ కుమార్, ఎం ఎల్ హెచ్ పి లు లక్ష్మీ ప్రసన్న, ఆశ, విజయ, ఏఎన్ఎం సింధుజ, ఆశా కార్యకర్తలు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# బాధిత కుటుంబానికి సాయం అందజేత

**హుజూర్ నగర్ రూరల్, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:**

మండలంలోని బూరుగడ్డ గ్రామం లో ఇటీవల అనారోగ్యంతో మరణించిన చింత లక్ష్మమ్మ కుటుంబ సభ్యులను బిఆర్ఎస్ నాయకులు మంగళవారం పరామర్శించి ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.అనంతరంలక్ష్మమ్మ కుటుంబ సభ్యులకు బిఆర్ఎస్ నాయకులు షేక్ అలీ 50 కేజీల బియ్యం , యూత్ లీడర్ కీర్తి వీరబాబు 50 కేజీల బియ్యం బాధితుల కుటుంబ సభ్యులకు అందచేశారు.ఈ కార్యక్రమంలో నందిగామ చిన్న రాములు , మాడుగుల పరశురాం, సోమగాని నరసింహ, సురభి శివ, తాళ్ల వెంకటేష్, సుదగాని వినోద్, చీమట వినోద్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# లక్ష్మమ్మ కుటుంబానికి అండగా ఉంటాం

**హుజూర్ నగర్ రూరల్, ఫిబ్రవరి10, ప్రభాతవార్త:**

హుజూర్ నగర్ మండలంలోని బూరుగడ్డ గ్రామానికి చెందిన చింత లక్ష్మమ్మ కుటుంబ సభ్యులను గ్రామ సర్పంచ్ యరగాని రాధ నాగరాజు మంగళవారం పరామర్శించారు. ఇటీవల అనారోగ్య కారణాలతో మరణించిన



చింత లక్ష్మమ్మ చిత్రపటానికి నివాళులు అర్పించి వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతిని తెలిపి అండగా ఉంటామన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గడ్డం నాగయ్య,గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యరగాని భిక్షం,వేణుగోపాల స్వామి ఆలయ మాజీ చైర్మన్ యరగాని గురవయ్య, వార్డు మెంబర్లు మేరిగ వెంకటరమణ కనకరాజు, యరగాని లక్ష్మీ సైదులు, సోమగాని ఉపేంద్ర నాగరాజు, ఉత్తమ్ సోషల్ మీడియా తోట వీరబాబు , యరగాని మట్టపల్లి , గువ్వల నాగేంద్ర ,మండవ ఉపేందర్ ,మాడుగుల శేఖర్ ,వేముల నరసింహారావు ,యరగాని సతీష్ ,వేముల నాగరాజు, తాళ్ళ సురేష్,పిట్టల నాగరాజు, కీర్తి ప్రసాద్, చింత తిరుపతి పాల్గొన్నారు.

# అల్ఫోర్స్ లో వీడ్కోలు వేడుకలు

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**

విద్యార్థులు తరగతి గదిలో నేర్చుకున్న విషయాలను సమగ్రంగా సాధన చేసి ఏర్పరచుకున్నటువంటి లక్ష్యాలను సాధించి తల్లిదండ్రుల యొక్క కీర్తి ప్రతిష్టలను రెట్టింపు చేయాలని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి.నరేందర్ రెడ్డి అన్నారు.మంగళవారం కరీంనగర్ శివారులోని ఒక ప్రైవేట్ వేడుక మందిరంలో కొత్తపల్లిలోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలకు చెందినటువంటి 10వ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు క్రమశిక్షణ పాటించడమే కాకుండా అమలుపరచాలన్నారు.తల్లిదండ్రులు కూడా వారి పిల్లలకు అన్ని విధాలుగా ప్రోత్సాహం అందించాలన్నారు. ఆ ప్రోత్సాహంతో వారు ఏర్పరచుకున్నటువంటి లక్ష్యాలను చాలా సులభంగా చేదించగలుగుతారని అభిప్రాయపడ్డారు. 10వ తరగతి పరీక్షల్లో జాతీయస్థాయిలో ప్రతిభను చాటి అత్యుత్తమ మార్కులను సాధించాలని ఆకాంక్షించారు. జాతీయ స్థాయిలో ప్రతిష్టాత్మకంగా నిర్వహించేటువంటి పరీక్షల్లో ప్రతిభ చాటిన వారికి చాలా అవకాశాలు ఉంటాయని,ఉపకార వేతనాలను సైతం మ పొందవచ్చని చెప్పారు.వేడుకలలో భాగంగా విద్యార్థుల ప్రదర్శించినటువంటి పలు నృత్య ప్రదర్శనలు, నాటికలు, ముఖ్యంగా బడిపంతులు గొప్ప పంతులు నాటిక అత్యంతం ఆకట్టుకున్నది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నాం

# పారమితలో అంబరాన్నంటిన వీడ్కోలు సంబరాలు

**కరీంనగర్ కల్చరల్,ప్రభాతవార్త:**

కరీంనగర్ పద్మనగర్ పారమిత హెరిటేజ్ సి.బి.యస్.ఈ. స్కూల్‌లో పదవ తరగతి విద్యార్థుల కోసం నిర్వహించిన "మైత్రేయ" వీడ్కోలు సంబరాలు అంబరాన్నంటాయి. పారమిత విద్యా సంస్థల చైర్మన్ డా.ప్రసాద్ రావు జ్యోతి ప్రజ్వలన చేసి వీడ్కోలు కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. భారతీయ సంప్రదాయం ప్రకారం వెలిగించిన ఆ దీపం, విద్యార్థులు భవిష్యత్తు కూడా అంతే ఉజ్వలంగా ఉన్నతస్థాయిలో ముందుకువెళ్లాలని ఆకాంక్షించారు.ఈ సందర్భంగా ఆయన విద్యార్థులను ఉద్దే శించి ప్రసంగిస్తూ కేవలం పుస్తక జ్ఞానం, మార్కులే జీవితం కాదన్నారు. విద్యార్థులు తమ వ్యక్తిత్వాన్ని కూడా ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని సూచిం చారు. గత 11 సంవత్సరాలుగా పారమితలో విద్యనభ్యసించిన విద్యా ర్థులు.. నైతిక విలువలు, స్వీయ క్రమశిక్షణ,



## రాష్ట్రస్థాయి జూడో టోర్నమెంట్ ఎంపికైన మాంటిస్సోరి విద్యార్థులు

**బీబీనగర్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:**

భువనగిరి జిల్లా కేంద్రంలో జరిగిన సీఎం కప్ జూడో టోర్నమెంట్ లో బీబీనగర్ పట్టణానికి చెందిన మాంటిస్సో రి హై స్కూల్ విద్యార్థులు అద్భుత ప్రతిభ కనబరిచి బంగారు పథకాలు సాధించి రాష్ట్రస్థాయి జూడో టోర్నమెంట్ ఎంపికయ్యారు. స్కూలుకు చెందిన విద్యార్థులు పి. సత్య, అఫ్రా బేగం,హేబా, అభినందన, మాన్విత్, రక్షి త్ గౌడ్ లు గోల్డ్ మెడల్ సాధించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులను కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు గోలి పింగల్ రెడ్డి, జిల్లా క్రీడలు యువజన సంక్షేమ శాఖ అధికారి ధనంజనేయులు, మాజీ కోఆప్షన్ సభ్యులు ఎండి. అక్బర్, పింగల్ అన్న సేవాదళ్ అధ్యక్షులు ఎండి మోహిన్ లు అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి విజయాలు సాధించి రాష్ట్ర, జాతీయ స్థాయిలో ఖ్యాతిని పెంచాలని ఆకాంక్షి ంచారు. ఈ కార్యక్రమంలో జిల్లా జూడో సంఘం అధ్యక్షులు



దేవులపల్లి బ్రహ్మం, ఆకుల సాయికుమార్,జూడో అసోసియేషన్ వైస్ ప్రెసిడెంట్ కోటేశ్వర్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లహరిచంద్ర, ప్రిన్సిపాల్ రాజ్యలక్షి శ్రీ భట్టాచార్య, జూడో సఘం కార్యనిర్వాక సభ్యులు షేక్ పర్వేజ్, ప్రధాన కార్యదర్శి షేక్ సోహల్, వైస్ చైర్మన్ మంచాల రాకేష్, ఆ టెక్నికల్ చైర్మన్ గుమ్ముల రాజశేఖర్, కోచ్ లు జి. నిఖీత, సుమంత్, రితిక్ సాగర్, అభిషేక్, హర్షిత్, ఆకాంక్ష, దుర్గా భవాని, వంశీ, సౌజన్య, వర్షిత్,జూడో సంఘం సభ్యులు, క్రీడాకారులు పాల్గొన్నారు.




## సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలి

**బీబీనగర్, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:**




ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన పెంచుకోవాలని ఆర్ బి ఐ ఏజీఎం లక్షి శ్రీ శ్రావ్య అన్నారు. మండల కేంద్రంలో మంగళవారం రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు ఆర్థిక అక్షరాస్యత వారోత్స వాల సందర్భంగా " కేవైసీ సురక్షి త బ్యాంకింగ్ మీ మొదటి అడుగు" అనే అంశంపై వాక్ థాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మహిళ సంఘాల సభ్యులు, ప్రజలు సైబర్ నేరాలతో పాటు కేవైసీ ప్రాముఖ్యతపై అవగాహన పెంచుకోవాలని తెలిపారు. పట్టణ కేంద్రంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంక్ మేనేజర్ కే. శివ రామ కృష్ణ, ఎంపీడీఓ శ్రీనివాస్ రెడ్డి, సెర్ఫ్ డిపిఎం ఫైనాన్స్ వెంకటేశం, బీబీనగర్ ఏపీఎం మీనా, సీసీలు శ్రీలత ,నర్మద,సమత, సిబిఓ ఆడిటర్ మాధవి,యం.స్ అధ్యక్షురాలు ప్రజావాణి,పంచాయతీ కార్యదర్శి జాకీరోద్దిన్, యం.స్ అకౌంటెంట్ ,వివోఏలు,వివిధ బ్యాంకుల బ్రాంచ్ మేనేజర్ లు, ఎఫ్ ఎల్ కౌన్సె లర్లు, మహిళా సంఘాల సభ్యులు పాల్గొన్నారు.

## రేపే మున్సిపల్ పోలింగ్

**యంత్రాంగం అప్రమత్తం**

**!ప్రశాంతంగా, పకడ్బందీగా పోలింగ్ జరగాలి**



**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త**

:మున్సి పల్ ఎన్నికల పోలింగ్‌ను ప్రశాంతంగా, సజావుగా, ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా నిర్వహించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంత రావు అధికారులను ఆదేశించారు. ఈ నెల 11న జరగనున్న పోలింగ్ నేపథ్యంలో జిల్లా యంత్రాంగం పూర్తిగా అప్రమత్తమైందని తెలిపారు. మంగళవారం చౌటుప్పల్, పోచంపల్లి మున్సి పాలిటీల్లో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను కలెక్టర్ ఆకస్మికంగా పరిశీలించారు. పోలింగ్ నిర్వహణ కోసం సిబ్బందికి అందిస్తున్న ఎన్నికల సామాగ్రి పంపిణీ ప్రక్రియ, భోజన ఏర్పాట్లు, మోలిక వసతులను స్వయంగా పరిశీలించి అధికారులకు కీలక సూచనలు చేశారు. పోలింగ్ సిబ్బందికి తగిన లైటింగ్, త్రాగునీరు, లంచ్, డిన్నర్ తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని ఆదేశించారు. బ్యాలెట్ బాక్సు లు, బ్యాలెట్ పేపర్లు సక్రమంగా ఉన్నాయా లేదా సిబ్బంది ముందుగానే పరిశీలించుకోవాలని, అనంతరం ఎస్కార్ట్ వాహనాల ద్వారా పోలింగ్ కేంద్రాలకు తరలించాలని సూచించారు. జిల్లాలోని ఆరు మున్సి పాలిటీల్లో పోలింగ్ నిర్వహణకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని కలెక్టర్ స్పష్టం చేశారు. పోలింగ్ సిబ్బంది డిస్ట్రిబ్యూషన్ కేంద్రంలోనే సామాగ్రిని పరిశీలించి జాగ్రత్తగా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. బుధవారం ఉదయం 7 గంటలకు పోలింగ్ ప్రారంభం కానుండగా, ఈ రోజు రాత్రికల్లా అన్ని పోలింగ్ కేంద్రాల్లో ఏర్పాట్లు పూర్తిచేయాలని ఆదేశించారు. ఓటర్లు ఉదయమే పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. ఈ మున్సి పల్ ఎన్నికల్లో జిల్లాలో 100 శాతం ఓటింగ్ నమోదు కావాలి అని కలెక్టర్ ఆకాంక్ష వ్యక్తం చేశారు. ప్రతి పోలింగ్ స్టేషన్‌లో జరుగుతున్న పోలింగ్ ప్రక్రియను నిశితంగా పర్యవేక్షి ంచాలని, ఎలాంటి సమస్యలు తలెత్తినా వెంటనే ఉన్నతాధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. ఈ తనిఖీల్లో మున్సి పల్ కమిషనర్లు, తహసీల్దార్లు తదితర అధికారులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ నిధులు తక్షణమే విడుదల చేయాలి



**రామన్నపేట,, ఫిబ్రవరి 10ప్రభాతవార్త**

కార్పొరేషన్ కు 12 వేల కోట్ల రూపాయల నిధులు మంజూరు చేయాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కూరెళ్ల రమేష్ మాదిగ, జిల్లా ప్రధాన కార్యదర్శి బొట్ల శ్రీనివాస్ మాదిగ ఓట్ల శ్రీనివాస్ మాదిగ లుడిమాండ్ చేశారు. మంగళవారం ఎమ్మార్పీఎస్ మండల ముఖ్య కార్యకర్తల సమీక్షా సమావేశంలో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వాలు ఎస్సీ సబ్ ప్లాంట్ నిధులను ఎస్సీ ల అభివృద్ధికి కేటాయించకుండా కాళేశ్వరం ,మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ పనులకు నిధులు మళ్లించి ఆ నిధులను దుర్వినియోగం చేసి మాదిగ మాదిగ ఉపకులాలకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రస్తుత ప్రభుత్వాలు గుర్తుచేసుకొని మాదిగ ఎస్సీ కార్పొరేషన్ నిధులను వారికి కేటాయించి దళితులను ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అలాగే రాబోయే రాష్ట్ర బడ్జెట్ సమావేశాల్లో విద్యకు 30 శాతం నిధులు కేటాయించి ప్రభుత్వ పాఠశాలలు మూసివేయకుండా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా సీనియర్ నాయకులు మేకల సంపత్, కొండగట్టు శంకరయ్య, గట్టు లింగయ్య, మేడి నర్సిం గరావు తదితరులు పాల్గొన్నారు.

## వ్యవసాయ రంగాన్ని అమెరికాకు తాకట్టు పెడుతున్న బీజేపీ సర్కార్

**రామన్నపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

చీకటి వాణిజ్య ఒప్పందం కుదుర్చుకొని భారత వ్యవసాయరంగాన్ని మోడీ ప్రభుత్వం ట్రంపుకు తాకట్టు పెడుతుందని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేక అశోక్ రెడ్డి, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు జల్లెల పెంటయ్య ఆరోపించారు. మంగళవారం సిపిఎం మండల కమిటి ఆధ్వర్యంలో అమెరికతో భారత్ వాణిజ్య ఒప్పందాన్ని నిరసిస్తూ స్థానిక సుభాష్ సెంటర్ లో మోడీ దిష్టి బొమ్మ దగ్ధం చేసి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మధ్యంతర ట్రేడ్ డీల్ మూలంగా ఉత్పత్తులపై డ్యూటీ తగ్గింపు, సొయాబీన్, మొక్కజొన్న రైతులకు గడ్డు కాలమే అని అన్నారు. 500 బిలియన్ డాలర్ల వ్యాపారం పేరిట దేశ సార్వాభౌమాత్వాన్ని అమెరికాకు తాకట్టు పెట్టె ప్రయత్నం జరుగుతుందని, తక్కువ ధరలకు చమురు ఇస్తున్నా కొనుగోళ్ళను ఆపివేయడం దుర్మార్గమైన చర్యని విమర్శించారు. దేశంలోకి వచ్చే వస్తువులపై సుంకాలను తగ్గించి భారత కార్మికులు, రైతులు, వ్యవసాయ కార్మికుల జీవితాన్ని ప్రశ్నర్ధకం చేస్తుందన్నారు. ఢిల్లీ రైతు పోరాటంలో మోడీ చేసిన హామీలను తుంగలో తొక్కి దేశ ప్రజలను మోసం చేస్తున్నారని, ఎరువుల మీద సబ్సి డీలు తగ్గించి



ధరలు పెంచుతున్న విషయాన్ని ప్రజలు గమనిస్తున్నారని గుర్తు చేశారు. స్వదేశి జపం చేసే కేంద్ర బీజేపీ ప్రభుత్వం విదేశాలకు మోకరిళ్ళుతుందని, వీటికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, జిల్లా కమిటి సభ్యుడు బల్గురి అంజయ్య, మండల కార్యదర్శి వర్గ సభ్యుడలు బోయిని ఆనంద్, కందుల హనుమతు, మండల నాయకులు గన్నేబోయిన విజయభాస్కర్, నీల అయిలయ్య, ఆవనగంటి నగేష్, గంటెపాక శివ కుమార్, మునికుంట్ల లెనిన్, శానగొండ రాము, బడుగు రమేష్, అంబటి సురేందర్ రెడ్డి, నకిరేకంటి సురేష్, గాదె కృష్ణ, తుర్కపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశవ్యాపిత సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

**సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి**

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:**

కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కూలీల, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 12న నిర్వహిస్తున్న దేశవ్యాపిత " సార్వత్రిక సమ్మె " లో పరిశ్రమలు బందు చేసి కార్మికులు, పేదలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం మోడీ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక కార్యకలాపాలపై కరపత్రాలు, పంచుతూ పలు ఫ్యాక్టరీలలో కార్మికులకు అవగాహన కల్పిస్తూ ప్రతి ఒక్కరూ స్వచ్ఛందంగా పాల్గొని సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు దాసరి పండు, మాయ కృష్ణ, లావుడియా రాజు, ఈర్ల రాహుల్ పాల్గొన్నారు.

## మత్తు పదార్థాలకు బానిసై జీవితాలను నాశనం చేసుకోవద్దు

**భువనగిరి రూరల్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త :**

యాదాద్రి భువనగిరి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ, జిల్లా ప్రొహిబిషన్,ఎక్సై జ్ శాఖ, బార్ సోసియేషన్ ల ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మత్తు పదార్థాల పట్ల అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి మాధవి లత మాట్లాడుతూ మత్తుపదార్థాలకు బానిసలు అయి తమ జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు. మత్తుపదార్థాల నిషేధ చట్టం పగడ్బందీగా అమలు అవుతుందని, సంఘంలోని ప్రతి ఒక్కరు మత్తు పానియాల నిషేధంలో బాధ్యతగా వ్యవహరించాలని కోరారు. జిల్లా ప్రొహిబిషన్ అండ్ ఎక్సై జ్ సూపరిండెంట్ విష్ణుమూర్తి మాట్లాడుతూ జిల్లాలో మత్తుపదార్థాల నిషేధానికి తీవ్రమైన కృషి చేస్తూ అవగాహన కలిగిస్తున్నామని అయినప్పటికీ మత్తు పదార్థాల వాడకం చాప క్రింద నీరులాగ విస్తరిస్తుందని వ్యాపారులు అనేక రకాలుగా మభ్యపెడుతున్నారని అన్నారు. మత్తు పదార్థాల నేరాల పట్ల విద్యార్థిని, విద్యార్థులు అవగాహనతో ఉండాలని, చెడు అలవాట్లకు లోనైతే భవిష్యత్తుతోపాటు వారి తల్లిదండ్రులు పెట్టుకున్న ఆశలను నెరవేర్చలేరని తెలిపారు. ఎవరైనా బాధితులు ఉంటే న్యాయ సేవా సంస్థను ఆశ్రయించవచ్చని, టోల్ ఫ్రీ నెంబర్ 15100 ద్వారా సంప్రదించి సరైన న్యాయ సహాయం పొందవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీహరి, ఉపాధ్యక్షులు పెంట రమేష్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సి ల్ బొమ్మ వెంకటేష్, కళాశాల ప్రిన్సి పల్ వెంకటేశ్వర్లు, ప్రొహిబిషన్ అండ్ ఎక్సై జ్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు రాధాకృష్ణ, దీపిక, వేణుకుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ ఇన్చార్జి ఉపేందర్, లెక్చరర్లు, విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల విధుల్లో సిబ్బంది పూర్తి అప్రమత్తతతో విధులు నిర్వర్తించాలి

..జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

మిర్యాలగూడ ఫిబ్రవరి 10:

మున్సిపల్ ఎన్నికలు శాంతియుతంగా, స్వేచ్ఛాయుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పోలీస్ సిబ్బంది పూర్తి అప్రమత్తతో పనిచేయాలని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్పష్టం చేశారు. మంగళవారం మిర్యాలగూడ పట్టణంలో మునిసిపల్ ఎన్నికల డీఆర్సీలో పోలీస్ అధికారుల, సిబ్బంది సమావేశంలో జిల్లా ఎస్పీ పాల్గొని, మున్సిపల్ ఎన్నికల భద్రతా ఏర్పాట్లపై సమగ్రంగా సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణలో పోలీస్ సిబ్బంది పాత్ర అత్యంత కీలకమని పేర్కొంటూ, ప్రతి అధికారి, సిబ్బంది బాధ్యతాయుతంగా విధులు నిర్వర్తించాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో శాంతిభద్రతల పరిరక్షణే ప్రధాన లక్ష్యమన్నారు. ఎన్నికల నిబంధనలు ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా పాటించాల్సి ఉంటుందని, ఉల్లంఘించిన వారిపై ఎలాంటి మినహాయింపు లేకుండా కఠిన చర్యలు



తీసుకుంటామని హెచ్చరించారు. ఎన్నికల ప్రక్రియ మొత్తం ప్రశాంతంగా సాగేలా పోలీస్ శాఖ నిరంతర పర్యవేక్షణ చేపడుతుందన్నారు. పోలింగ్‌కు ముందు, పోలింగ్ రోజున సున్నిత ప్రాంతాలు, సమస్యాత్మక ప్రాంతాలు, పోలింగ్ కేంద్రాల పరిసరాల్లో ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ ఎం.రమేష్, డీఎస్పీ రాజశేఖర్ రాజు, ఇన్స్పెక్టర్లు లు నాగభూషణరావు, జె.సోమ నర్సయ్య, పిఎన్డి.ప్రసాద్, ఎస్సైలు రాంబాబు, సైదిరెడ్డి, బిక్షమయ్య, ట్రాఫిక్ ఎస్ఐ చల్లా శ్రీనివాస్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా అంబటి జన్మదిన వేడుకలు

మిర్యాలగూడ, ఫిబ్రవరి 10. ప్రభాతవార్త:.



ఐ ఎన్ టి యు సి జిల్లా అధ్యక్షులు అంబటి సోమయ్య జన్మదినాన్ని మంగళవారం స్థానిక ఐఎన్టియుసి కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్, డిసిసి అధ్యక్షులు పున్నా కైలాస్ నేత, పిసిసి ప్రతినిధి చిరుమర్రి కృష్ణయ్య, ఎస్సీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షులు మాడుగుల శ్రీనివాస్, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు తాళ్లపల్లి రవి తదితరుల సమక్షంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఆయనను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ నరేందర్, సర్పంచ్ బెజ్జం సాయి, ఐ ఎన్ టి యు సి జిల్లా చీఫ్ వైస్ ప్రెసిడెంట్ పరికె వెంకటేశ్వర్లు, సంఘం జిల్లా కార్యదర్శి సైదాచారి, ఆంజనేయులు, రవి, కాంగ్రెస్ నాయకులు రాజేందర్ రెడ్డి, వెంకన్న, రాములు, నాగేందర్ తదితరులు పాల్గొన్నారు

## ప్రతి ఒక్కరూ జీవవైవిధ్యాన్ని కాపాడాలి

మిర్యాలగూడ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త

ప్రతి ఒక్కరు జీవవైవిధ్యాన్ని కాపాడాలని, జీవవైవిధ్యం లేకపోతే ప్రతి మనిషి మనుగడ కష్ట సాధ్యమవుతుందని ప్రజాకవి ప్రకృతి కవి జయరాజు అన్నారు. మంగళవారం స్థానిక మిర్యాలగూడలోని సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ పాఠశాలలో ప్రకృతి వైజ్ఞానిక యాత్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ విద్యార్థులు మూఢనమ్మకాలు నమ్మకుండా ప్రకృతిలో జరిగే మార్పులను గమనిస్తూ ప్రతి ఒక్కరూ ప్రకృతి ప్రేమికులుగా మారాలని, అప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందన్నారు. విజ్ఞాన దర్శిని జాతీయ ఫౌండర్ తాటి రమేష్ మాట్లాడుతూ పాఠ్యాంశాలలో చదివిన సైన్స్ ని మూఢనమ్మకాలకు జోడించకుండా సైన్స్ అంటే ఏమిటి అనే జ్ఞానాన్ని ప్రతి ఒక్కరూ డెవలప్ చేసుకుని సామాజిక అంశాలతో సైన్స్ కు గల సంబంధాన్ని తెలుసుకోవాలని విద్యార్థులను కోరారు. జన విజ్ఞాన వేదిక జాతీయ అధ్యక్షులూరు స్వరాజ్యలక్ష్మి మాట్లాడుతూ సైన్సు అభివృద్ధి చెందని కాలంలో గ్రామీణ ప్రాంతాల్లో పలు మూఢనమ్మకాలు ఉండేవని అక్షరాస్యతా అంతగా లేక పేదరికంలో ఉండి మూఢ విశ్వాసాలను ఆనాడు విశ్వసించే వారని నేటి



కాలంలో అక్షరాస్యత పెరిగినప్పటికీ మూఢవిశ్వాసాలు నానాటికి పెరగడం చాలా బాధకరమన్నారు. అమ్మ బాడీ నేత్రదానం డొనేషన్ గంజి ఈశ్వర లింగం మాట్లాడుతూ బాడి నేత్రదానం రక్తదాన ఆవశ్యకతను వివరించారు. ఈ కార్యక్రమంలో విజ్ఞాన దర్శిని నాయకురాలు మంగమ్మ, శోభారాణి, జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కందుకూరి సుదర్శన్, జె కొండల్ రెడ్డి, గ్రంథాల ఉద్యమ నేత కస్తూరి ప్రభాకర్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ విజయకుమార్, ఏఐఎఫ్ నాయకులు కాశయ్య, వస్కుల మట్టయ్య, అభిద్ భాష, లక్ష్మణ్, అశోక్, నరేష్, మధు, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

## సిబ్బందిని అభినందించిన సబ్ కలెక్టర్ అమిత్ నారాయన్

నిడమనూరు ప్రభాతవార్త ఫిబ్రవరి10




నిడమనూరు మండలం ముకుందాపురం వద్ద ఉన్న ఎన్ఎస్పి కెనాల్ లో శనివారం రాత్రి కారు అదుపుతప్పి పడిపోయిన సంఘటన విధితమే. గత మూడు రోజులుగా ముకుందాపురం కాలువలో మృతదేహాల వెలికి తీసిన ఎన్ డి ఆర్ ఎస్ బృందాలు తక్షణం స్పందించి సహాయక చర్యలు చేపట్టిన సిబ్బందిని మంగళవారం మిర్యాలగూడ సబ్ కలెక్టర్ అమిత్ నారాయన్ అభినందించారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ కృష్ణయ్య, ఇన్స్పెక్టర్ రాజేంద్ర కుమార్, సరోజ, డి ఎస్ బాలకృష్ణ, బి అనిల్, ఎన్ బాలకృష్ణ, శ్రీనివాసులు, రాము తదితరులు పాల్గొన్నారు.

## నర్సరీని పరిశీలించిన జడ్పీ సీఈవో

మోతె ఫిబ్రవరి 10 ప్రభాత వార్త..



మండల పరిధిలోని మామిళ్ళగూడెం గ్రామ పంచాయతీ నర్సరీని జడ్పీ సీఈవో శిరీష మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నర్సరీలో పెంచుతున్న మొక్కల సంరక్షణ, నీటిపారుదల, మొక్కల నాణ్యత తదితర అంశాలపై అధికారులకు సూచనలు చేశారు. నర్సరీలను మరింత అభివృద్ధి చేసి, గ్రామాల్లో విస్తృతంగా మొక్కలు నాటేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ ఈ సి శ్రీహరి , పంచాయతీ కార్యదర్శి దేవేందర్, ఫీల్డ్ అసిస్టెంట్, పాల్గొన్నారు.

## ఉజ్వల యోజన గ్యాస్ పథకాన్ని సద్వినియోగం చేసుకోండి

నూతనకల్.. ఫిబ్రవరి 10 ప్రభాతవార్త..

... ప్రధానమంత్రి ఉజ్వల యోజన ఉచిత గ్యాస్ పథకాన్ని ప్రజల సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ జటంగి నాగలక్ష్మి గణేష్ యాదవ్ లు అన్నారు మంగళవారం మండల పరిధిలో తాళ్ల సింగారం గ్రామంలో విలేకరులతో మాట్లాడుతూ లబ్ధిదారులు మండల కేంద్రంలోని శ్రీ ఆంజనేయ ఇండియన్ గ్యాస్ లో



దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు దరఖాస్తులకు కావలసినవి క్యాస్ట్. ఇన్కమ్. బ్యాంక్ ఎకౌంట్ బుక్. తెల్ల రేషన్ కార్డ్. మినహా వారి పేరు మీద ఏ వెహికల్ ఉండకూడదు కుటుంబ సభ్యుల ఆధార్ కార్డులు మరియు నాలుగు ఎకరాల్లోపు పట్టా బుక్కు తీసుకురావాలని తెలిపారు ఈ అవకాశాన్ని లబ్ధిదారుల సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి బ్రహ్మోత్సవాల్లో శేష వాహన



సేజాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 10(ప్రభాత వార్త):

శ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం నిర్వహించిన శేష వాహన సేవ భక్తులను ఆకట్టుకుంది. ఈ సందర్భంగా స్వామి-అమ్మవార్లను శేష వాహనంపై భక్తిశ్రద్ధల మధ్య ఊరేగించారు. ఆలయ ప్రాంగణం నామస్మరణ, మంగళవాద్యాలతో మార్మోగింది. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ అనిరెడ్డి రాజేందర్ రెడ్డి, ధర్మకర్తలు శ్రీధర్ రెడ్డి, జెర్రిపోతుల సోమయ్య, అర్చకులు రాంబాబు, ఆనంద్, పవన్ మరియు భక్తులు పాల్గొన్నారు.

## యూరియా కోసం రోడ్డెక్కిన రైతన్నలు

వలిగొండ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త



: యూరియా కోసం వలిగొండ పట్టణంతోపాటు పరిసర గ్రామాల ప్రజలు ఆన్లైన్లో బుక్ చేసుకున్నా కానీ యూరియా దొరకడం లేదని, ఉదయం నుండి సాయంత్రం వరకు పిఏసిఎస్ వద్ద పడిగాపులు కాసిన యూరియా లభించడం లేదని ఆవేదనతో మంగళవారం భువనగిరి చిట్యాల ప్రధాన రహదారిపై స్థానిక రాజీవ్ గాంధీ చౌరస్తా వద్ద రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ వరి నాట్లు వేసి నెల రోజులు గడుస్తున్నా యూరియా లేక నానా అవస్థలు పడుతున్నామని ప్రభుత్వం వెంటనే స్పందించి రైతులందరికీ సరిపడా యూరియాని సరఫరా చేసి రైతులని ఇబ్బంది పెట్టకూడదని ఇదే కొనసాగిస్తే రైతులంతా ఏకమై ప్రభుత్వాన్ని నిలదీస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులు పరిశీలించిన సర్పంచ్

నూతనకల్... ఫిబ్రవరి 10 ప్రభాతవార్త..



మండల పరిధిలోని దిర్శనపల్లి గ్రామపంచాయతీలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను మంగళవారం సర్పంచ్ పాండవుల లింగన్న పరిశీలించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉపాధి హామీ కూలీలు సమయపాలన పాటిస్తూ వారికి కేటాయించిన పనులను పూర్తిగా చేసినట్లయితే వారికి రోజువారీగా డబ్బులు ఎక్కువగా వస్తాయని తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధి హామీ సిబ్బంది గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# నేటి మున్సిపల్ పోలింగ్ కు సర్వం సిద్ధం .....

## 248 పోలింగ్, పోలీస్ సిబ్బంది

*నేరేడుచర్ల ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

మున్సిపల్ రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా ఈనెల 11న నేరేడుచర్ల లో నిర్వహించే పోలింగ్ కు అధికారులు అన్ని ఏర్పాట్లను పూర్తి చేశారు, నేరేడుచర్లలో 15 వార్డులలోపురుషులు 6629 ఓటర్లు, మహిళల ఓటర్లు 7116, ఇతరులు ఒక ఓటు మొత్తం 13746 ఓట్లకు గాను 30 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు, ఒక్కొక్క పోలింగ్ కేంద్రానికి ఒక పోలింగ్ ఆఫీసర్ నలుగురు అసిస్టెంట్ పోలింగ్ ఆఫీసర్ తో మొత్తం 150 మంది పోలింగ్ సిబ్బంది రిజర్వులో మరొక 30 మంది సిబ్బందిని నియమించారు, 6 జోన్లుగా, ఆరు రూట్ లగా ఏర్పాటు చేశారు, ఇరువురు మైక్రో అబ్జర్వర్లను నియమించారు, పోలింగ్ సిబ్బంది మొత్తం 180 మంది, ఒక డిఎస్ పి, ముగ్గురు సీఐలు, 8 మంది ఎస్ఐలు, 68 మంది పోలీస్ సిబ్బంది తో బందోబస్తు ఏర్పాటు చేశారు, మంగళవారం స్థానిక రాచకొండ సీతారామ నరసయ్య టౌన్ హాల్లో ఏర్పాటుచేసిన డిస్ట్రిబ్యూటరీ కేంద్రం నుండి పోలింగ్ సిబ్బందికి తగు సలహాలు సూచనలు అందజేసి పోలింగ్ సామాగ్రిని పంపిణీ చేసి పోలింగ్ కేంద్రాలకు బందోబస్తుతో తరలించారు, పోలింగ్ సిబ్బందికి కావలసిన ఏర్పాట్లను మున్సిపల్ కమిషనర్ చెన్నబోయిన నాగరాజు, తహసిల్దార్ సురగి సైదులు, సీఐ దొంతిరెడ్డి రామకృష్ణారెడ్డి, ఎస్ఐ రవీందర్, మున్సిపల్ మేనేజర్ యాకూబ్ భాష, పోలింగ్ అధికారులు దయాకర్, సందీప్ పర్యవేక్షి ంచారు









# ఈనెల 12వ తేదీన జరగనున్న సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు

### సిపిఐ ధనుంజయ నాయుడు వెల్లడి

*పాలకవీడు ఫిబ్రవరి 10, ప్రభాతవార్త*

ఈనెల 12వ తేదీన జరగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెకు సంపూర్ణ మద్దతు తెలుస్తున్నట్టుసిపిఐ రాష్ట్ర కమిటీ బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ప్రకటించారు. మంగళవారం నాడు ఆయన సూర్యాపేట జిల్లా పాలకవీడు మండల కేంద్రంలో విడుదల చేసిన పత్రిక ప్రకటనలో లేబర్ కోడ్స్ రద్దు చేయాలని ప్రధానమైన డిమాండ్ తో అన్ని కేంద్ర కార్మిక సంఘాలు ఒకే



తాటిపైకి వచ్చి ఫిబ్రవరి 12న దేశవ్యాప్త సమ్మెకు పిలుపునివ్వడం జరిగిందని కార్మికులందరికీ కనీస వేతనం నెలకు 26 వేలుగా చెల్లించాలని అలాగే అన్ని రంగాల్లో ఉన్న కాంట్రాక్టు ఔట్సోర్సింగ్ కార్మికులందరినీ శాశ్వత ప్రాతిపదికన ఉద్యోగులుగా తీసుకోవాలని హైర్ అండ్ ఫైర్ విధానం రద్దు చేయాలని ఎనిమిది గంటల పని విధానాన్ని కొనసాగించాలని రోజుకు 24 గంటలు ఉండగా ఎనిమిది గంటలు చేస్తున్న డ్యూటీ ఎనిమిది గంటలు నిద్రతో పాటు 8 గంటలను ఇతర సామాజిక కార్యక్రమాలలో పాల్గొనే హక్కు ప్రతి వ్యక్తికి రాజ్యాంగం కల్పించిందని నేడు కేంద్రంలో అధికారంలో ఉన్న ఎన్డీఏ మానవ హక్కులను హరించి వేస్తుందని ఆయన ఆరోపించారు. అలాగే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని విద్యుత్ సవరణ బిల్లు 2025ను తక్షణమే రద్దు చేయాలని ప్రభుత్వ రంగ పరిశ్రమల అమ్మకాలు నిలిపివేయాలని ఇప్పటికే ప్రైవేటుకరించిన అన్ని ప్రభుత్వ రంగ సంస్థలుప్రభుత్వ పరిధిలోకి తీసుకోవాలని కార్పొరేట్ విధానాలను మానుకొని ఆపరేషన్ కగార్ నిలిపివేయాలని బ్యాంకుల విలీన ప్రక్రియను ఆపివేయాలని వారి న్యాయమైన కోరికలు అమలు చేయాలని ప్రధానంగా గ్రామీణ ప్రాంతాలలో వలసలు నిలిపి వేసేందుకు మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని బడ్జెట్లో నిధులు కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా జరుగుతున్న ఈ సమ్మెలో సుమారు 30 కోట్ల మంది కార్మికులు భాగస్వామ్యం కానున్నారని ప్రభుత్వ రంగం ప్రైవేట్ రంగం అనే తేడా లేకుండా కార్మిక వర్గమంతా ఏకతాటిపైకి రావాలని కార్మిక సంఘాలు తలపెట్టిన ఈ సమ్మె కు ప్రజల నుంచి కూడా గొప్ప సహకారం అందుతుందని దేశవ్యా ప్తంగా వందలాది రైతు సంఘాలు వ్యవసాయ, కార్మిక సంఘాలు, కార్మిక, సం ఘాలతో పాటు అస్తిత్వ ఉద్యమాలకు సంబంధించిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనా రిటీ సంఘాలు కూడా మద్దతు ఇస్తున్నాయని ఆయన తెలిపారు. ఆయన వెంట పాలకవీడు మండల సిపిఐ కార్యదర్శి ముళ్ళ జానయ్య ఏఐవైఎఫ్ సూర్యాపేట జిల్లా అధ్యక్షుడు చిలకరాజు శ్రీను ఉన్నారు ఉన్నారు.

# మహాశివరాత్రికిసర్వాంగసుందరంగా మేళ్ళచెరువు శ్రీస్వయంభూశివాలయం ........

## దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న శ్రీస్వయంభూ శివలింగం

*మేళ్ళచెరువు ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:*

మహాశివరాత్రి సంధర్భముగా మండల కేంద్రమైన మేళ్ళచెరువులో వేంచేసియున్న దక్షి ణ కాశీగా విరాజిల్లుతున్న శ్రీ ఇష్టకామేశ్వరీ శ్రీ స్వయంభూ శంభులింగేశ్వర స్వామివారి కళ్యాణం మహోత్సవముల, బ్రహ్మోత్సవముల 5రోజుల మహాతిరునాళ్ళ జాతరకు పవిత్ర శ్రీస్వయంభూదేవాలయాన్ని సర్వాంగ సుంధరంగా తీర్చిదిద్దారు. సుమారు 6లక్షల మంది భక్తులు ఈ తిరునాళ్ళజాతరలో భక్తిశ్రద్ధలతో పాల్గొంటారు. శ్రీస్వయంభూశివలింగం మహిపురాతన కాలములో ఇక్కడ ఈ స్వయంభూశివలింగం నాపరాళ్ళలో స్వయంభూవుగా ఉధ్భవించి వెలసింది. అనేకరోజులు, అనేకసార్లుగా స్వామివారు భక్తుల కలలలోకి వచ్చి ఇక్కడ నేను శ్రీస్వయంభూ గంగాశివపార్వతులుగా వెలసినాను, వెంటనే ఆలయాన్ని నిర్మించి నిత్యాభిషేకములు జరపాలని కలలో చెప్పగా పరిశీలిస్తే మేతమేస్తున్న ఆవులమందలో ఒక ఆవు నాపరాళ్ళలో ఉన్న శ్రీస్వయంభూశివలింగానికి ప్రతిరోజు తన పొదుగు ఆనించి పాలుఇవ్వటం, శివలింగముపై పాలుకారటం కనిపించింది. అప్పుడు వెంటనే గ్రామప్రజలంతా, భక్తులంతా కలసి ఆలయం నిర్మించి నిత్యాభిషేకములు ప్రారంభించడం జరిగింది. శ్రీస్వయంభూశివలింగముపై మూడు చేతివేళ్ళుపట్టే రంధ్రం ఉంటుంది. ఈ రంధ్రంనుంచి ఆలయ అర్చకులు గంగాజలాన్ని తీస్తాఉంటే రాత్రింబగళ్ళు వస్తూవుంటుంది. తియ్యకపోతే గంగానీరు శివలింగం వైభాగంలోని రంధ్రంలో ఆగిపోయిఉంటుంది. శివలింగం ముందుభాగంలో శివుడు, వెనుకభాగంలో పార్వతీదేవి, పైభాగంలో గంగాదేవి కనిపిస్తూఉంటారు. ఈ స్వయంభూశివలింగం తొలుత ఒక్క అడుగు ఎత్తులో, ఒక్క బొట్టుతో వెలిసింది. ప్రతి 100 సంవత్సరములకు ఈ శివలింగం ఒక్క అడుగు ఎత్తు పెరుగుతూ మరొక బొట్టు తయారవుతూ ఉంటుంది. ఇప్పటికి సుమారుగా ఆరు అడుగుల ఎత్తుగా శివలింగం పెరిగింది. శివలింగంపై ఎదురుగా పెద్దపెద్దగా ఆరు బొట్లు ఏర్పడ్డాయి. ఇలాంటి మహిమ గల శివలింగం ప్రపంచంలో ఎక్కడాలేదని ముఖ్యమైన అనుభవజ్ఞులైన వేదపండితులు తెలుపుతున్నారు. ఆలయ అభివృద్ధికి 3కోట్ల నిధులు మంజూరు చేయించిన మంత్రి ఉత్తమ్రాష్ట్ర నీటిపారుదల, పౌరసరఫరాలశాఖా మంత్రివర్యులు, హుజూర్నగర్ నియోజకవర్గ యం.యల్.ఏ. నలమాద ఉత్తమ్మ్కారెడ్డి ప్రత్యేకశ్రద్ధతో ప్రభుత్వం నుంచి 2024 శివరాత్రి సమయములో కోటి రూపాయలు, 2025 శివరాత్రి సమయములో కోటి రూపాయలు, 2026 శివరాత్రి సమయములో కోటి రూపాయలు మొత్తంమీద మూడు కోట్ల రూపాయల నిధులను అందించటం వలన పవిత్ర దేవాలయము దినదినాభివృద్ధి చెందుతున్నది. మహాశివరాత్రి తిరునాళ్ళ జాతర 5రోజుల కార్యక్రమాలు:మహాశివరాత్రికి ముందురోజు అనగా 14వ తేది శనివారంరాత్రి మేళ్ళచెరువు గ్రామములో పురవీధులలో లైటింగ్ ప్రభలను, సాంస్కృతిక కార్యక్రమాలను మంత్రి ఉత్తమ్ పద్మావతి దంపతులు ప్రారంభిస్తారు. 15వ తేది ఆదివారం మహాశివరాత్రి రోజు రాత్రి సమయములో ఆలయప్రాంగణములో అన్ని లైటింగ్ ప్రభలను మంత్రి ఉత్తమ్ పద్మావతి దంపతులు ప్రారంభిస్తారు. మహాశివరాత్రి 15వ తేది ఆదివారం తెల్లవారు ఝామున నాలుగుగంటల నుంచి రుద్రాభిషేకములు నిరంతరము 5రోజులు కొనసాగుతాయి. మహాశివరాత్రి ఆదివారం రాత్రి 10 గంటల నుంచి సోమవారం ఉదయం 5 గంటల వరకు శివపార్వతులు కళ్యాణమహోత్సవ కార్యక్రమాలు అంగరంగవైభవంగా జరుగుతాయి. 15వ తేది మధ్యాహ్నాం నుంచి అన్నప్రసాద వితరణాకార్యక్రమము స్థానిక ఆలయ సమీపములోగల తిరుమల తిరుపతి కళ్యాణ మంటపములో 5రోజుల పాటు నిరంతరము కొనసాగుతుంది. 16వ తేది ఉదయం నుంచి నాలుగురోజుల పాటు ఉమ్మడి రాష్ట్ర స్థాయి ఎద్దుల పందెములు, 17వ తేదీ ఉదయం నుంచి ఉమ్మడి రాష్ట్రస్థాయి కబడ్డీపోటీలు, భజనకోలాటముల పోటీలు 5 రోజుల పాటు ప్రతిరోజు సాంఘీక, పౌరాణిక డ్రామా ప్రధర్శనలు, నాటక ప్రదర్శనలు, ఇంకా అనేక సాంస్కృతిక కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగుతాయి. 19వతేదీ గురువారంరాత్రి పవళింపుసేవా ఉత్సవం బహుమతుల ప్రధానోత్సవ కార్యక్రమాలు అత్యంత ఘనంగా జరుగుతాయి. మేళ్ళచెరువు ప్రజలకు మహాశివరాత్రి అతిముఖ్యమైన పండుగ:ఈ 5రోజుల తిరునాళ్ళ జాతర మేళ్ళచెరువులో ఉన్న అన్ని కులాలవారు సుమారు 6వేల కుటుంబాల వారు శివరాత్రి పండుగను భక్తిశ్రద్ధలతో గొప్పగా జరుపుకుంటారు. ఈ 5రోజులు మేళ్ళచెరువులో ప్రతి ఇంట్లో సుమారు 10 నుంచి 15 కుటుంబాలు దగ్గర బంధువులు వచ్చి ఉంటారు. మొత్తంమీద చూస్తే గ్రామములో ఉన్న 6వేల ఇండ్లలో దగ్గర బంధువుల కుటుంబాలతో కలిపి మొత్తం 90వేల కుటుంబాలు ఉంటారు. ఊరంతా వేలాధి బంధుమిత్రులతో కిటకిటలాడుతూ గొప్పగా సంధడిగా ఉంటుంది. మేళ్ళచెరువు ప్రజలు, మేళ్ళచెరువు బంధువులు మహాశివరాత్రి పండుగను చాలా చాలా గొప్పగా జరుపుకుంటారు.





# శివాలయంలో నూతనంగా కొలువుదీరిన శివపార్వతుల విగ్రహాలు

*నేరేడుచర్ల ఫిబ్రవరి 10 ప్రభాతవార్త*

నేరేడుచర్ల లోని శ్రీ అన్నపూర్ణ విశ్వేశ్వర ఆలయంలో నూతనంగా శివపార్వతుల విగ్రహాలను నిర్మించగా కొలువుదీరారు, ఆలయ కమిటీ చైర్మన్ రాచకొండ రామకోటేశ్వరరావు, నాగలక్ష్మి మ్మ దంపతులు మొక్కిన మొక్కు నెరవేరినందున సుమారు 3 లక్షల వ్యయంతో తిరువూరు కళాకారులచే నిర్మించారు, ఆలయంలో నూతనంగా శివపార్వతుల విగ్రహాలు కొలువుదీరగా ఆలయానికి నూతన శోభ సంతరించుకుంది, ఈనెల 15న జరిగే మహాశివరాత్రి ఉత్సవాలలో పాల్గొనే భక్తులు ఈ విగ్రహాలను దర్శించుకుని పరమశివుడి కృపకు పాత్రులు అయ్యే అవకాశం ఏర్పడింది






# ఫర్టిలైజర్ యాప్‌తో రైతులకు తిప్పలు..

**. రాజాపేట ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

ఆదివారం నుంచి ప్రారంభమైన యాప్ బుకింగ్ ద్వారా యూరియా పంపిణీ రైతులకు తలనొప్పిగా మారినది. ఫర్టిలైజర్ యాప్‌తో రైతులకు నెట్‌వర్క్, సర్వర్ సమస్యలతో ఎరువుల పంపిణీకి ఆటంకం కలుగుతున్నది. రైతులు ఫర్టిలైజర్ యాప్ కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎరువుల పంపిణీని పూర్తిగా డిజిటల్ విధానంలో అమలు చేయాలన్న ఉద్దేశంతో ప్రభుత్వం ప్రవేశపెట్టిన యాప్ ఆచరణలో మాత్రం రైతులకు తలనొప్పిగా మారింది.గ్రామీణ ప్రాంతాల్లో సరైన నెట్‌వర్క్ సౌకర్యం లేకపోవడంతో యాప్ ఓపెన్ కావడం లేదు. సర్వర్ డౌన్ అవుతుండటంతో డీలర్ల వద్ద ఎరువుల లావాదేవీలు నిలిచిపోతున్నాయి. దీంతో రైతులు గంటల కొద్దీ ఎరువుల దుకాణాల వద్ద నిరీక్షించాల్సిన పరిస్థితి ఏర్పడింది. పెద్ద వయసు రైతులు, స్మార్ట్‌ఫోన్ వినియోగంపై అవగాహన లేని వారు యాప్‌ను ఎలా ఉపయోగించాలో తెలియక మరింత ఇబ్బంది పడుతున్నారు. పంటలకు కీలకమైన ఈ సీజన్‌లో ఎరువులు సకాలంలో అందకపోవడంతో దిగుబడిపై ప్రభావం పడుతుందన్న ఆందోళన రైతుల్లో వ్యక్తమవుతోంది. "పంటకు ఎరువులు అవసరం అయిన సమయంలో యాప్ పనిచేయడం లేదు. యాప్ లేకుండా ఎరువులు ఇవ్వమంటున్నారు. ఇది మా రైతులకు శాపంగా మారింది" అంటూ పలువురు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. రైతుల సమస్యను దృష్టిలో ఉంచుకుని యాప్‌లోని సాంకేతిక లోపాలను వెంటనే పరిష్కరించాలని, నెట్‌వర్క్ లేని ప్రాంతాల్లో ఆఫ్‌లైన్ విధానంలో కూడా ఎరువుల పంపిణీ చేయాలని రైతు సంఘాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాయి. గ్రామస్థాయిలో సహాయ కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులకు మార్గనిర్దేశం చేయాలని కోరుతున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఫర్టిలైజర్ యాప్ సమస్యలను పరిష్కరించకపోతే రైతాంగం మరిన్ని ఇబ్బందులు ఎదుర్కొనే ప్రమాదం ఉందని విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.మొబైల్ నెంబర్ ప్రాబ్లం...ఫెర్టిలైజర్ యాప్ లో యూరియా బుకింగ్ కోసం రైతులు మంగళవారం డీలర్ల వద్ద పడికాపులు కాశారు. తమ వద్ద ఉన్న మొబైల్ నెంబర్ ఫోన్లో యాప్ ఇన్స్టాల్ చేసుకుని ఎంటర్ చేస్తే భూమి రికార్డు చూపించడం లేదు. దీంతో ఎక్కడికి వెళ్లాలో తెలియక ఆందోళన చెందారు. రైతు ఆధార్ కార్డుకు పట్టాదార్ పాస్ పుస్తకానికి మొబైల్ నెంబర్ లింక్ ఉంటేనే యాప్ లో యూరియా బుకింగ్ అవుతుండడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆధార్ కు సెల్ నెంబర్ లింక్ చేసుకోవడానికి, పాస్ పుస్తకానికి సెల్ నెంబర్ లింక్ చేసుకోవడానికి వెంటనే అయ్యే అవకాశం లేకపోవడంతో రైతులకు యూరియా తిప్పలు తప్పడం లేదని ఆందోళన ఉన్నారు. ఒకవేళ బుక్ చేసుకున్నప్పటికీ ట్రాన్సాక్షన్ సమ్మరీ, బుక్ చేసుకున్న రైతు డీలర్ వద్ద బయోమెట్రిక్ వేస్తేనే యూరియా ఇవ్వడం కుదురుతుందని రైతు కొనుగోలు చేయడానికి వచ్చిన సమయంలో యాప్ సాంకేతిక కారణాలతో ఓపెన్ కాకపోవడంతో తిప్పలు శరామాములుగా ఉన్నాయి.

# ఎన్నికల సామాగ్రిని పోలింగ్ స్టేషన్లకు డిస్ట్రిబ్యూషన్

**ఆలేరు ,ఫిబ్రవరి 10, ప్రభాతవార్త :**




రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా ఆలేరు మున్సిపాలిటీకి సంబంధించిన ఎన్నికల సామాగ్రి కేంద్రానికి డిస్ట్రిబ్యూషన్ కార్యక్రమాన్ని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ ఎన్నికల్లో మొత్తం 12 వార్డులకు గాను 40 మంది అభ్యర్థులు పోటీ చేస్తున్నట్టు అధికారులు తెలిపారు. మునిసిపాలిటీ పరిధిలో 24 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేయగా ఆయా కేంద్రాలకు అవసరమైన ఎన్నికల సామాగ్రిని పంపిణీ చేసినట్లు మున్సిపల్ ఎన్నికల స్పెషల్ ఆఫీసర్, ఆర్డీవో కృష్ణారెడ్డి తెలిపారు.ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ. ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు సుమారు 70 మంది పోలీస్ సిబ్బందితో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు. ఒక్కో పోలింగ్ స్టేషన్‌కు ఒక ప్రిసైడింగ్ ఆఫీసర్, ఒక అసిస్టెంట్ ప్రిసైడింగ్ ఆఫీసర్, ఇద్దరు ఓపిఓలు, అలాగే ఇద్దరు పోలీస్ సిబ్బందిని నియమించినట్లు తెలిపారు. అలాగే, 24 పోలింగ్ కేంద్రాలకు 24 మంది మున్సిపల్ సిబ్బందిని ఫెసిలిటేటర్లుగా నియమించి, పోలింగ్ సిబ్బందికి రెండు రోజుల పాటు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అవసరమైన అన్ని వసతులు కల్పించనున్నట్లు చెప్పారు. మొత్తం మున్సిపాలిటీని 4 జోన్లుగా విభజించి, ఒక్కో జోన్‌కు ఒక జోనల్ ఆఫీసర్‌ను నియమించారు. అత్యవసర పరిస్థితుల కోసం ప్రతి జోనల్ ఆఫీసర్ వద్ద రెండు అదనపు బ్యాలెట్ బాక్సులు అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు పోలింగ్ నిర్వహించనున్నట్లు,పోలింగ్ అనంతరం బ్యాలెట్ బాక్సులను భువనగిరి పట్టణంలోని దివ్య బాల స్కూల్‌లో భద్రపరచను న్నట్లు ఆర్డీఓ కృష్ణారెడ్డి వెల్లడించారు.ఈ కార్యక్రమం లో కమిషనర్ బి. శ్రీనివాస్ రెడ్డి, తహసీల్దార్ వి. ఆంజనేయులు, ఎంపీడీఓ సత్య ఆంజనేయ ప్రసాద్, ఎంపీ ఓ అనురాధ, హేమంత్ కుమార్, దూడల వెంకటేష్, ఆర్ ఐ పూర్ణ చందర్, మేనేజర్ జగన్మోహన్, పాల్గొన్నారు.

## రచయితలను గుర్తించి వారిని ఆదుకోవడం అభినందనీయం



**తుర్కపల్లి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

రచయితలను గుర్తించి వారిని ఆదుకోవడం అభినందనీయమని సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం జిల్లా అధ్యక్షుడు అంబటి చెన్న కిష్టయ్య అన్నారు. మంగళవారం తుర్కపల్లి మండల కేంద్రంలో కరుణా క్లినిక్ ఆవరణలో భువనగిరి మండలం బిఎన్ తిమ్మాపురం గ్రామానికి చెందిన మెరుగు వెంకట దాస్ కు మోలాలి జవహర్ నగర్ కు చెందిన గుడి గంటల రాములు ప్రతి సంవత్సరం మాదిరిగా 20 సంవత్సరాలుగా సంవత్సరానికి 20వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని ఆయన సహకారంతో అందజేశారు . మెరుగు వెంకట దాస్ చదివింది పెద్ద బాలశిక్ష అయిన రాసినటువంటి పుస్తకాలు 60 వరకు రాసిన వ్యక్తి తమలో ఉన్నటువంటి ఆధ్యాత్మికతను, ఆ మహానుభావుడు లో ఉన్నటువంటి మహత్తరశక్తి గురించి గుడి గంటల రాములు గుర్తించి ఉన్నత కాలముగా ఈ సదుపాయాన్ని సాగించడం గొప్ప అదృష్టమని అన్నారు. ప్రతి సంవత్సరం ఆర్థిక సహాయం అందజేయడం అర్షనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో చాగంటి మహేష్, పోతర బోయిన జహంగీర్, పి రాము ,ఏ వెంకటేష్ ,కొత్త ప్రణయ్ రెడ్డి ,తునికి అశోక్ పాల్గొన్నారు

## పేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేత

**ఆలేరు, ఫిబ్రవరి 10,ప్రభాతవార్త:**

ఆలేరు మండలం గొలనుకొండ గ్రామంలో ఇటీవల మృతి చెందిన కట్కూరి నరసమ్మ కుటుంబాన్ని శాలివాహన (కుమ్మరి) సంఘం పరామర్శించి ఆర్థిక సహాయంగా 5000 రూపాయలు బియ్యాన్ని పంపిణీ చేశారు. నిరుపేద కుటుంబాలకు సంఘం అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తారని సంగం మండల అధ్యక్షులు సుధీర్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి జి సత్యనారాయణ గంగదారి శ్రవణ్, శనిగరం హరీష్, జి సత్తయ్య పరమేష్ బాలస్వామి బిక్షపతి ఉపేందర్, రామస్వామి రాములు ఎల్లయ్య నరసయ్య ఇస్తారి స్వామి బాలరాజు తదితరులు పాల్గొన్నారు

## పద్మశాలి కులస్తుల ఆర్థిక సాయం

**రాజాపేట, ఫిబ్రవరి 10 ప్రభాతవా**



రాజపేటలో ని నిరుపేద కుటుంబానికి చెందిన సామల సత్యనారాయణ కి వైద్య ఖర్చుల నిమిత్తము, 22 100 ర ూ పా య ౕ ు ల ు మంగళవారం ఆర్థిక సహాయం అందించారు, గ్రామంలోని దాతలు, పద్మశాలి బంధువుల సహకారంతో ఈ సహాయాన్ని అందించారు, ఈ కార్యక్రమంలో జిల్లా పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు ఆడేపు శ్రీశైలం, రాజపేట పద్మశాలి సంఘం ఉపాధ్యక్షులు బిర్రు బాలకిషన్, సంఘ డైరెక్టర్లు చుంచు నారాయణ, పొట్టబత్తిని వెంకటేశం, వార్డు సభ్యులు ఆడేపుగణేష్, సకినాల ఉపేందర్, లక్ష్మణ్, చిరంజీవులు, సీత రమేష్, లున్నారు

## అఖండ ప్రేమ జ్యోతి దర్శనం,

**రాజాపేట ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

రాజాపేట మండల కేంద్రంలోని జడల ప్రవీణ్ నివాస గృహంలో, నమిల శ్రీ సత్య సాయి దేవాలయంలో రెండు రోజులపాటు అఖండ ప్రేమ జ్యోతి దర్శనం, ప్రత్యేక భజన కార్యక్రమాలు జరిగాయి. పుట్టపర్తి శ్రీ సత్యసాయి ప్రశాంతి నిలయం నుండి బయలుదేరిన అఖండ ప్రేమ జ్యోతి సోమ, మంగళవారం రాత్రులలో రాజపేట మండలంలో భక్తులు దర్శించుకున్నారు. ఈ కార్యక్రమంలో నమిల, రాజాపేట, దూది వెంకటాపురం, వీరారెడ్డిపల్లి గ్రామాలకు చెందిన సాయి డివోటీస్, ఇతర భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. అఖండ జ్యోతి కి మంగళ హారతులతో పూజలు చేసి సాయి భక్తి పాటలు పాడుతూ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. అనంతరం తీర్థ ప్రసాద వితరణ జరిగింది.

## శివాలయ వార్షికోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

**ర్లాజాపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవా**

ర్తాజాపేట మండలంలోని చల్లూరు గ్రామ శివాలయ 18వ వార్షికోత్సవం, మహాశివరాత్రి ఉత్సవాల గోడ పత్రికను ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీమగాని రూపబాలనర్సయ్య, ఉప సర్పంచ్ బొంత సుధాకర్, వార్డు సభ్యులు గంగుగుంటి కృష్ణ, బైకాని కావ్య కంకయ్య, సొల్లేటి స్వామి, మహేశ్వరం సుధాకర్, బాడె రాజు, గంగు రాజిరెడ్డిలతో, మునిగడప కంకయ్య, బింగి శ్రీను, సామల రమేష్, అర్కల బుచ్చిరెడ్డి, చెట్కూరి గౌరయ్య, మెందు శ్రీనివాస్ పాల్గొన్నారు.

## 18 వ, వార్షికోత్సవానికి చల్లూరు శివాలయం ముస్తాబు

**రాజాపేట, ఫిబ్రవరి 10, ప్రభాతవా**

రాజపేట మండలం చల్లూరు గ్రామంలోని శ్రీశ్రీశ్రీ శివ శంకర పార్వతి దేవాలయం 18వ, వార్షికోత్సవ మహాశివరాత్రి కళ్యాణ మహోత్సవానికి ముస్తాబు అవుతున్నది. ఈనెల 13వ, తేదీన గోమాత పూజ, గణపతి పూజ, పుణ్యావచనం, నవగ్రహ మండపం మాతృక యోగిని, వాస్తు, క్షేత్రపాలక, బ్రహ్మాది మండల, దేవతస్థాపనము, అగ్ని ప్రతిష్ట మంత్రపుష్పము తీర్థ ప్రసాదం, ఈనెల 14న, నిత్యారాధన, దుర్గా సప్తపది, చండీ హోమము, మంత్రపుష్పము, తీర్థప్రసాదం సామూహిక కుంకుమార్చన, రుద్రహోమం మంత్రపుష్పం తీర్థ ప్రసాదం, ఈనెల 15న, రుద్రాభిషేకం శివపార్వతుల కళ్యాణ మహోత్సవం దివ్య నందీశ్వరుని రథోత్సవం నిర్వహించనున్నట్లు సర్పంచ్ భీమగాని రూప బాల నరసయ్య గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమాలు కురుపతి శ్రీ శ్రీనివాసచార్య ఆధ్వర్యంలో నిర్వహించ బడుతుందని భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు.

## పాఠశాలకు సిలిండర్ గ్యాస్ పొయ్యి బహూకరణ



**రాజాపేట ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**

రాజాపేట మండలం మల్ల గూడెం ప్రాథమిక పాఠశాలకు జెన్నపల్లి లక్ష్మారెడ్డి సిలిండర్ గ్యాస్ పొయ్యిని బహుకరించారు. మల్లగూడెం సర్పంచ్ జెన్నె పల్లి బాలరాజ్ రెడ్డి గ్యాస్ సిలిండర్, గ్యాస్ పొయ్యిని తండ్రి జెన్నపల్లి లక్ష్మ రెడ్డి చేతుల మీదుగా ఇవ్వగా ఎంఈఓ చందా రమేష్ కృతజ్ఞతలు చెప్పారు. ఈ సమావేశంలో మండల విద్య అధికారి చందా రమేశ్, రాజాపేట కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు తడ్క రాజు, మల్లగూడెం పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుగులోత్ శ్రీకాంత్ పాఠశాల చైర్మన్ రెడ్డబోయినా పోషమ్మ రెడ్డబోయిన రాజు పంచాయతీ కార్యదర్శి చక్రధరి రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. పాఠశాల తరుపున దాత జెన్నపల్లి లక్ష్మారెడ్డికి, సర్పంచ్ బాలరాజు రెడ్డి లకు ప్రత్యేక ధన్యవాదములు చెప్పారు.

# డిస్ట్రిబ్యూటర్ కేంద్రాన్ని పరిశీలించిన అదనపు కలెక్టర్

**తిరుమలగిరి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మున్సిపాలిటీ రెండవ సాధారణ ఎన్నికలలో భాగంగా నేడు జరిగే ఎన్నికలకు పోలింగ్స్ స్టేషన్లో అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఎన్నికల డిస్ట్రిబ్యూటర్ కేంద్రాన్ని సూర్యాపేట జిల్లా అదనపు కలెక్టర్ సీతారామారావు మంగళవారం నాడు పరిశీలించారు పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి సమస్యలను తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు ఇప్పటికే పూర్తి చేశారని ఆయన చెప్పారు నేడు జరిగే పోలింగ్కు సిబ్బందికి అన్ని ఏర్పాటు చేశామని కేంద్రాలలో ఎలాంటి సమస్యలు ఏమన్నారు ఎన్నికలు సజావుగా జరిగేలా అందరి సహకారంతో ముందుకెళ్లాలని ఆయన చెప్పారు



ఏదైనా సమస్యలు ఉంటే మీ రిటర్నింగ్ అధికారులకు తెలియజేయాలని ఆయన సూచించారు. డిస్ట్రిబ్యూటర్ కేంద్రాన్ని పరిశీలించి ఆయన తృప్తి చెందారు ఆయన వెంట స్థానిక తాసిల్దార్ హరిప్రసాద్ మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు మాస్టర్ ట్రైనర్ అశోక్ రెడ్డి పోలింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికలలో వందమంది పోలీస్ సిబ్బంది

**తిరుమలగిరి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త.**

నేడు జరిగే తిరుమలగిరి మున్సిపల్ ఎన్నికలలో వందమంది పోలీస్ సిబ్బంది పాల్గొంటున్నారని నాగారం సిఐ నాగేశ్వరరావు తెలిపారు మున్సిపల్ పోలింగ్ కేంద్రాలలో ఒక్క డీఎస్పీ ఇద్దరు సిఐలు 8 మంది ఎస్సైలు ఐదుగురు ఏఎస్ఐలు 15 మంది హెడ్ కానిస్టేబుల్ 80 మంది పోలీస్ సిబ్బంది పాల్గొంటున్నారని ఆయన చెప్పారు 30 పోలింగ్ కేంద్రాలలో 20 సమస్య ఆత్మక పోలింగ్ కేంద్రాలు ఉన్నాయన్న అన్నారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలు నీలిబండ తండా ఈదులపరే తండా నందపురం అనంతరం మాలిపురం అంబేద్కర్ నగర్లోని ఎంపీపీ ఎస్ స్కూల్ జెడ్ పి హెచ్ ఎస్ హై స్కూల్ లో ఉన్నాయని ఆయన అన్నారు ఈ పోలింగ్



కేంద్రాలపై ప్రత్యేక నిగా ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు పోలింగ్ జరుగుతున్న సమయంలో 144 సెక్షన్ అమలులో ఉంటుందని హద్దు దాటి ప్రవర్తిస్తే చర్యలు తప్పవని ఆయన అన్నారు ఎవరికి ఏ సమస్య వచ్చినా నేరుగా అధికారులు కలిసి చెప్పవచ్చున్నారు లేదంటే గుంపులు గుంపులుగా ఉంటే చర్యలు తప్పవని ఆయన చెప్పారు.

# పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడమే లైన్స్ క్లబ్ లక్ష్యం

**తుంగతుర్తి. ఫిబ్రవరి 10 ప్రభాతవార్త.**



ప్రాంతాల్లోని పేదలకు ఉచిత వైద్య సేవలు అందించడమే లక్ష యంగా లైన్స్ క్లబ్ పనిచేస్తుందని లైన్స్ క్లబ్ జిల్లా గవర్నర్ రేపాల మదన్మోహన్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని విశ్రాంత ఉద్యోగుల భవనంలో ఏర్పాటుచేసిన మెగా ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించి మాట్లాడారు.స్వాతంత్ర సమరయోధులు రాష్ట్రపతి అవార్డు గ్రహీత పాలవరపు రాములమ్మ లక్షీ మనరసయ్య, తెలంగాణ మలిదశ ఉద్యమకారుడు విశ్రాంత ఉపాధ్యాయుడు ఒరుగంటి సత్యనారాయణ ల జ్ఞాపకార్థం వారి కుమారులు పాలవరపు సంతోష్, ఒరుగంటి సుభాష్, శ్రీనివాస్ ల సహకారంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని విశ్రాంతి ఉపాధ్యాయుల భవనంలో మెగా వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు.హైదరాబాదులోని యశోద హాస్పిటల్ అనుభవజ్ఞులైన వైద్యులు షుగర్, బిపి ,ఆర్థోపెడిక్ ,జనరల్ చెకప్ నాతో పాటు దీర్ఘకాలిక వ్యాధుల పై ప్రత్యేక వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు రోగులకు అవసరమైన సూచనలు అందించారు. గ్రామీణ ప్రాంత ప్రజలకు ఈ శిబిరం ఎంతో ఉపయోగకరంగా ఉందని అన్నారు.భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తామని లయన్స్ క్లబ్ సభ్యులు వెల్లడించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో యువ వికాసం కార్యక్రమా నిర్వహించి విద్యార్థులకు పదవ తరగతి పరీక్షల పై దిశా నిర్దేశం చేశారు.ఈ కార్యక్రమంలో లైన్స్ క్లబ్ జిల్లా కోఆర్డినేటర్ గుడిపూడి వెంకటేశ్వరరావు, జిల్లా కోశాధికారి గట్టుపల్లి అశోక్ రెడ్డి, రీజియన్ చైర్మన్ కొండ సంతోష్ కుమార్, జోనల్ చైర్మన్ కొండపల్లి లక్ష్మారెడ్డి, లైన్స్ క్లబ్ సభ్యులు తల్లాడ కేదారి,పులుసు వెంకన్న, గుండగాని రాము, ఎనగందుల గిరి, దుగ్యాల రవీందర్ రావు, కేతిర పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ నాయకుడు మన్నే లక్ష్మి నర్సయ్య యాదవ్‌కు ఘన నివాళులు

**జాజిరెడ్డిగూడెం, ఫిబ్రవరి 10 (ప్రభాత వార్త**

:కుంచమర్తి గ్రామ బీఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకుడు, ప్రజాదరణ కలిగిన బలహీన వర్గాల నేత మన్నే లక్షి మ నర్సయ్య యాదవ్ సోమవారం రాత్రి హైదరాబాదులో చికిత్స పొందుతూ కన్నుమూశారు. కొద్దికాలంగా అనారోగ్యంతో యశోద ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఆయన మరణవార్త గ్రామంలో విషాదాన్ని నింపింది.గత 30 సంవత్సరాలుగా టీడీపీ, అనంతరం తెలంగాణ ఉద్యమ సమయంలో బీఆర్ఎస్ పార్టీల్లో సేవలు అందించిన నర్సయ్య వరుసగా మూడు పర్యాయాలు సర్పంచ్‌గా గెలిచి మండల రాజకీయాలలో చెరగని ముద్ర వేశారు. 2020లో సర్పంచ్‌గా ఓడిపోయిన .పార్టీలకు అతీతంగా నాయకులు మాజీ మంత్రి గుంటకండ్ల జగదీష్ రెడ్డి, జిల్లా అధ్యక్షులు



బడుగుల లింగయ్య యాదవ్, మాజీ ఎమ్మెల్యే గాదరి కిశోర్, సీపీఎం నాయకుడు మల్లు నాగార్జున రెడ్డి, మాజీ జడ్పీటీసీ దావుల వీరప్రసాద్ యాదవ్,మండల పార్టీ అధ్యక్షుడు గుండగాని సోమేశ్ గౌడ్, నాగారం సర్పంచ్ గుంటకండ్ల రాంచంద్రారెడ్డి, మారిపెద్దె శ్రీనివాస్ గౌడ్, జీడీ బిక్షం, రామకోటి, పులిచర్ల ప్రభు యాదవ్,యల్లంల శ్రీకాంత్, టీ యాదగిరి, తదితరులు పాల్గొన్నారు.

# పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి

**నూతనకల్..ఫిబ్రవరి 10 ప్రభాత వార్త .**

... గ్రామంలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి సారించినట్లు సర్పంచ్ చురుకంటి లావణ్య మధుసూదన్ రెడ్డి లు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని పెద్దనేమీల గ్రామంలో ప్రధాన వీధులలో గ్రామపంచాయతీ సిబ్బంది పారిశుధ్య కార్మికులతో కలిసి డ్రైనేజీ లోని చెత్తను స్వయంగా తొలగించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామాన్ని పరిశుభ్రంగా ఉంచి గ్రామంలో వ్యాధులు ప్రబలకుండా చూస్తానని తెలిపారు. పరిసరాల పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ వల్లమల్ల నరేష్ వార్డు సభ్యులు కనకం చెక్కాని పురం శ్రావణ్ చింతమల్ల నగేష్ మెలుగూరి సంధ్యారాణి గుర్రం అనసూయ గ్రామపంచాయతీ సిబ్బంది పారిశుధ్య కార్మికులు తదితరులున్నారు



## సూర్యాపేట వార్త

# డిస్ట్రిబ్యూట్ కేంద్రంలో ఓటర్ సిప్లను పరిశీలిస్తున్న జిల్లా ఎన్నికల సహాయ అధికారి

**తిరుమలగిరి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త.**



తిరుమలగిరి మున్సిపాలిటీలో నేడు జరిగే మున్సిపల్ ఎన్నికలకు సంబంధించిన సామాగ్రిని ఎన్నికల అధికారులు తో కలిసి జిల్లా ఎన్నికల సహాయ అధికారి మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావు పరిశీలించారు ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రతిష్టమైన చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు ఎన్నికలు సజావుగా జరిగేలా ఎన్నికల సిబ్బంది అందరూ సహకరించాలని ఆయన సూచించారు ఆయన వెంట మాస్టర్ ట్రైనర్ అశోక రెడ్డి సత్తిరెడ్డి ఎన్నికల సిబ్బంది తదితరులు ఉన్నారు.

# నేడు జరిగే పోలింగ్ ఏర్పాట్లు పూర్తి

**తిరుమలగిరి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త.**



నేడు జరిగే మున్సిపాలిటీ ఎన్నికలకు అధికారులు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు తిరుమలగిరి మున్సిపాలిటీ పరిధిలో 30 పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు చేశారని జిల్లా సహాయ ఎన్నికల అధికారి రామచంద్రపురం తెలిపారు ఈ మున్సిపల్ ఎన్నికలలో మొత్తము 200 మంది సిబ్బంది పాల్గొంటున్నారని ఆయన అన్నారు ఈ మున్సిపల్ ఎన్నికలలో ఐదు రూట్లు ఏర్పాటు చేశారు ఐదు జోన్లుగా ఉన్నాయి ఇందులో పిఒలు 30 మంది ఏపీవోలు 30 మంది ఓపివోలు 90 మంది మైకో అబ్జర్వర్లు ఏడుగురు ఆరువోలు ఐదుగురు అసిస్టెంట్ ఆర్వోలు ఐదుగురు ఏర్పాటు చేశామని ఆయన చెప్పారు పోలింగ్ కేంద్రాలలో ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేశామని ఆయన చెప్పారు.

# ఎన్నికల సామాగ్రి కేంద్రాన్ని పరిశీలించిన ఎన్నికల వ్యయ పరిశీలకులు



**తిరుమలగిరి ఫిబ్రవరి 10 ప్రభాతవార్త.**

తిరుమలగిరి మున్సిపాలిటీ ఎన్నికల సామగ్రి పంపిణీ కేంద్రాన్ని సందర్శించిన జిల్లా ఎన్నికల వ్యయ పరిశీలకులు బి. హుస్సేన్ నాయక్ మున్సిపాలిటీ ఎన్నికల వ్యయ పరిశీలకులు బడే సాబ్ వివిటీ టీం సభ్యులు ఆనంద్ వీరితో పాటుగా నాగారం సి. ఐ. నాగేశ్వర్ రావు సహాయ జిల్లా ఎన్నికల అధికారి రాంచద్రరావు తహశీల్దార్ రాంప్రసాద్ మున్సిపల్ ఎన్నికల టి. వో. టి. అశోక్ కలరు.

# భారత వ్యవసాయం అమ్మకానికి - మోదీ సంతకం, రైతుకు శిక్ష

**రేఖ బోయలపల్లి**

**జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 10 (ప్రభాత వార్త):**

భారత్-అమెరికా వాణిజ్య ఒప్పందం రైతాంగంపై ప్రకటించిన ఆర్థిక యుద్ధమేనని తెలంగాణ ప్రదేశ్ మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు డా. రేఖ బోయలపల్లి తీవ్రంగా విమర్శించారు. ఇది వ్యాపార ఒప్పందం కాకుండా, భారత రైతును అంతర్జాతీయ కంపెనీల ముందుకు నెట్టేసే లొంగుబాటు పత్రమని మండిపడ్డారు. అమెరికా సోయాబీన్ ఆయిల్, డిస్టిలర్స్ గ్రెయిన్స్‌కు మార్కెట్లు తెరవడం భారత పంటలకు, పాడి-పశుసంవర్ధక రంగాలకు భారీ నష్టం తెస్తుందని పేర్కొన్నారు. "పంట మనది - లాభం పరాయిది" అనే దోపిడీ విధానాన్ని మోదీ ప్రభుత్వం బలవంతంగా రుద్దుతోందని ఖండించారు. ఎంఎస్‌పీ హామీ



ఇచ్చి అధికారంలోకి వచ్చి, ఇప్పుడు విదేశీ దిగుమతులకు తలుపులు విప్పి రైతును తీవ్ర సంక్షోభంలోకి నెడుతున్నారని ఆరోపించారు. రాష్ట్రాలను సంప్రదించకపోవడం, పార్లమెంటులో చర్చ పెట్టకపోవడం, రైతు సంఘాల అభిప్రాయం తీసుకోకపోవడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని డా. రేఖ ప్రశ్నించారు. దేశ ఆహార భద్రతను ప్రభావితం చేసే ఇలాంటి నిర్ణయాన్ని మూసగదుల్లో తేల్చేయడం రాజ్యాంగ ఆత్మను అవమానించడమేనని అన్నారు. ఫిబ్రవరి 12న జరగనున్న రైతు సమ్మెకు రైతు బిడ్డగా సంపూర్ణ సంఘీభావం ప్రకటిస్తూ, ఈ ఒప్పందాన్ని వెంటనే రద్దు చేసి రైతుకు చట్టబద్ధ రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు. "దేశాన్ని పోషించే రైతును బలి చేసి ఏ ప్రభుత్వం నిలబడలేదు" అని డా. రేఖ బోయలపల్లి హెచ్చరించారు.

# మూతపడిన సొసైటీల్లో దొంగ బిల్లుల సృష్టి

**9.5 లక్షల నిధులు స్వాహా**

**స్కామ్ సూత్రధారులు సస్పెన్షన్**

**తవ్వేన కొద్దీ వెలుగులోకి వస్తున్న మదర్ డెయిరీ ఆక్రమాలు**

**కోట్ల రూపాయల కుంభకోణం పై ఏసీబీకి ఫిర్యాదులు**

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

మూతపడిన పాల సొసైటీల పేరుతో నకిలీ బిల్లులు సృష్టించి ప్రభుత్వ నిధులను దోచుకున్న భారీ అవినీతి బాగోతం వెలుగులోకి వచ్చింది. యాదాద్రి భువనగిరి జిల్లాలోని మదర్ డెయిరీ కార్యకలాపాల్లో చోటుచేసుకున్న ఈ కుంభకోణంలో ఇప్పటివరకు రూ.9.5 లక్షల నిధులు స్వాహా అయినట్లు ప్రాథమిక విచారణలో తేలింది. పనిచేయని, మూతపడిన సొసైటీల పేర్లతో పాలు సరఫరా చేసినట్లు బిల్లులు రూపొందించి నిధులను డ్రా చేసినట్లు అధికారులు గుర్తించారు. ఈ స్కామ్ వెనుక పథకం ప్రకారమే పలువురు అధికారులు, సిబ్బంది కలిసి పనిచేసినట్లు ఆధారాలు బయటపడుతున్నాయి. యాదాద్రి భువనగిరి జిల్లాలో చాడ, ముత్తిరెడ్డిగూడెం, నమాత్ పల్లి ,సూరపల్లి ,ఎం బాయ్ గ్రామాల్లో మూతబడ్డ పాల సంఘాల పేర్ల మీద చుక్క పాలు మదర్ డెయిరీకి పోయకపోయినప్పటికీ పోసినట్లు బోగస్ బిల్లులు సృష్టించి లక్షల రూపాయలు స్వాహా చేశారు. గతంలో ఇదే జిల్లాలో బోగస్ పాడి రైతుల పేర్ల మీద బిల్లులు సృష్టించి నిధులు స్వాహా చేశారన్న ఆరోపణలు మరువక ముందే మదర్ డెయిరీ చరిత్రలో ఉన్నత స్థానంలో ఉండి సొంత సంస్థకే కన్నా పెట్టిన ఉన్నతాధికారి సస్పెన్షన్ గురికావడంతో తీవ్ర గందరగోళం చోటుచేసుకుంది.

**తవ్వేన కొద్దీ వెలుగులోకి మదర్ డెయిరీ అక్రమాలు...**

ఈ వ్యవహారం ఒక్క జిల్లాకే పరిమితం కాకుండా కోట్ల రూపాయల కుంభకోణంగా మారే అవకాశముందని ఉన్నతాధికారులు భావిస్తున్నారు. విచారణ ముందుకెళ్లే కొద్దీ మరిన్ని అక్రమ లావాదేవీలు, నకిలీ బిల్లులు, అకౌంటింగ్ మోసాలు వెలుగుచూస్తున్నాయి.

**ఏసీబీకి ఫిర్యాదులు...**

ఈ స్కామ్‌పై ఏసీబీకి అధికారిక ఫిర్యాదులు చేరినట్లు సమాచారం. అవినీతి నిరోధక శాఖ ప్రాథమికంగా రికార్డులు, బ్యాంకు లావాదేవీలపై దృష్టి సారించినట్లు తెలిసింది. త్వరలో ఎఫ్ఐఆర్ నమోదు చేసి లోతైన విచారణ చేపట్టే అవకాశముంది.

**ఉన్నతాధికారులపై వేట.**

..ఈ వ్యవహారంలో బాధ్యత వహించాల్సిన అధికారులపై చర్యలకు రంగం సిద్ధమైంది. ఇప్పటికేమదర్ డెయిరీ జనరల్ మేనేజర్ కృష్ణ,భువనగిరి చిల్లింగ్ సెంటర్ మేనేజర్ దశరథ, ప్రాసెసింగ్ సూపర్వైజర్ పరమేశ్వర్ రెడ్డిలను సస్పెండ్ చేస్తూ ఉన్నతాధికారులు ఉత్తర్వులు జారీ చేశారు.

**కూపీలాగుతున్న అధికారులు..**

స్కామ్ వెనుక ఉన్న పూర్తి నెట్‌వర్క్‌ను బయటకు తీసేందుకు అధికారులు కూపీలాగుతున్నారు. ఈ అవినీతిలో పాల సేకరణ, బిల్లింగ్, చెల్లింపుల విభాగాల్లో పనిచేసిన మరికొందరి పాత్రపై అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. విచారణ ముగిసేలోపు మరిన్ని సస్పెన్షన్లు, క్రిమినల్ కేసులు నమోదయ్యే అవకాశం ఉందని అధికార వర్గాలు చెబుతున్నాయి. ఈ వ్యవహారం మదర్ డెయిరీ వ్యవస్థలో పారదర్శకతపై తీవ్ర ప్రశ్నలు లేవనెత్తుతోంది. ప్రభుత్వ నిధుల దుర్వినియోగంపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని రైతు సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి.

## 2026 మేడారం జాతర విజయవంతంపై ఆర్టీసీ సక్సెస్ మీట్

**ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్టీసీ కరీంనగర్ జోన్ ఈడి సోలమన్**

**ఫిబ్రవరి 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

:మేడారం 2026 జాతర విజయవంతంగా నిర్వహించబడిన సందర్భంగా వరంగల్ రీజన్ ఆధ్వర్యంలో జోనల్ స్టాఫ్ ట్రైనింగ్ కాలేజీ నందు సక్సెస్ మీట్ కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కరీంనగర్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ సోలోమన్ మాట్లాడుతూ, మేడారం జాతర డ్యూటీల కోసం వివిధ డిపోల నుండి వచ్చిన సిబ్బందికి వరంగల్ రీజన్ పరిధిలో మంచి వసతి సదుపాయాలు కల్పించబడినట్లు తెలిపారు. కొంతమంది డిపోలలో సిబ్బంది స్నానం చేసేందుకు వేడి నీటి సదుపాయం ఏర్పాటు చేసిన అధికారులను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఎలాంటి ప్రమాదాలు చోటుచేసుకోకుండా సిబ్బంది అంకితభావంతో, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించి జాతరను విజయవంతం చేసినందుకు అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. వరంగల్ రీజినల్ మేనేజర్ డి. విజయభాను మాట్లాడుతూ పక్కా ప్రణాళికతో జాతర ఏర్పాట్లు చేసి వివిధ విభాగాల అధికారులతో సమన్వయం సాధించడంతో ఈ మహోత్సవం విజయవంతమైందని తెలిపారు. ఈ సందర్భంగా వరంగల్ 1 డిపో మేనేజర్ పుష్పాల అర్పిత మరియు వారి టీం సభ్యులను ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ రీజినల్ మేనేజర్ (మెకానికల్) పి. మహేష్ , డిప్యూటీ రీజినల్ మేనేజర్ (ఆపరేషన్స్) కేశరాజు భానుకిరణ్, విజిలెన్స్ !! సెక్యూరిటీ ఆఫీసర్ శ్రీ రవీందర్ , అకౌంట్స్ ఆఫీసర్ రవీందర్, పర్సనల్ ఆఫీసర్ డి. సైదులు, వరంగల్ రీజియన్ అధికారులు, వివిధ డిపోల డిపో మేనేజర్లు, ట్రాఫిక్ మెకానికల్ సూపర్వైజర్లు, డి ఐ లు, సేఫ్టీ వార్డెన్లు, కండక్టర్లు, డ్రైవర్లు, మెకానిక్ లు, సెక్యూరిటీ సిబ్బంది ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

## అమెరికాతో ఒప్పందం దేశ ప్రయోజనాలకు ప్రమాదకరం

**ఫిబ్రవరి 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్**

: దేశ ప్రధాని నరేంద్ర మోడీ డోనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మగా మారి దేశ ఆర్థిక వ్యవస్థను ప్రజల ప్రయోజనాలను అమెరికా కు తాకట్టు పెడుతున్నాడని సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి కొత్తపల్లి రవి ఆగ్రహం వ్యక్తం చేశారు. మంగళవారం హన్మకొండలోని పబ్లిక్ గార్డెన్ సెంటర్ లో సిపిఐ(ఎం.ఎల్) మాస్ లైన్ రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఏ.ఐ.యు.కె.ఎస్, టి.యు.సి.ఐ, పి.డి.ఎస్.యు. ప్రజాసంఘాల ఆధ్వర్యంలో "మోడీ ప్రభుత్వం అమెరికాతో కుదుర్చుకున్న వాణిజ్య ఒప్పందాన్ని వెంటనే రద్దు చేసుకోవాలని" డిమాండ్ చేస్తూ "మోడీ ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం" చేయడం జరిగింది. ఈ సందర్భంగా కొత్తపల్లి రవి మాట్లాడుతూ భారత పార్లమెంటులో చర్చించకుండా కోట్లాదిమంది రైతాంగానికి మరణ శాసనంలా మారబోవు ఒప్పందాలను అమెరికాతో మోడీ ప్రభుత్వం చేసిందని అన్నారు. దేశం లోని చిన్న, సన్నకారు రైతులు మొక్కజొన్న ,పత్తి, సోయాబీన్ లాంటి పంటలు పండిస్తూ మద్దతు ధరలం లేక అప్పుల పాలై ఆత్మహత్యలు చేసుకుంటున్నారని అన్నారు. సిపిఐ (ఎం.ఎల్) మాస్ లైన్ వరంగల్ జిల్లా నాయకులు చిర్ర సూరి, అఖిలభారత ఐక్య రైతు సంఘం (ఏఐయుకేఎస్) జిల్లా ఉపాధ్యక్షులు మైదంపాణి, టి.యు.సి.ఐ. జిల్లా కార్యదర్శి అర్షం అశోక్, పి.డి.ఎస్.యు. రాష్ట్ర ఉపాధ్యక్షులు బి. నరసింహారావు, వరంగల్ హన్మకొండ జిల్లా అధ్యక్షులు బోయినపల్లి అజయ్, అర్షం శ్రీనివాస్, కనకయ్య, కొమురయ్య, బి.అశోక్, ఐలయ్య, గోపి, రాజు తదితరులు పాల్గొన్నారు.

## చౌటుప్పల్ వార్త



## పుల్లయ్య శవం లభ్యం

**నిడమనూరు ప్రభాతవార్త ఫిబ్రవరి10**



నిడమనూరు మండలం ముకుందాపురం వద్ద ఉన్న ఎన్ఎస్పి కెనాల్ లో శనివారం రాత్రి కారు అదుపు తప్పి పడిపోయిన సంఘటన విధితమే. రెవెన్యూ, పోలీస్,ఎన్ డి ఆర్ ఎఫ్ బృందాలు తక్షణము స్పందించి సహాయక చర్యలు చేపట్టి ఆదివారం ఉదయంకారు ను బయటకుతీయడం జరిగింది. అలాగే చనిపోయిన మహిళ పద్మ మృతదేహాన్ని వెలికి తీశారు. గత మూడు రోజులుగా భర్త పుల్లయ్య మృతదేహం కోసం గాలింపు చర్యలు చేపట్టారు. మంగళవారం ఎన్ డి ఆర్ ఎస్ బృందానికి కంప సాగర్ చెరువులో పుల్లయ్య శవం దొరికినట్లు సిఐ సతీష్ రెడ్డి, ఎస్సై ఉప్పు సురేష్ తెలిపారు.

## హక్కుల కాలరాసేందుకే నూతన కార్మిక చట్టాలు

**ఫిబ్రవరి 10, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :**

:భారత రాష్ట్ర సమితి పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం బాలసముద్రం నందు మంగళవారం అన్ని కార్మిక సంఘాలతో కలిసి ఉద్యోగ, కార్మిక హక్కుల సాధనలో భాగంగా జాతీయ సార్వత్రిక సమ్మె సన్నాహక సమావేశ ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, మాజీ శాసనసభ్యులు, బిఆర్ఎస్ పార్టీ హన్మకొండ జిల్లా అధ్యక్షులు దాస్యం వినయ్ భాస్కర్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూ కేంద్రం కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా ఫిబ్రవరి 11న వేయి స్తంభాల దేవాలయం నుంచి కాజీపేట రైల్వే స్టేషన్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఫిబ్రవరి 12 గురువారం రోజున జరిగే జాతీయ సార్వత్రిక కార్మికుల సమ్మెలో అన్ని సంఘాలు, కార్మికులు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్ లను రద్దు చేయాలని కేంద్రాన్ని డిమాండ్ చేశారు. నూతన కార్మిక చట్టాల కారణంగా కార్మికులు వారి కనీస హక్కులను కోల్పోతున్నారని అన్నారు. పనికి తగ్గ వేతనం, సెలవులు, నిరసన తెలిపే హక్కులు ప్రశ్నార్థకంగా మారుతున్నాయని వివరించారు. మేనేజ్మెంట్ వారి పరిశ్రమలో పని చేసే ఉద్యోగిని హైర్ అండ్ ఫైర్ విధానంలో తీసుకొనే అవకాశం ఉందని తెలిపారు. కార్మికులు సంఘాలు ఏర్పాటు చేసుకోవడం, హక్కుల సాధనకు ఉద్యమిస్తే వారిని తొలగించే ప్రమాదంలో ఉద్యోగులు ఉంటారని, ఈఎస్ఐ, పీఎఫ్ వంటి కనీస సౌకర్యాలు పొందలేని పరిస్థితి నూతన కార్మిక చట్టాల ద్వారా వచ్చే ప్రమాదం ఉందని హెచ్చరించారు. యూనియన్లను ఏర్పాటు చేసుకునే హక్కును సైతం కోల్పోతారని అన్నారు. కార్మికుల హక్కుల కోసం అన్ని సంఘాలు ఏకమై కేంద్రంపై పోరాడుదామని పిలుపునిచ్చారు. రైతు ఉద్యమమే స్ఫూర్తిగా కార్మికులందరం ఉద్యమిద్దామని సూచించారు. కేంద్ర ప్రభుత్వ కార్మిక వ్యతిరేక విధానాలు నశించాలి. జాతీయ సార్వత్రిక సమ్మెకు బీఆర్ఎస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇస్తోందని తెలిపారు. 4 నూతన కార్మిక చట్టాలను రద్దు చేయాలని 29 పాత కార్మిక చట్టాలను పునరుద్ధరించాలి డిమాండ్ చేశారు. సమావేశంలో పాల్గొన్న బీఆర్టీయూ హనుమకొండ జిల్లా కన్వీనర్ నాయిని రవి, సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి రాగుల రమేష్, ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సారంగపాణి, ఐఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షులు రాజేందర్, ఏఐసీటీయూ జిల్లా కార్యదర్శి ఎం. శ్రీనివాసరావు , ఎంపీటీపీడీయూ అధ్యక్షులు ఇసంపల్లి సంజీవ, శ్రీధర్ రెడ్డి, అధ్యక్షులు ఎండి ఇస్మాయిల్, టీబీఎన్ఆర్‌కే పి శివకుమార్, భిక్షపతి, రాజు, జీడబ్ల్యూఎంసీ నాయకులు భిక్షపతి, ధర్మరాజు, ప్రతాపరుద్ర ఆటో యూనియన్ నర్సింగ్, హోటల్ యూనియన్ అధ్యక్షులు రఘుబాబు, కార్మిక నాయకల్లు నారయణ గిరి రాజు, పలు సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, నాయకులు పాల్గొని ప్రసంగించారు.

# మున్సిపల్ ఎన్నికల నిర్వహణకు పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు

నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త. ఫిబ్రవరి 10

నల్లగొండ జిల్లాలో జరుగనున్న మున్సిపాలిటీ ఎన్నికలు ప్రశాంతంగా,నిష్పక్షపాతంగా, ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా నిర్వహించేందుకు జిల్లా పోలీసు యంత్రాంగం పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసిందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ తెలిపారు.జిల్లా పరిధిలోని నల్లగొండ కార్పొరేషన్ తో పాటు ఆరు మున్సిపాలిటీలలో జరిగే ఎన్నికల నిర్వహణ కోసం జిల్లా ఎస్పీ ప్రత్యక్ష పర్యవేక్షణలో ఒక అడిషనల్ ఎస్పీ, ఆరుగురు డీఎస్పీలు, 29 మంది సీఐలు, 84 మంది ఎస్ఐలు,మరియు ఇతర పోలీస్ సిబ్బందితో కలిపి మొత్తం 1097 మంది మరియు 5 ప్లాటున్ల టిజిఎస్పీ పోలీస్ సిబ్బందిని నియమించి పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేపట్టినట్లు వెల్లడించారు.ముఖ్యంగా ఈ నెల 11వ తేదీన ఒక కార్పొరేషన్ తో పాటు 06 మున్సిపాలిటీలలో 164 వార్డులో 473 పోలింగ్ స్టేషన్లలలో జరగనున్న ఎన్నికల్లో 66 సమస్యాత్మక పోలింగ్ స్టేషనులను గుర్తించి, ఆయా పోలింగ్ స్టేషన్ పరిధిలో అదనపు బలగాలు, 07 స్ట్రైకింగ్ ఫోర్స్,14 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్, 47 రూట్ మొబైల్ పార్టీలు, 08 ఎస్ఎస్టి టీంలు ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నామని తెలిపారు. ఎక్కడైనా చిన్నపాటి సమస్య తలెత్తినా అక్కడికక్కడే పరిష్కరించే విధంగా ముందస్తు చర్యలు తీసుకున్నామని అన్నారు.



పోలింగ్ కేంద్రాలలో గానీ, పరిసర ప్రాంతాలలో గానీ ఓటర్లను ప్రలోభ పెట్టే చర్యలపై ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఎవరైనా ఓటర్లను ప్రలోభ పెట్టే ఉద్దేశంతో నగదు, మద్యం లేదా ఇతర వస్తువులు పంపిణీ చేస్తున్నట్లు తెలిసిన వెంటనే డయల్ 100కు సమాచారం అందించాలని ప్రజలను కోరారు.ఎన్నికల నియమావళి ప్రకారం పోలీసులు చేపట్టే చట్టబద్ధమైన చర్యలను అతిక్రమిస్తే అట్టి వారిని ఎట్టి పరిస్థితుల్లోనూ ఉపేక్షి ంచబోమని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రజలందరూ పోలీసు యంత్రాంగానికి సంపూర్ణ సహకారం అందించాలని విజ్ఞప్తి చేశారు.

## ఖాజీ రామారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత

పాఠశాలలో 8 మంది ఉపాధ్యాయులకు ఐదుగురేటెన్త్ పరీక్షలు సమీపిస్తుండడంతో విద్యార్థులకు నష్టం

నల్గొండ రూరల్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:



నల్గొండ మండల పరిధిలోని ఖాజీ రామారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుల కొరతతో విద్యార్థులు చదువులో నష్టపోతున్నారని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాలలో ఎనిమిది మంది ఉపాధ్యాయులకు ప్రస్తుతం ఐదుగురే ఉపాధ్యాయులు విధి నిర్వహణలో ఉన్నారు. విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ.. గత విద్యా సంవత్సరం నుండి హిందీ, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయులు రిటైర్డ్ కావడం జరిగిందని, ఇట్టి ఉపాధ్యాయుల స్థానంలో ఈరోజు వరకు ఎవరు ఉపాధ్యాయులు జాయిన్ కాలేదని అన్నారు. ఈనెల 2న గ్రామ సర్పంచ్ సల్వాది సైదులు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఇన్వార్డులో ఉపాధ్యాయుల కొరత సమస్యపై వినతి పత్రం ఇవ్వడం జరిగిందని అన్నారు. పదవ తరగతి పరీక్షలు సమీపిస్తున్నందున ఇప్పటికైనా ఉపాధ్యాయులను సర్దుబాటు చేసి పదవ తరగతి సబ్జెక్టులపై ఇబ్బంది కలగకుండా జిల్లా విద్యాధికారి స్పందించి ఉపాధ్యాయులను అలాట్మెంట్ చేసి విద్యార్థుల చదువులు సక్రమంగా కొనసాగేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.ఈ విషయంపై ప్రధానోపాధ్యాయులు యుగేంధరా చారి వివరణ కోరగా... గత విద్యా సంవత్సరం నుండి హిందీ, సాంఘిక శాస్త్రం ఉపాధ్యాయుల కొరత నిజమేనని, ప్రస్తుతం ఆంగ్ల ఉపాధ్యాయులు సర్జరీ నిమిత్తం (మెడికల్ లీవ్) సెలవుపై వెళ్ళుచున్నదని ఇట్టి విషయాన్ని జిల్లా విద్యాధికారి దృష్టికి తీసుకువెళ్లి మరోసారి ప్రయత్నించడం జరుగుతుందని తెలిపారు.

## పోలింగ్ ప్రశాంతంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు పూర్తి

జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. చంద్రశేఖర్



నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవాత .ఫిబ్రవరి 10

మంగళవారం ఆయన నల్గొండ జిల్లా కేంద్రం సమీపంలోని ఆర్జాలబావి వద్ద ఉన్న స్టేట్ వేర్ హౌసింగ్ కార్పొరేషన్ గోదాములో ఏర్పాటుచేసిన నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి ఏర్పాట్లను పర్యవేక్షి ంచారు. ముందుగా సిబ్బందితో మాట్లాడుతూ పోలింగ్ సిబ్బంది ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు పోలింగ్ ప్రక్రియను , ఎలాంటి తేడా లేకుండా నిర్వహించాలని, అన్ని విషయాల పట్ల జాగ్రత్తగా , ఉండాలి పోలింగ్ మెటీరియల్ ను జాగ్రత్తగా చూసుకోవాలని చెప్పారు .బ్యాలెట్ పేపర్ సీరియల్ నెంబర్, బ్యాలెట్ పేపర్ అకౌంట్, పిఓ డైరీ జాగ్రత్తగా రాయాలని ఆదేశించారు. పోలింగ్ రోజున ఉదయం 6:45 గంటలకు ఏజెంట్ల ఎదురుగా బ్యాలెట్ బాక్స్ ను తెరవడం చేయాలన్నారు. నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ కు సంబంధించి ఆర్జాల భావి వద్ద ఉన్న ఎస్ డబ్ల్యుసి గోదాంలో నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల ఓట్ల లెక్కింపు , దేవరకొండ, చండూరు చిట్యాల మున్సిపాలిటీలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని ఎస్ఎల్బీసీ సమీపంలో ఉన్న సోషల్ వెల్ఫేర్ బాలికల రెసిడెన్షియల్ పాఠశాలలో, మిర్యాలగూడ, నాగార్జునసాగర్, హాలియా మున్సిపాలిటీలకు సంబంధించిన ఓట్ల లెక్కింపు కేంద్రాన్ని మిర్యాలగూడ అవంతిపురం మార్కెట్ యార్డులో ఏర్పాటు చేయడం జరిగిందని కలెక్టర్ చేర్పరు. సోమవారం సాయంత్రం 5 గంటల నుండి ఎన్నికల ప్రచారం ముగిసినందున ఎఫ్ ఎస్ టి, ఎస్ ఎస్ టి, వి ఎస్ టి బృందాలు చురుకుగా పనిచేస్తున్నాయని, ఎక్కడైనా డబ్బు, మద్యం పంపిణీ జరుగుతున్నట్లయితే తక్షణమే స్పందించి సీజ్ చేసేలా చర్యలు తీసుకుంటున్నామని, ఎన్నికలకు సంబంధించి ఏమైనా ఫిర్యాదులను జిల్లా స్థాయి కంట్రోల్ రూమ్ కు తెలియజేయాలన్నారు. జిల్లాలోని మున్సిపాలిటీ ఓటర్లు అందరూ వారి ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## టైల్స్ షోరూమ్ మంటలు

ఫర్నిచర్ దహనంరూ. 6 లక్షల మేర ఆస్తి నష్టం

మోత్కూరు, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త:



మోత్కూరు మున్సిపాలిటీ కేంద్రంలో మంగళవారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. పట్టణంలోని గ్రానైట్స్ షోరూమ్‌లో తెల్లవారుజామున మంటలు చెలరేగడంతో ఆస్తి నష్టం సంభవించింది. స్థానిక తిరుపతి టైల్స్ అండ్ గ్రానైట్స్ షాపులో మంటలు అంటుకోవడంతో స్థానికులు అగ్నిమాపక కేంద్రానికి సమాచారం అందించారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుంది. మంటలను అదుపులోకి తెచ్చారు.ఈ ప్రమాదంలో షాపులోని విలువైన ఫర్నిచర్, ఇతర సామాగ్రి పూర్తిగా కాలిపోయాయని షాపు యజమాని రవిశైని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఘటన అనుమానాస్పదంగా ఉందని తెలిపారు. సుమారు రూ. 6 లక్షల మేర నష్టం వాటిల్లిందని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనపై పోలీసులు విచారిస్తున్నారు.

## నల్లగొండ మున్సిపల్ ఎన్నికలు నేపథ్యంలో విస్తృత తనిఖీలు

అక్రమంగా తరలిస్తున్న 4.9 కేజీల వెండి, 24 బీర్ బాటిల్ల మద్యం, 64 చీరలు,ఇతర నిషేధిత వస్తువులను స్వాధీనం జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ. ప్రతినిధి. ప్రభాతవార్త. ఫిబ్రవరి 10

నల్లగొండ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికలు ప్రశాంతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేపట్టింది. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ ఆదేశాలు, ప్రత్యక్ష పర్యవేక్షణలో జిల్లా వ్యాప్తంగా కట్టుదిట్టమైన నాకాబంది, విస్తృత తనిఖీలు నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ స్వయంగా పట్టణంలోని బస్ స్టాండ్, రైల్వే స్టేషన్, లాడ్జీలు, హోటళ్లు, రద్దీ ప్రాంతాలు, ప్రధాన కూడళ్లను సందర్శించి భద్రతా ఏర్పాట్లను సమీక్షి ంచారు. చెక్‌పోస్టులు, పోలీస్ నాకాబంది, వాహన తనిఖీలు, బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించి విధుల్లో ఉన్న సిబ్బందికి స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు.ఎన్నికల నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా నాకాబంది నిర్వహిస్తూ అనుమానిత వ్యక్తులు, వాహనాలపై విస్తృత తనిఖీలు చేపడుతున్నా ము. తనిఖీలలో అక్రమంగా తరలిస్తున్న 4.9 కేజీల వెండి, 24 బీర్ బాటిల్ల మద్యం, 64 చీరలు,ఇతర



నిషేధిత వస్తువులను స్వాధీనం చేసుకుని సంబంధిత వారిపై కేసులు నమోదు చేస్తూ కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

అక్రమ నగదు, మద్యం, ఇతర నిషేధిత వస్తువుల తరలింపుపై ప్రత్యేక నిఘా కొనసాగిస్తామని, పట్టుబడితే ఎలాంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు. లాడ్జీలు, హోటళ్లలో అక్రమంగా తలదాచుకునే వారిపై కూడా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.ప్రజలు, రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ఎన్నికల నియమాలను తప్పనిసరిగా పాటించాలని, పోలీసులకు పూర్తి సహకారం అందించాలని జిల్లా పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది.నల్లగొండ జిల్లాలో ఎన్నికలు ప్రశాంతంగా, భద్రంగా జరిగేలా పోలీస్ యంత్రాంగం పూర్తిగా అప్రమత్తంగా ఉందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ స్పష్టం చేశారు.

## కర్ల రాజేష్ లాకప్ డెత్ - ప్రత్యేక చట్టం అవసరం

జాజిరెడ్డిగూడెం ఫిబ్రవరి 10 (ప్రభాతవార్త):

కోదాడలో లాకప్ డెత్‌కు గురైన కర్ల రాజేష్ విషాద ఘటనపై ప్రత్యేక చట్టం తేవాలని ఎమ్మార్పీఎస్ ఉమ్మడి నల్లగొండ జిల్లా ఇంచార్జి కందుకూరి సోమన్న డిమాండ్ చేశారు. అర్వపల్లి మండల కేంద్రంలో జరిగిన ఎమ్మార్పీఎస్ ముఖ్యకార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ, ఈనెల 16న అర్వపల్లి కేంద్రంలో జరిగే రాజేష్ సంతాప సభను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. రాజేష్ మరణానికి కారణమైన చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని వెంటనే సస్పెండ్ చేసి సేవల నుంచి తొలగించాలని, అలాగే ఈ కేసులో ప్రమేయం ఉన్న ప్రభుత్వ అధికారులపై చట్టపరమైన చర్యలు తప్పనిసరిగా తీసుకోవాలని ఆయన కోరారు.ఈనెల 16 సాయంత్రం 5 గంటలకు జరగనున్న సంతాప సభకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ హాజరు కానున్నట్లు వెల్లడించారు. ఈ సమావేశంలో పూలే-అంబేద్కర్ ఆశయ పోరాట సమితి వ్యవస్థాపకులు ఈదురు వీరపాపయ్య, విహెచ్పీఎస్ జాతీయ ఉపాధ్యక్షులు గడ్డం ఖాసీం, జిల్లా కార్యదర్శి పాల్వాయి పరశురామ్, కొండగడుపుల శ్రీను, మండల అధ్యక్షులు కుంకుడుపాల రవి, కార్యదర్శి మచ్చ నర్సయ్య, నాయకులు ఊటుకూరి రవీందర్, సంపతి విష్ణు, చెరుకు శైలేందర్, గుండె ఈశ్వర్, సూరారపు సైదులు, కొమ్ము వెంకన్న, బుషిపాక శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# ప్రశాంత వాతావరణంలో మున్సిపల్ పోరు నిర్వహించుకోవాలి

**జిల్లా కలెక్టర్ హనుమంతరావు**

**చౌటుప్పల్, ఫిబ్రవరి 10 ప్రభాతవా**

ప్రశాంతమైన వాతావరణంలో రెండో విడత మున్సిపల్ ఎన్నికలను నిర్వహించుకోవాలని జిల్లా కలెక్టర్ వి హనుమంతరావు పోలింగ్ సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. ఎన్నికల నిర్వహణలో భాగంగా స్థానిక న్నా మెమోరియల్ స్కూల్ ఆవరణలో ఏర్పాటు చేసిన ఎన్నికల సామాగ్రి పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ఆయన సందర్శించి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎన్నికల నిర్వహణ కోసం చేపట్టిన అంశాలపై అధికారులతో సమీక్షి ంచారు పకడ్బందీగా వ్యవహరిస్తూ అధికారులు ఎన్నికల నిర్వహణ ఇలాంటి లోటుపాట్లకు ఆస్కారం లేకుండా నిర్వహించాలని సూచించారు. అదేవిధంగా చౌటుప్పల్ ఏసిపి పటోళ్ల మధుసూదన్ రెడ్డి ఎన్నికల నిర్వహణలో భాగంగా పోలీస్ బందోబస్తును ప్రత్యేకంగా ఏర్పాటు చేయడం జరుగుతుందని ఇందుకోసం తీసుకోవాల్సిన అంశాలను పోలీస్ సిబ్బందికి వివరించారు. ప్రత్యేక రూట్లో ఏర్పాటు చేసి ఆయా పోలింగ్ స్టేషన్లకు పోలింగ్ సామాగ్రి సిబ్బందిని బస్సు ద్వారా చేరవేశారు. చౌటుప్పల్ మున్సిపాలిటీలో 20 వార్డులకు గాను మొత్తం 38 పోలీస్



స్టేషన్లను ఏర్పాటు చేస్తూ 35 మంది పిఓలు 38 మంది ఏపీవోలు 84 మంది ఓ పి ఓ సిబ్బందిని ఎన్నికల నిర్వహణ కోసం నియమించారు. వార్డుల వారిగా ఓటర్ల వివరాలుచౌటుప్పల్ మున్సిపాలిటీలో మొత్తం 20 వార్డులు ఉండగా అన్ని వార్డుల్లో కలిపి 27,216 మంది ఓటర్లను తమ ఓటు హక్కును కలిగి ఉన్నారు ఇందులో పురుషులు 1353 మహిళలు 1363 మంది ఓటు హక్కు కలిగి ఉన్నారు.

# ఎన్నికలను నిష్పక్షపాతంగా నిర్వహించడం లక్ష్యం

**అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు**

**.మోత్కూర్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త;**

మున్సిపాలిటీలలో ఎన్నికలను అత్యంత పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించడమే జిల్లా యంత్రాంగం యొక్క ప్రధాన లక్ష్యమని, అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు స్పష్టం చేశారు. మంగళవారం మోత్కూరు మున్సిపాలిటీలో వై జె గార్డెన్లో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలకు తరలించాల్సిన ఎన్నికల సామగ్రి పంపిణీ ప్రక్రియను జిల్లా అదనపు కలెక్టర్ ఏ. భాస్కర్ రావు పరిశీలించారు. పంపిణీ కేంద్రంలో ఏర్పాటు చేసిన వివిధ కౌంటర్లను సందర్శించారు, బ్యాలెట్ బాక్సుల పనితీరు, ముద్రించిన బ్యాలెట్ పత్రాలు, పోలింగ్ సిబ్బందికి అందించే స్టేషనరీ కిట్లు ప్రతి ఒక్కటి సరిచూశారు. సామాగ్రి పంపిణీలో గందరగోళం లేకుండా ఉండేందుకు అధికారులు అనుసరిస్తున్న తీరును ఆయన పర్యవేక్షి ంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పోలింగ్ సిబ్బంది తమకు కేటాయించిన సామాగ్రిని సరిచూసుకుని, ఎటువంటి లోటుపాట్లు లేకుండా పోలింగ్ కేంద్రాలకు చేరుకోవాలని సూచించారు. ముఖ్యంగా బ్యాలెట్ బాక్సుల సీలింగ్, భద్రత విషయంలో ఏమాత్రం నిరక్ష్యం వహించకూడదని హెచ్చరించారు. ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రతి అధికారి, సిబ్బంది సమన్వయంతో పనిచేస్తూ, ఓటర్లు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకునేలా ప్రశాంతమైన వాతావరణాన్ని కల్పించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్నికల సహాయ అధికారి కే సతీష్ కుమార్, రిటర్నింగ్ అధికారులు తహసీల్దార్ జ్యోతి, ఎంపీడీవో బాలాజీ ఎంపీఓ జనార్ధన్ రెడ్డి, పి.ఆర్. డి.ఈ.ఇ. మంగోలాల్, మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్ ఇతర మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# యాదగిరిగుట్టలో న్యాయ విజ్ఞాన సదస్సు

**యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:**

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ, యాదాద్రి భువనగిరి జిల్లా ప్రొహిబిషన్ !! ఎక్సైజ్ శాఖ, యాదాద్రి బార్ అసోసియేషన్ సంయుక్త ఆధ్వర్యంలో మాదకద్రవ్య నిషేధ చట్టాలు, వాటి చెడు ప్రభావాలపై మంగళవారం యాదగిరిగుట్టలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వి. మాధవి లత మాట్లాడుతూ, మత్తు పదార్థాలకు బానిసలైతే జీవితాలు శూన్యమవుతాయని హెచ్చరించారు. ముఖ్యంగా విద్యార్థులు మత్తు పదార్థాల బారిన పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలని, అలాంటి అలవాట్లు జీవితాన్ని అంధకారంలోకి నెట్టేస్తాయని అన్నారు. మత్తు పదార్థాల నిషేధ చట్టం పగడ్బందీగా అమలవుతోందని, ఈ చట్టంలోని ప్రతి నేరాన్ని తీవ్రమైన నేరంగా పరిగణిస్తారని స్పష్టం చేశారు. సమాజంలోని ప్రతి ఒక్కరూ మత్తు పానీయాల నిషేధంలో బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. జిల్లా ప్రొహిబిషన్ !! ఎక్సైజ్ సూపరింటెండెంట్ విష్ణుమూర్తి మాట్లాడుతూ, జిల్లాలో మత్తు పదార్థాల నియంత్రణ కోసం తమ శాఖ కఠిన చర్యలు చేపడుతోందని తెలిపారు. అవగాహన సదస్సులు నిర్వహిస్తూ ప్రజలను చైతన్యపరుస్తున్నామని, మత్తు పదార్థాల వినియోగం చాప కింద నీరులా పెరుగుతోందని అన్నారు. వ్యాపారులు వివిధ మార్గాల్లో యువతను మభ్యపెడుతున్నారని, ఈ చట్టం కింద నేరానికి పాల్పడితే బెయిల్ కూడా దొరకడం కష్టమని, కఠిన శిక్షలతో పాటు భారీ జరిమానాలు ఉంటాయని ఉదాహరణలతో వివరించారు. యాదాద్రి బార్ అసోసియేషన్ అధ్యక్షులు, ఉపాధ్యక్షులు శ్రీహరి, పెంట రమేష్, మీడియేషన్ న్యాయవాది యం. రాజిరెడ్డి మాట్లాడుతూ, మాదకద్రవ్య నిషేధం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యతని పేర్కొన్నారు. విద్యార్థులు అప్రమత్తంగా ఉండి చదువుపై దృష్టి సారించాలని, చెడు అలవాట్లకు లోనైతే తమ భవిష్యత్తుతో పాటు తల్లిదండ్రుల ఆశలను కూడా నాశనం చేసుకుంటారని హెచ్చరించారు. డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ బొమ్మ వెంకటేష్ మాట్లాడుతూ, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయ సహాయం అందిస్తున్నామని తెలిపారు. బాధితులు న్యాయ సేవా సంస్థను ఆశ్రయించవచ్చని లేదా టోల్ ఫ్రీ నంబర్ 15100 ద్వారా సంప్రదించి న్యాయ సహాయం పొందవచ్చన్నారు. న్యాయ సహాయ న్యాయవాది సాయి శ్రీనివాస్ పీపిటి ద్వారా మాదకద్రవ్య నిషేధ చట్టం, శిక్షలు, వాటి అమలు విధానాలపై విద్యార్థులకు సవివరంగా వివరించారు. కళాశాల ప్రిన్సిపల్ డా. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ, విద్యార్థుల చదువు, క్రమశిక్షణకు కళాశాలలో ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తున్నామని, వారి వ్యక్తిత్వ వికాసానికి తరచూ అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా మాదకద్రవ్య నిషేధంపై న్యాయమూర్తి ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో ప్రొహిబిషన్ !! ఎక్సైజ్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు రాధాకృష్ణ, దీపిక, వేణుకుమార్, కళాశాల ఎన్ఎస్ఎస్ ఇన్‌చార్జి ఉపేందర్, లెక్చరర్లు, విద్యార్థినీవిద్యార్థులు పాల్గొన్నారు.

## పోలింగ్ కేంద్రాలకు చేరిన ఎన్నికల సామాగ్రి

**మోత్కూర్ ఫిబ్రవరి 10 ప్రభాతవార్త;**



మోత్కూర్ మున్సిపాలిటీ పరిధిలో బుధవారం 12 వార్డులకు జరగనున్న ఎన్నికల నిర్వహణకు సర్వం సిద్ధమైంది. మంగళవారం సాయంత్రం నాటికి మున్సిపాలిటీలోని అన్ని పోలింగ్ బూతులకు ఎన్నికల అధికారులు, సిబ్బంది చేరుకున్నారు. డిస్ట్రిబ్యూషన్ కేంద్రాల నుండి పోలింగ్ సామగ్రిని తీసుకొని కేటాయించిన వాహనాల్లో పోలీసు బందోబస్తు నడుమ సిబ్బంది తమ పోలింగ్ కేంద్రాలకు చేరుకున్నారు. కేంద్రాలకు చేరుకున్న వెంటనే అధికారులు రేపటి ఓటింగ్ ప్రక్రియ కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లను పూర్తి చేసుకున్నారు. ఓటర్ల జాబితా, బ్యాలెట్ పత్రాలు, బాక్సులు, ఇతర సామగ్రిని సరిచూసుకుని, పోలింగ్ కేంద్రాల వద్ద సౌకర్యాలను సిద్ధం చేశారు. రేపు ఉదయం నిర్ణీత సమయానికి పోలింగ్ ప్రారంభించేందుకు సిబ్బంది సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీసులు భారీ భద్రతను ఏర్పాటు చేశారు.

## మున్సిపల్ ఎన్నికలకు సర్వం సిద్ధం

**మిర్యాలగూడ, ఫిబ్రవరి 10 ప్రభాతవార్త**



మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో ఎన్నికల నిర్వహణకు అధికారులు పూర్తి స్థాయిలో పకడ్బందీ ఏర్పాట్లు చేశారు. మొత్తం 48 వార్డులకు ఎన్నికలు జరుగుతుండగా 193 మంది అభ్యర్థులు పోటీలో ఉన్నారు. ఓటర్ల సౌకర్యం కోసం 144 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయగా 835 మంది అధికార, సిబ్బందికి ఎన్నికల విధులు కేటాయించారు. పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో డీఆర్సీ కేంద్రం ఏర్పాటు చేయగా మంగళవారం మధ్యాహ్నం ఎన్నికల సిబ్బంది తమకు కేటాయించిన పోలింగ్ కేంద్రాలకు బ్యాలెట్ బాక్స్ లు ఎన్నికల సామాగ్రితో సహా తరలి వెళ్లారు. డిఆర్సి కేంద్రాన్ని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్ మాలెంపాటి సందర్శించి అధికార సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సహకరించాలన్నారు. ఎన్నికల అబ్జర్వర్ జి రమేష్ మిర్యాలగూడ డీఎస్సీ కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో ఎన్నికల జిల్లా సహాయ అధికారి మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, డి ఈ వెంకన్న, తహసిల్దార్ శ్రీనివాస్, ఆర్వో జ్ఞానేశ్వరి, టీఎంసీ బక్కయ్య, రాష్ట్ర మాస్టర్ ట్రైనర్ బాలు నాయక్, జిల్లా మాస్టర్ ట్రైనర్ శిక్షకులు గుడిపాటి కోటయ్య యాదవ్ , మతిన్ లు ఉన్నారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలి మిర్యాలగూడ పట్టణంలోని 48 వార్డులలో ఉన్న ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును తప్పనిసరిగా వినియోగించుకోవాలని మున్సిపాలిటీ ప్రత్యేక అధికారి, సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్, ఎన్నికల జిల్లా సహాయ అధికారి మున్సిపల్ కమిషనర్ జె శ్రీనివాస్ కోరారు. గత ఎన్నికల్లో 89 శాతం పోలింగ్ నమోదయిందని 95 శాతం పైగా పోలింగ్ నమోదు కావాలన్నారు. మిర్యాలగూడ మున్సిపాలిటీ పరిధిలో మొత్తం 93,202 మంది ఓటర్లుండగా వారిలో260 మంది పోస్టల్ బ్యాలెట్ ఓట్లు వేశారని, పోలింగ్ శాతాన్ని పెంచేందుకు పూర్తి స్థాయిలో ఏర్పాట్లు చేసినట్లుఅధికారులు తెలిపారు. 48 వార్డుల పరిధిలో 15 సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలుగా గుర్తించామని, వాటి పరిధిలో అదనపు సిబ్బంది సహా మొత్తం 300 మంది పోలీసులతో భద్రత చర్యలు చేపట్టినట్లు పోలీసు అధికారులు తెలిపారు. పోలింగ్ ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఉంటుందన్నారు. ఓటర్లు ఎలాంటి వత్తిడికి ప్రలోభాలకు గురి కాకుండాస్వేచ్ఛగా తమ ఓటుహక్కువినియోగించుకోవాలని కోరారు.